10-09Pg1fB 1si page ONG_10-09Pg1fB.qxd 9/9/2025 11:32 PM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital




Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50





పార్లమెంటులో మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంశ్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, నిర్మలాసీతారామన్, జైశంకర్, జెపి నడ్డా, గడ్కరి, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్

# నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

>> ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవి కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను అనుసరించి 2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి.

నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరగా 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

>> చేస్తోందని, తమ అయిదేళ్ల పాలనలో ఈ కాలేజీలను సక్రమంగా నిర్వహించి ఉంటే పిపిపి మోడల్ అవసరమే ఉండేది కాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. రాయలసీమకు అక్రమ మద్యం, నిధుల బదిలీ వంటి అంశాల్లో కేతిరెడ్డి వెంకట్రెడ్డి పాత్రపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి, ప్రజల ఆశీర్వాదం కారణంగానే రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఈ అభివృద్ధి పథంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్- సూపర్ హిట్ మహాసభ ద్వారా రాష్ట్రంలోని 5 కోట్లు 30 లక్షల ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

>> మారుతున్నాయి. నగరంలో 27 కిలోమీటర్ల పరిధిలో ఏలూరు, బందర్, రైవస్ కాలువలు, 15 కిలోమీటర్ల మేర బుడమేరు ప్రవహిస్తోంది. వీటిలో చెత్తా చెదారం వేయడం దోమల వ్యాప్తికి దారితీస్తోంది. ఒకట్రెండు రోజులైనా జ్వరం తగ్గనివారు, వైద్యులను సంప్రదిస్తున్నారు. విజయవాడలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలతో తాగునీరు కలుషితమవుతోంది. దీనివల్ల కూడా జ్వరాలు పంజా విసురుతున్నాయి. జీజీహెచ్‌లో రోజూ 40 నుంచి 50 ఓపీ కేసులు వైరల్ జ్వరాలవే నమోదువుతున్నాయి. సగటున రోజుకు 28 ఇన్ పేషెంట్లను చేర్చుకుంటున్నారు. వర్షాకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. డెంగీ బారినపడితే ప్రాణాపాయం ముప్పు ఎక్కువ ఉంటుంది. ముందుగానే గుర్తించి అప్రమత్తమవ్వకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ప్రధానంగా ప్లేట్‌లెట్స్ పడిపోవడం, శరీర వ్యాధి నిరోధక వ్యవస్థపై దాడి చేయడం జరుగుతుంది. డెంగీకి కారణమయ్యే దోమలు మంచినీటిలో పెరుగుతాయి. ప్రధానంగా వర్షం పడినప్పుడు ఇళ్లకు చుట్టుపక్కల ఉండే ఖాళీ పాత్రలు, కుండీల్లో నీరు చేరి వాటిలో డెంగీ దోమలు పెరుగుతుంటాయి. మురికి కాల్వల దగర ఇవి తక్కువ ఉంటాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో వారాల తరబడి చికిత్స కోసం చేరి ఆర్థికంగా, శారీరకంగా ఎన్నో కుటుంబాలు చితికిపోయాయి. విజయవాడలో ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులను బాధితులు ఆశ్రయిస్తుండగా పెద్దసంఖ్యలో ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం వస్తున్నారు. ప్రజలు వర్షాకాలం వేళ తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాలు రాకుండా అదుపు చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంతవరకు కాచి వడబోసిన నీటిని తాగడం మంచిదని సూచిస్తున్నారు. ఇక ఇంతగా విషజ్వరాలు ప్రబలుతుంటే ఆరోగ్యశాఖ తగిన రీతిలో స్పందించడం లేదనే అభియోగాలున్నాయి. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లులు ఫీవర్ సర్వేలు చేయడం లేదు, పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన మందులు లేవు.

## పిఎస్ఆర్, కాంతి రాణాల
# సస్పెన్షన్ పొడిగింపు

>> ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది. ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయనపై కూడా మరో 6నెలలపాటు పొడిగించింది. రాణా టాటాపై ఉన్న సస్పెన్షన్ వేటు ఎత్తి వేస్తే.. ఈ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రివ్యూకమిటీ తన సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే కారణాన్ని ప్రభుత్వానికి వివరించింది. దాంతో కాంతి రాణా టాటాపై సైతం ప్రభుత్వం సస్పెన్షన్‌ను పొడిగించింది. దీంతో 2026, మార్చి 8వ తేదీ వరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది.

# జాతీయ సగటు దాటిన ఎపి వృద్ధి

>> టన్నులకు పెరిగింది (8 శాతం వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. ఈ రంగాల్లో ఆదాయం మరింతగా వృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సీఎం అన్నారు. కీలకంగా ఈ రంగాల్లో సుస్థిర ఆదాయ వృద్ధి మరింతగా ఉండాలన్నారు. అనుకున్న టార్గెట్స్ ఈ రంగంలో ఉండాలన్నారు. మైనింగ్ క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54 శాతం వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93 శాతం వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57 శాతం వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. ఈ క్రమంలో ఈ రంగంలో ఆదాయం మరింత రెట్టింపు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. హోటళ్లు, రవాణా పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92 శాతం వృద్ధి), రియల్ ఎస్టేట్ ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70 శాతం వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08 శాతం వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1 శాతం వృద్ధి)గా ఉంది. సేవారంగంలోను తగిన దృష్టిని పెడితే ఆదాయం వృద్ధి ఉంటుందన్నారు. ఆదాయం బాగా పెరిగితే సంక్షేమం పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## 1500 కోట్ల తక్షణసాయం

>> ప్రధానిమోడీ ప్రశంసించారు. వరద నష్టాలను అంచనావేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లోపరనయటించాయి. ఈ క్రమంలో కేంద్ర నివేదికలతోరాష్ట్ర ప్రభుత్వం అందించిన విజ్ఞప్తుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు.

## వారం - వర్జ్యం

10-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ మ.3.38
రేవతి సా.4.03
వర్జ్యం : ఉ.10.19-11.47
దు.ఉ.11.41-మ.12.30
శుభసమయం: ఉ.6.30-7.15, సా.5.15-5.45
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన పరిస్థితి నెలకొంటుంది.

**వృషభం:** కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:**అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణమైన శుభఫలితాలు మాత్రం చేతికి అందవు.

**కర్కాటకం :**విదేశీయానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా ముందుడుగు వేస్తారు.

**సింహం:** జీవిత భాగస్వామితో సామరస్యంగా వ్యవహరించి కుటుంబ వాతావరణాన్ని అనుకూలంగా మలచుకుంటారు.

**కన్య :**విద్యార్థినీ విద్యార్థులు విశేషమైన శ్రమ చేయవలసి ఉంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** శుభకార్యాలకు, సంఘంలో హోదా పెంచే కార్యక్రమాలకు అధికంగా ఖర్చుచేస్తారు.

**వృశ్చికం:** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరుగడిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడినా పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది.

**కుంభం:** ఉద్యోగులకు విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు సామరస్యం వహించటం మేలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

>> ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి పిసి మోడీ తెలిపారు. 152 ఓట్ల మార్జిన్ అంటే ఉపరాష్ట్రపతి ఎన్నికలో అతితక్కువ మెజార్టీ అనే చెప్పాలి. 2022లో జగదీప్ ధన్‌కర్ ప్రత్యర్థి మార్గరెట్ ఆల్వాను భారీమెజార్టీతో ఓడించి గెలిచారు. గడచిన ఆరు ఉరాష్ట్రపతి ఎన్నికల్లో అన్నింటికంటే ఎక్కువ ఓట్లు సాధించారు. యానకు 528 ఓట్లు రాగా ఆల్వాకు కేవలం 182 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కూడా జరిగిందని చెపుతున్నారు. కనీసం 19 మంది ఎంపిలు ఎన్డీయే అభ్యర్థికి ఓటువేసినట్లు ఇండియా కూటమి అనుమానిస్తోంది. కాంగ్రెస్ పార్టీ 315 మంది విపక్ష ఎంపిలు తమకు ఉన్నారని ప్రకటించినా కేవలం 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. చెల్లని 15 ఓట్లు ఇండియాకూటమి ఖాతాలోనే వేస్తున్నారని ఆరోపించింది. ఈ ఎన్నికలో 13 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. బిజుజనతాదళ్ ఏడుగురు, భారత రాష్ట్రసమితినుంచి నలుగురు, శిరోమణి అకాలిదళ్‌నుంచి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపి ఈ ఎన్నికలో పాల్గొనలేదు. ఉదయం పదిగంటలనుచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌కొనసాగితే సాయంత్రం ఆరుగంటలనుంచి ఓట్లలెక్కింపును ప్రారంభించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి మెజార్టీపట్ల అభినందించారు.

**రాధాకృష్ణన్‌ప్రస్థానం ఇదీ...!**

తమిళనాడులోని తిరుప్పూరులో 1957 అక్టోబరు 20వ తేదీ జన్మించిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘునుంచి తన ప్రజాజీవితం ప్రారంభించారు. 17 ఏళ్లకే ఆయన భారతీయ జన్‌సింఘ్‌లోచేరి తదనంతరం బిజెపిలోకి వచ్చారు. 1980లో పార్టీ ఆవిర్భావంనుంచి కూడా బిజెపికి సైనికుడిలా పనిచేసారు. తమిళనాడు యూనిట్‌లో అనేక కీలక పదవులు పోషించారు. రాష్ట్ర అధ్యక్షుడుగా 2004 నుంచి 2007 వరకూ పనిచేసారు. 93రోజులపాటు 19 వేల క ఇలోమీటర్ల రథయాత్రలో తమిళనాడు ప్రాంతం మొత్తం చుట్టివచ్చారు. నదుల అనుసంధానం, ఉగ్రవాదంపై పోరాటం, సామాజిక సంస్కరణలు, డ్రగ్స్ వ్యతిరేకప్రచారంతో ఈపాదయాత్రను నిర్వహించారు. ఆ తర్వాత మరో రెండు ప్రత్యేక అంశాలపై రెండు సార్లు పాదయాత్రలునిర్వహించారు. మొదటిసారిగా 1988లో పార్లమెంటులోకి కోయంబత్తూరు స్థానంనుంచి ఎన్నికయ్యారు. తిరిగి 1999లో కూడా ఆస్థానం నిలబెట్టుకున్నారు. అనేక పర్యాయాలు పోటీచేసిన ఆయన 2014లో బిజెపి సొంతంగాపోటీచేసినా కూడా 3.9లక్షల ఓట్లతో గెలిచారు. పార్లమెంటులో ఆయన టెక్స్‌టైల్స్‌పై నియమించిన స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా నియమించారు. పిఎస్‌యులు, ఫైనాన్స్, స్టాక్ ఎక్ఛేంజి కుంభకోణాల కమిటీకిఛైర్మన్‌గాపనిచేసారు. బిబిఎ చదివిన రాధాకృష్ణన్ పారిశ్రామిక వేత్తగా కూడా కొనసాగారు. 1985నుంచి 1988 వరకూ నూలు వడికిన ఫాబ్రిక్‌ను ఆయన బంగ్లాదేశ్‌కు ఎగుమతిచేసారు. యూరోప్, ఆసియా, మధ్యప్రాచ్యదేశాలతో ఎగుమతి సంబంధాలు కూడా పెంచుకున్నారు. కోయిర్ బోర్డుకు 2016 నుంచి 2020వరకూ ఛైర్మన్‌గాపనిచేసారు. కేరళ ఇన్‌ఛార్జిగా 2022లోపనిచేసారు. జార్ఖండ్‌కు గవర్నర్‌గా 2023 ఫిబ్రవరిలో నియమితులు కాగా పార్టీ రాజకీయాలనుంచి రాజ్యాంగ పదవిలోకి మారారు. నాలుగునెలల కాలంలోనేమొత్తం 24 జిల్లాల్లోపర్యటించారు. తెలంగాణకు కూడా ఇన్‌ఛార్జిగవర్నర్‌గా పనిచేసారు. పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా కొనసాగారు. 2024 జులైనుంచి ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు.

# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

>> మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 201819 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 202021లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత శిలీసీతీత్రో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 202223 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.



కఠ్మాండులో మంగళవారం ఆందోళనల్లో పాల్గొన్న ప్రజలు

# నేపాల్‌లో కల్లోలం

>> సోషల్‌మీడియా బ్యాన్‌ను ఎత్తివేసినా కూడా ఎక్కడా తగ్గలేదు. మంత్రులు, ప్రధానులు, అధ్యక్షుడి వ్యక్తిగత నివాసాలను కూడా దగ్ధంచేస్తున్న ఆందోళనకారులు మంత్రులను పరుగులు పెట్టించి ఎగిరితన్ని మరీ కొడుతున్నారు. ఆందోళనకారుల అరాచకానికి వెనుకంజవేస్తున్న మంత్రులు రమేష్ లేఖక్; రామ్‌నాథ్ అధికారి, ప్రదీప్ యాదవ్ తదితరులతోపాటు అనేక మంది ఎంపిలు కూడా రాజీనామాలు అందచేసారు. ఈక్రమంలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసిన ప్రధాని కెపిఓలి శర్మ ప్రధానికార్యాలయంలో ఉండగానే ఆందోళనకారులు దూసుకురావడంతో ఓలి రాజీనామాచేసారు. అధ్యక్షుడు రామచంద్ర ఫౌడెల్ కూడా ప్రజ్వరిల్లిన హింసకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేసారు. ఆయనతోపాటు మంత్రులు, ఎంపిలు కూడా రాజీనామాలుచేసారు. అధ్యక్షుడు నివాసంతోపాటు మాజీ ప్రధాని పుష్కమాల్ దహల్, మంత్రి పృథ్వీసుబ్బ గురుంగ్, మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ల ఆస్తులను ధ్వంసంచేసారు. ఆర్థికమంత్రి బిష్ణుప్రసాద్ పౌడెల్‌ను వీధుల్లో పరుగులు పెట్టించారు. మాజీ ప్రధాని షేర్ బహాదూర్ దేవుబా, ఆయన సతీమణి ప్రస్తుత విదేశాంగమంత్రి అర్జురాణా దేవుబాలపైనా దాడులుచేసారు. ఈక్రమంలోనే ప్రస్తుత ప్రధాని కెపిశర్మ ఓలి చికిత్సచేయించుకునే నెపంతో దుబాయికి వెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. వెంటనే ఆర్మీచీఫ్ అశోక్‌రాజ్ సిగ్దెల్‌తో చర్చలుజరిపిన తర్వాత రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దీనితో నేపాల్ మొత్తం ఇపుడు ఆర్మీచేతుల్లోకి వెళ్లింది. ఆందోళనకారులను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే మార్గంగా కనిపించింది. ప్రధాని తన నివాసం నుంచి సురక్షితంగా దుబాయ్‌కు వెళ్లేందుకుగాను హిమాలయన్ ఎయిర్‌వేస్ విమానం కూడా సిద్ధంచేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అనేకమంది ఎంపిలు, మంత్రులు, ఇతర విఐపిలందరినీ సైనిక బ్యారక్‌లలోకి హెలికాప్టర్లలో తరలించారు. ఇప్పటివరకూ అధికారిక సమాచారంప్రకారం మొత్తం 22 మంది చనిపోగా 300మందికిపైగా గాయపడ్డారు. మాజీ ప్రధాని ఝూలానాథ్ ఖనాల్ నివాసానికి ఆందోళన కారులు నిప్పంటించడంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆందోళన కారులు ఆమెను ఇంట్లో బంధించి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న ఆమెను సాయుధ సిబ్బంది బయటికి తెచ్చి హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారని ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. సోషల్‌మీడియా నిషేధం, అవినీతి, నెపోకిడ్‌కు వ్యతిరేకంగాచేపట్టిన ఆందోళన రానురాను తీవ్రం అయి బంగ్లాదేశ్, శ్రీలంకలను పోలిన ఆందోళనగా మారిపోయింది. జనరేషన్‌జెడ్ ఆందోళనలు కాస్తా రాజకీయ సంక్షోభంలోకి మారిపోయింది. సునద్ గురుంగ్ ఈ ఆందోళనలకు మూలకారకుడని ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుత నేపాల్ ఉద్యమంలో యువత విద్యార్థులే అత్యధికులు పాల్గొన్నారు. దీనితో ఆందోళనకు ఆగ్రహావేసాలు తోడయి మంత్రులు, ప్రధానులు, దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానులు ఇళ్లు, ఇతర వ్యక్తిగత ఆస్తులు కూడా విధ్వంసానికి గురయ్యాయి.

**తాత్కాలికప్రధాని ఎంపికకు కసరత్తు**

ప్రధాని కెపిశర్మ ఓలి రాజీనామాచేయడంతో ఇపుడు తాత్కాలిక ప్రభుత్వాధినేతను ఎన్నుకోవాల్సి ఉంది. ఓలి దేశం వీడి వెళ్లే ప్రయత్నాల్లో ఉండటంతో తాత్కాలిక ప్రధానిగా ఖాట్మండు మేయర్ బాలేంద్రషా అవుతారని ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రజలు ఆయన్ను బాలెన్ అని పిలుచుకుంటుంటారు. అయితే సైనిక పాలనలోకి వెళ్లనున్నట్లయితే ఇక తాత్కాలిక ప్రభుత్వం అవసరం ఉండదని, ముందు ఆందోళనలను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే కీలకమని తేల్చారు. నేపాల్‌లో పెచ్చుమీరిన హింసకారణంగా అక్కడి భారతీయ పౌరులను కేంద్ర విదేశాంగశాఖ అప్రమత్తంచేసింది. అవసరమైతే తప్ప బయటికి రావద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే భారత హైకమిషన్‌ను సంప్రదించాలని సూచించింది. ప్రస్తుతం నిరసనలు, ఆందోళనలను గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇతర నగరాల్లో కర్ఫ్యూకూడా ఉందని నేపాల్‌ప్రభుత్వం శాంతియుత మార్గాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేయడంతో భారత్‌నుంచి ఖాట్మండు వెళ్లిన విమానసర్వీసులు నిలిచిపోయాయి. ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన సర్వీసులు నిలిపివేసాయి. అక్కడి విమానాశ్రయంలో ల్యాండింగ్ సంకేతాలు రాకపోవడంతో తిరిగి లక్నోకే వచ్చేసాయి. దీనితో ప్రయాణికులను అప్రమత్తం చేస్తూ ఆసంస్థలు మార్గదర్శకాలు కూడా జారీచేసాయి.

## ఎపిలోమరో నాలుగు రోజుల పాటు
# వర్షాలు కురిసే అవకాశం!

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకొని వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది. గంటకు 3040 కి.మీ. వేగంతో బలమైన గాలులకు తోడు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల గంటల వ్యవధిలోనే 60 మి.మీ పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సాయంత్రం ఐదు గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 81 మి.మీ., అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వారాంతంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపిన సంగతి తెలిసిందే. ఇది పశ్చిమవాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

# విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైఓవరు !

**విజయవాడ,సెప్టెంబరు9ప్రభాతవార్తప్రతినిది:** విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైవోవరు అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గొల్లపూడి నుంచి పున్నమిఘాట్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఎన్‌హెచ్65 రహదారి విస్తరణ గొల్లపూడి వరకు పరిమితం చేయకుండా భవానీపురంలోని పున్నమిఘాట్ వరకు కొత్తగా విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే 4 కిలోమీటర్లు పొడవున పైవంతెన నిర్మాణం చేపట్టాలనేది ప్రతిపాదన. దీంతో పాటు ఇబ్రహీంపట్నంలోనూ ఓ పైవంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదనలరు ఎన్‌హెచ్‌ఏ ఆమోదం పొందితే నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరతాయి. బ్రహీంపట్నం ఊరిలో 1.3 కిలోమీటర్ల మేర మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ వారు ఎన్‌హెచ్ అధికారులకు ప్రతిపాదించారు. ఊరి ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి రహదారి ప్రమాదాలకు తావు లేకుండా ఫ్లైఓవర్ నిర్మించాలనే ఆలోచన చేసారు. హైదరాబాద్ వెళ్లేవారు, దుర్గగుడి, బస్టాండ్‌తో పాటు నగరంలోకి వచ్చే వారితో ఈ మార్గంలో ట్రాఫిక్ రోజురోజుకు రద్దీగా మారుతోంది. ప్రయాణికులు రోడ్డు మీదే ఇబ్బందులు పడరతున్నారు. దీనికి పరిష్కారంగా రహదారిని పున్నమిఘాట్ వరకు విస్తరించడమే భారీ ఊరట కలిగిస్తుంది. కాగా పైవంతెన కూడా నిర్మిస్తే నగరవాసులకు పెద్దవరం కాబోతోంది. ప్రతిపాదనల ప్రకారం గొల్లపూడి పశ్చిమ బైపాస్ దగ్గర ఈ పైవంతెన నిర్మాణం మొదలై దుర్గగుడి వంతెనలో కలుస్తుంది. ముందుగా అనుకున్న విధంగా రహదారి విస్తరణ చేపడితే గొల్లపూడి నుంచి భవానీపురం, ఇబ్రహీంపట్నం పరిధిలో ఆరు లైన్ల విస్తరణకు దాదాపు 150 ఎకరాలు అవసరం అవుతుంది. అయితే ఆయా ప్రాంతాల్లో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం ధర రూ.1030 కోట్లు ఉంది. భూసేకరణకు రూ.100ల కోట్లలో పరిహారం చెల్లించాలి. దారిపొడవునా ఉన్న దుకాణ, వ్యాపార సముదాయాలను పూర్తిగానో పాక్షికంగానో తొలగించాల్సి వచ్చేది. కోర్టుల్లో వివాదాలు వంటి అనేక సమస్యలు వచ్చే వీలుంది. ఇప్పుడు ఈ సమస్యలేవీ లేకుండా పైవంతెనతో పరిష్కారం చూపనున్నారు.

: fb.com/vaartha Digital
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 12 వెల: 6.50
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

అధ్యక్షుడు, ప్రధాని, మంత్రుల రాజీనామా

వారి ఇళ్లపై దాడులు జరిపిన నిరసనకారులు

మాజీ ప్రధాని ఝలానా ఖనాల్ సతీమణి హత్య

దుబాయికి వెళ్లేందుకు ప్రధాని ప్రయత్నం

పాలన సైనికుల చేతుల్లోకి!




# నేపాల్‌లో కల్లోలం

## దద్దరిల్లిన హిమాలయ దేశం

### అవినీతి, సోషల్ మీడియా బ్యాన్‌కు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు

**ఖాట్మండు, సెప్టెంబరు 9:** నేపాల్‌ను ఇపుడు సోషల్‌మీడియా బ్యాన్‌పై ఉన్న వ్యతిరేకతతోపాటు నెపోకిడ్‌రూపంలో మరో ఉద్యమం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయ సంక్షోభంలోని నేపాల్‌చేరింది. ఆందోళనల్లో నిరసనకారులు >>2



మొత్తం ఓట్లు: 781
పోలైనవి: 767
ఎన్డీయే: 452
విపక్షాలు: 300
చెల్లని ఓట్లు: 15

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్



ఓటు వేస్తున్న ప్రధాని మోడీ

## ఎన్డీయే అభ్యర్థిదే విజయం

### 152 ఓట్ల ఆధిక్యత

### 19 మంది క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఇండియా కూటమి అనుమానం



ఓటు వేస్తున్న సోనియా


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రతిష్టాత్మకంగాజరిగిన ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. 68 ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్నికలనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో 452 ఓట్లు సాధించారు. ఆయనకు ప్రత్యర్థిగా ఇండియా కూటమి పార్టీల తరపున పోటీచేసిన సుప్రీం మాజీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు లభించాయి. దీనితో 152 ఓట్ల మెజార్టీతో సిపి రాధాకృష్ణన్ ఎన్నికయినట్లు ప్రకటించారు. మొత్తం 781 ఓట్లలో 767 ఓట్లు పోల్ అయితే 15 ఓట్లుచెల్లనివిగా ప్రకటించారు. 14 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. చెల్లుబాటయిన ఓట్లలోనే 452 ఓట్లు రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వచ్చాయి. ప్రత్యర్థి జస్టిస్ రెడ్డికి 300 >>2

# జాతీయ సగటు దాటిన ఏపి వృద్ధి

## గతేడాదికంటే మెరుగైన ఫలితాలు

## జిఎస్టీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి

### సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ సెప్టెంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 202526 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతంవృద్ధి సాధనకు కృషిచేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు. మనం ఎప్పటికప్పుడు మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో వృద్ధిరేటు అధికంగా ఉండాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని మరింత వ్యూహాత్మకంగా వృద్ధి శాతం పెంచుకోవాలన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో అవకాశాలను గుర్తించాలన్నారు. దీని వలన ఆర్థిక వృద్ధి పెరుగుతుందన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 202526 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. జీఎస్డీపీ మరింతగా వృద్ధి చేయడానికి అవకాశాలను గుర్తించాలన్నారు. ఈ విషయంలో ప్రణాళికా విభాగం మరింత దృష్టి కేంద్రీకరించాలన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65 శాతం వృద్ధి), చేపల పెంపకంఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52 శాతం వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ >>2

# వరద పీడిత హిమాచల్‌కు 1500 కోట్ల తక్షణసాయం

## ప్రధాని మోడీ ఏరియల్ సర్వే



మంగళవారం హెలికాప్టర్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో వరద వివరాలు వెల్లడిస్తున్న నేవీ అధికారి

**సిమ్లా, సెప్టెంబరు 9:** భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అయిన హిమాచల్‌ప్రదేశ్‌కు తక్షణ సాయం కిందప్రధానిమోడీ రూ.1500 కోట్లుప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల వంతున పరిహారం ప్రకటించారు. ఏరియల్‌సర్వే అనంతరం ప్రధానిమోడీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్‌శుక్లా తదితరులతో సమీక్ష నిర్వహించారు. నష్టాన్ని అంచనావేసారు. వరద బాధితులు కొందరినిపరామర్శించారు. ప్రస్తుత విపత్కరపరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటి ఉంటామని వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నం అయిన ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రాష్ట్ర యంత్రాంగం సేవలను >>2



# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### వైఎస్సార్సీ హయాంలో అన్నదాతలు కన్నీరు పెట్టారు

### మంత్రి అచ్చెన్నాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 09(ప్రభాత వార్త బ్యూరో):** వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, >>2

## పిఎస్ఆర్, కాంతి రాణాల సస్పెన్షన్ పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు పై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశార. ముంబైకి చెందిన నటి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో సదరు ఐపీఎస్ అధికారి అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గతంలో నిర్ధారణ అయింది. పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే.. ఈకేసును ఆయనప్రభావితం చేసే అవకాశాలున్నాయని >>2

## నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని



**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మీడియాతో మాట్లాడు తూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడునెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడునెలలు ముందుగా >>2

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

## నేటి మహాసభకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు

### వైఎస్సార్సీ అసత్య ప్రచారాలకు తగిన సమాధానం ఇస్తాం: మంత్రి సత్యకుమార్ యాదవ్



సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు సత్యకుమార్‌యాదవ్, పయ్యావుల

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలపడం లక్ష్యంగా ఈ నెల 10వ తేదీ (బుధవారం) అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ ఏర్పాట్లు అతి పెద్ద స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ మహాసభ విజయవంతం కావడంలో ఎటువంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సభా ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ పరిశీలనలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా బీజేపీ ప్రధాన నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా, జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు విస్తృతంగా తెలియజేయడం కోసం ఈ సభ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకూ వర్తింపు, ఆరోగ్య భీమా పథకం కింద రెండున్నర లక్షల మందికి ప్రభుత్వం ఉచితంగా ప్రీమియం చెల్లింపులు చేసింది. ఇక అభివృద్ధి రంగంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా ముందుకెళ్తోందని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చురుకుగా కొనసాగుతుండగా, అమరావతి రాజధాని నిర్మాణంకు వేగం పెరుగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో రాష్ట్రానికి రెండు లక్షల పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, దీని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి మోడల్పై వైసీపీ అవాస్తవాలు వ్యాప్తి >>2

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

## వణికిపోతున్న గ్రామాలు

### గుంటూరు, ప్రకాశం, తూ.గో., ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో అధికం

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో జనం జ్వరంతో వణుకుతున్నారు,. తరుణ వ్యాధులైన డెంగీ, మలేరియాతో పాటు చికున్ గున్యా. టైఫాయిడ్ లక్షణాలతో కూడిన విషజ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్నాయి. ఈ విషజ్వరాలు శోకిన వారిలో రాత్రి సమయాల్లో అత్యధిక టెంపరేచర్, జలుబు, తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు. క్రమంగా అరికాళ్ళలో, మోకాళ్ళల్లో నొప్పులు వంటి లక్షణాలతో ఇబ్బంది పడుతున్నారు. శ్వాస సంబంధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు. ప్రకాశం, తూర్పుగోదావరి, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలో విషజ్వరాలు అధికంగా ఉన్నాయి. దాదాపు ప్రతి జిల్లాల్లో ఆస్పత్రుల్లో రోగులు కిటకిటలాడుతున్నాయి. రోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు క్యూలు కడుతున్నారు. ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు సాధారణమే అయినప్పటికీ ఈసారి కాస్త ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వరాల కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. విజయవాడ నగరంలోని పటమట, కృష్ణలంక, హౌసింగ్‌బోర్డ్‌కాలనీ, మాచవరం, గుణదల, సింగ్‌నగర్, జక్కంపూడి కాలనీల్లో వైరల్ జ్వరాలు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. మారిన వాతావరణ పరిస్థితులు, ప్రధానంగా ఓపెన్ డ్రైనేజీలు అధికంగా ఉండడం, దోమల వ్యాప్తి పెరగడంతో విషజ్వరాలను అదుపు చేయడం కష్టంగా మారుతోంది. విజయవాడ నగరంలో వెయ్యికి పైగా ప్రాంతాలను ప్రమాదకరమైనవిగా గతంలోనే గుర్తించారు. చాలా కాలనీల్లో చెత్తను వీధుల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఇవే దోమలకు ఆవాస కేంద్రాలుగా >>2



రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకి, రాజకీయులకి వదిలివేయడం ప్రమాదకరం.

-చార్లెస్ డీగాల్

# ఈ చావులను ఆపలేరా?

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కధనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. ఇలా యుద్ధంలో అసువులు బాసినా దానికో లక్ష్యం, అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం పోరాటంలో అసువులు బాసిన మన వీరజవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు, అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరో ఇద్దరో కాదు, ఒకరోజో, రెండు రోజులో కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇరవైయేళ్లలో తొంభైఆరు లక్షలకుపైగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైనప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యం మత్తులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులను తరలిస్తున్న పధ్నాలుగు మంది స్కూలు బస్సు డ్రైవర్లు మరో ఇరవైఆరు మంది ఆటోడ్రైవర్లు పూర్తిగా తాకిన మైకంలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. కేవలం మత్తుపదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం వల్ల దేశవ్యాప్తంగా 2022లో పదివేల ప్రమాదాలు చోటుచేసుకోగా వాటిలో నాలుగువేల రెండువందల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హైదరాబాద్ పరిధిలోనే గత యేడాది దాదాపు ఎనభైవేలకుపైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఈ యేడాది తొలి నాలుగు నెలల్లోనే పదిహేడువేల కేసులకుపైగా పోలీసులు గుర్తించారు. ఇక జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు అంతేలేకుండాపోతున్నది. కొన్ని సందర్భాల్లో కార్ల వేగం నూటఇరవై కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లో రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయినవారిలో అధికశాతం పద్దెనిమిది నుంచి ముప్ఫైయేళ్లలోపు వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడినోకోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాధవింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వందో, రెండువందల మందో చనిపోతే భూమి ఆకాశం దద్దరిల్లినట్లు కేకలు వేసే మన నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నవారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు భాస్తుంటే పట్టించుకోకపోవడం మాత్రం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడు, పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోయింది. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా, గత రెండు,మూడు దశాబ్దాలుగా లక్షలాది మంది అసువులు బాసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. నామమాత్రపు జరిమానాలతో శిక్షలతో సరిపెడుతున్నారు. అప్పుడప్పుడు లైసెన్సులు రద్దు చేస్తున్నారు. అయినా పరిస్థితుల్లో మార్పురాకపోడం చట్టం లోనే లోపం ఉందేమోననిపిస్తున్నది. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో మద్యం సేవించి వాహనాన్ని నడిపి మరణానికి కారణమైతే ఇరవైయేళ్ల వరకు కఠినకారాగార దండన విధి స్తారు. అమెరికా, జపాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాల్లో పదిహేనేళ్ల దాకా జైలుశిక్ష వేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణ హోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాన్ని నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపార పరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డావిన్సి

# సంఘటితమైతేనే పరస్పర ప్రయోజనం

ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫోటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశాని కైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది.



రావులపాటి సీతారాం రావు

అమెరికా సార్వభౌమాధికారాన్ని నిలుపుకోటానికి ట్రంప్ వేసిన సుంకాల హెచ్చింపు పథకం పారలేదు. దాదాపు 30 దేశాల మీద టారిఫ్ అస్త్రాన్ని ఉపయోగించి, ఆర్థికంగా ఆ దేశాల పునాదులు కదిలించి ఏకఛత్రాధిపత్యం అటు అంతర్జాతీయ రాజకీయ రంగంలోనూ, ఇటు ఆర్థిక వ్యవస్థల మీదనూ, సాధించుకోవాలని రెండవసారి అమెరికా అధ్యక్షుడుగా గద్దెనెక్కిన డొనాల్డ్ ట్రంప్ పన్నిన పన్నాగం బెడిసికొట్టింది. ట్రంప్ రాజకీయంగా వాతావరణాన్ని చెల్లాచెదురు చేసి, రష్యా, చైనా లాంటి దేశాలను కూడా పావులుగా వాడాలనుకున్నారు. అమెరికాలోని రాజకీయ నాయకులకు తమ దేశాన్ని 'సూపర్‌పవర్'గా భావించే అహంభావం కొన్నిసార్లు కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోతున్న సందర్భంలో భారత్ చారిత్రికంగా తన వంతు పాత్రను పోషించక తప్పలేదు. ఆ సందర్భంలో అప్పటి అమెరికన్ అధ్యక్షుడు భారత్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేసి అహంభావంతో ప్రవర్తించటం వల్ల ప్రపంచ దేశాల మధ్య పలచనైయ్యారు. ఇందిరా గాంధీసునిశిత రాజకీయ పరిపక్వతకు చాలా దేశాలు జేజేలు పలకక తప్పలేదు. బుద్ధుడు, గాంధీ పుట్టిన దేశంలోంచి వచ్చిన ఇందిరాగాంధీ మానవీయ కోణంలో సహాయసహకారాలు బంగ్లాదేశ్‌కు అందించి, యుద్ధంలో పరిపూర్ణ విజయాన్ని సాధించినా, విలువలకే కట్టుబడి పాకిస్థాన్ ఓటమిని కించపర్చలేదు. దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పాటుపడాల్సిన అమెరికా దేశం, అటు వియత్నాంలోనూ, ఇటు అరబ్బు దేశాలపైనా నియంతృత్వ ధోరణిని ప్రదర్శించటం చరిత్రలో నమోదు అయింది. బిన్‌లాడెన్, ఆల్‌ఖయిదా సృష్టికర్తగా మారిన అమెరికా భస్మాసురహస్తం కథలో మాదిరి, తానే ఎదురుదెబ్బలు తినాల్సిన పరిస్థితిని కేవలం ఆధిపత్య అహంకారంతో కొని తెచ్చుకుంది. అమెరికాలోని ప్రజలు నిజానికి నికార్సయిన ప్రజాస్వామ్యవాదులు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి విలువనిచ్చే పౌరులు తరతమ భేదం లేకుండా అన్ని దేశాల వారిని అక్కున చేర్చుకొనే సంస్కారవంతులు! కానీ అధ్యక్ష పదవిని చేపట్టిన కొందరు రాజకీయ నాయకులు ఆ దేశం అసలు సిసలైన విలువలకు తిలోదకాలు ఇచ్చి రాజకీయం చేయడానికి పూనుకోవటం వల్ల, ప్రస్తుత పరిస్థితి అమెరికాకు ఏర్పడింది. డొనాల్డ్ ట్రంప్ నిజాయితీగా ఉక్రెయిన్ పరిస్థితిని చాకచక్యంగా చక్కదిద్దవచ్చు. కానీ చమురు రాజకీయాలను తెరమీదికి తెచ్చి ఉక్రెయిన్‌నూ, జెలెన్స్కిని కార్నర్ చేయడంతో రష్యా తెలివిగా పరిస్థితులను తమకు అనుకూలంగా త్రిప్పుకుంది. ఇజ్రాయిల్ విషయంలోనూ, ఎవరికీ అర్థంకాని, రాజకీయాన్ని ట్రంప్ ప్రదర్శించబోయి ఆ సందర్భంగానూ దెబ్బతిని ప్రాధాన్యతను కోల్పోయారు. బిజినెస్ మాన్, రాజకీయ విజ్ఞతను ప్రదర్శించటం సాధ్యం కాదని ట్రంప్ నిరూపించుకున్నారు. నిలకడలేని మాటలతో పహల్గాం సంఘటనలోనూ మధ్యవర్తిత్వం చేస్తున్నట్లు నటిస్తూ పాకిస్థాన్‌కు సహకారం అందించే విషయంలోనూ తప్పుల మీద



తప్పులు చేశారు. భారత్‌ను దూరం చేసుకున్నారు. తాను అనుకున్నది కాకపోవటంతో భారత్ ప్రధాని మోడీ తాను చెప్పినట్లు వింటారనే అపోహ తొలిగిపోవటంతో ఇరుకున పడి పరువు దక్కించుకోవటానికి అమెరికాలోని ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే నెపంతో, సుంకాల పథకాన్ని తెరమీదకి తెచ్చారు. అంతటితో అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. తమను తాము ఆర్థికంగా, రాజకీయంగా కాపాడుకోవటం కోసం, రష్యా, చైనా, భారత్‌లు ఏకమయ్యే పరిస్థితిని ట్రంపే సృష్టించారని, ఒక విధంగా చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎస్.ఇ.ఓ (షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్) సమ్మిట్ నేపథ్యంలో రష్యా, చైనా, ఇండియా మధ్య అనేక కారణాల వల్ల (ముఖ్యంగా ట్రంప్ అనాలోచితంగా విధిస్తున్న హెచ్చు టారిఫ్‌ల వల్ల) స్నేహబంధం దృఢంగా ఏర్పడుతున్నదన్న సంకేతాలు బలంగా వినపిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని కీలక వ్యాఖ్యాలు ఆ సదస్సు తర్వాత చేయడం గమనార్హం. భారీ సుంకాల విధింపు లాంటి చర్యలు,భారత్ చైనాలపై చేపట్టడం సరియైనది కాదని కచ్చితంగా చెప్పారు. ఆసియాలోని రెండు అతి పెద్ద శక్తులను అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా అమెరికా ఉపయోగించడానికి పూనుకోవటం గర్హనీయమని భావించారు. 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తివంతమైన ఆర్థికవ్యవస్థలు. ఆయా దేశాలకు రాజకీయ వ్యవస్థలూ, చట్టాలూ ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా ఆ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోటానికి ఆ దేశాల నాయకులు ప్రయత్నిస్తారు. అని రష్యా అధినేత పుతిన్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పటం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాల్సిన విషయం. ఆసక్తికరమైన మరో విషయం ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు. ఎస్.సి.ఓ సదస్సు సందర్భంగా పుతిన్ మోడీ రాక కోసం దాదాపు పదినిముషాలు ఆగి, అటు తర్వాత తన కారులో మోడీని సదస్సు జరిగే స్థలానికి తీసుకొని వచ్చారు. నలభైఅయిదు నిముషాలు ఇద్దరూ మాట్లాడుకున్నారని రాజకీయంగా గుసగుసలు వినపడటంతోపాటు ఏం మాట్లాడుకొని ఉండవచ్చు అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ సంభాషణల్లో ట్రంప్ ప్రస్తావన వచ్చిందని పుతిన్ వెల్లడించారు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చలను గురించి మోడీకి తెలియపర్చానన్నారు. ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా ట్రంప్ పన్నులు విధించే విషయంలో కోర్టులు బ్రేకులు వేస్తున్నాయి. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని ట్రంప్ వాదిస్తున్నారు. ఈ విషయంలో కోర్టులలో తేలాల్సి ఉంది. ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమ్మిట్ తర్వాత మాట్లాడటంకూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. శాశ్వత శత్రుత్వాలు దేశాల మధ్య ఉండవు. పరిస్థితులను బట్టి మారుతుంటాయి. అదే ప్రస్తుతం అంతర్జాతీయంగా జరుగుతున్నది. ఆసియాలో బలమైన దేశాలు చైనా, భారత్ తమ దేశాల మధ్య ఉన్న విభేదాలను ప్రక్కకు పెట్టి, రష్యా సహకారంతో ట్రంప్ దాష్టీకాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉంది. మోడీ, పుతిన్, జింగ్‌పిన్ ఈ ముగ్గురు నాయకులు షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌ను వాడుకొని అమెరికాకు బలమైన సంకేతాన్ని ఇచ్చారు. అమెరికన్ ప్రసిడెంట్ అందుకనే వారి ముగ్గురు కలిసి ఉన్న ఫోటోను ప్రస్తావిస్తూ భారత్‌ను చైనా, రష్యా స్వప్రయోజనాల కోసం చేరదీస్తున్నదని వాపోయారు. నిజమే మరి వ్యక్తికైనా, వ్యవస్థకైనా, దేశాని కైనా స్వప్రయో జనాలే ముఖ్యంగా వాటి కోసమే ఎన్ని అవరోధాలనైనా ఎదుర్కొంటారు. అధిగమిస్తారు. ట్రంప్ సుంకాల ఎత్తుగడ ను ఈ దేశాలు సంఘటితంగా స్వప్రయోజనాల కోసం ఎదుర్కోవటంలో తప్పేముంది. •

# ప్రగతికి బాటలు వేస్తున్న 'సూపర్ సిక్స్'



వాసంశెట్టి సుభాష్

నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు వినగానే ప్రజల్లో ఒక నమ్మకం, భరోసా కలుగుతుంది. సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిన శక్తి ఆయనిది. గత అయిదేళ్ల వైసీపీ ఆర్థిక విధ్వంసంతో కుదేలైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందించిన పరిపాలనదక్షుడు నారా చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకే మాట ఒకే బాటగా కొనసాగుతూ ప్రజలకు మేలు చేసేలా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ సాధించారు. దీపం పథకం, మెగా డీఎస్సీ,తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు పొగడకుండా ఉండలేకపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల పెన్షన్ ఇచ్చేందుకు ఏదో ఒక పేద కుటుంబాన్ని ఎంచుకోవడం, ప్రజల నడుమే తిరగడం, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజల్లో మరో ఇరవై ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలనే కోరిక పెరిగిపోయింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ద్వారా నవ్యాంధ్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు కాబోతున్నది. అనంతపురం వేదికగా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగసభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టం కానుంది. ఈ సభద్వారా కూటమి ప్రభుత్వం తమ 15నెలల పాలనలో సాధించిన విజయాలను ప్రజల ముందుంచనుంది. సాధారణంగా ఎన్నికల ముందు పార్టీలు తమ హామీల గురించి చెప్తాయి. కానీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ పాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పడం అరుదు. అలాంటి అరుదైన అవకాశం ఈ సభ ద్వారా ప్రజలకు దక్కనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంది.




అప్పుల భారం, గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సంక్షేమ పథకాల అమలులో కొన్ని అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న పరిపాలన అనుభవంతో వాటిని అధిగమించగలిగారు. ఆయన మొక్కవోని పట్టుదల అంకిత భావం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే తత్వంవల్లే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయనే చెప్పాలి. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత నిచ్చి సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీసుకు వెళ్లగలిగారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై నమ్మకం పెరిగింది. వైసీపీ పాలనలో అయిదేళ్లలో రూ. 2 లక్షల కోట్లకు పైగా సంక్షేమ పథకాలకు వెచ్చిందామని గొప్పలు చెప్పుకోవడం మినహా ఆచరణలో శూన్యం. అందుకే ప్రజలు కీలెరిగి వాత పెట్టినట్టుగా 11 సీట్లతో ప్రతిపక్షహోదా కూడా లేకుండా చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసి చూపింది. కేవలం 15నెలల్లో ప్రజల సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి రూ.లక్ష కోట్లకుపైగా వ్యయం చేసిందంటే రాష్ట్ర ప్రగతిపట్ల కూటమి సర్కార్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. సుపరిపాలన పెట్టుబడులకు భరోసా అనే నినాదం ఎన్నో సత్ఫలితాలను సాధించింది. మళ్లీ నవ్యాంధ్రకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందంటే అది చంద్రబాబు నాయుడువల్లే సాధ్యమైంది. అనంతపురం సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు. ఇది రాష్ట్ర పునరుద్ధరణకు అభివృద్ధికి, సుపరిపాలనకు సంకేతంగా నిలవనుంది. సాధారణంగా కూటమి ప్రభుత్వంలోని పార్టీల మధ్య సమన్వయం లోపించవచ్చని చాలామంది భావిస్తారు. కానీ ఈ అనంతపురం సభద్వారా తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏక త్రాటిపై ఉన్నాయని దాటి చెప్పబోతున్నారు. రాష్ట్రాభివృద్ధిపట్ల తన చిత్తశుద్ధి, నిబద్ధతను దాటుకోవడానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి రాష్ట్రప్రజల ప్రశంసలకు ఈ బహిరంగ సభ వేదిక కానుంది. కలిసి వచ్చాం, కలిసి గెలిదాం.. కలిసి పని చేస్తాం. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం అనేరీతిలో ఓ బలమైన సంకేతానికి సూపర్ సిక్స్ సూపర్ హిట్ వేదిక సూచికగా నిలవనుంది. •

(కార్మికశాఖ మంత్రి)

# ధైర్యంగా సాగుతూ ..బతికి సాధిద్దాం

రుద్రరాజు శ్రీనివాసరాజు

ప్రతీ ఒక్కరి జీవితంలో మరణం అనేది తథ్యం అయితే ఆ మరణం అనేది సహజం అయితేనే ఆ జీవితానికి సార్థకత. అయితే నేటి సమాజంలో జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోలేక, మారుతున్న జీవన పరిస్థితులలో మనిషి మనోధైర్యాన్ని కోల్పోతున్నాడు. చిన్న అపజయాన్ని కూడా తట్టుకోలేకపోతున్నాడు. చిన్నచిన్న సమస్యలను సైతం భూతద్దంలో చూస్తూ భయపడిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారు ప్రస్తుత పరిస్థితులలో అధికమవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఎక్కువగా ఉంటున్నాయి. ఈసృష్టిలోవిచక్షణా శక్తి ఉన్న ఏకైక జీవి మనిషి మాత్రమే. ఇతర ఏ జీవులకు మేధస్సు లేదు. మేధస్సు కలిగిన మనిషి మాత్రం అవివేకంగా బలవంతంగా నిండు ప్రాణాన్ని తనకు తానుగా బలిపెట్టుకుంటున్నాడు. చిత్రం ఏమిటంటే సృష్టిలో ఏ ఒక్క ఇతర జీవి కూడా ఆత్మహత్యకు పాల్పడటం లేదు. ఓ కష్టం,ఓ నష్టం, ఓ ఆవేదన,ఓ ఆవేశం, ఆక్రోశంఅనిశ్చితి, అభద్రత ఇలా ఏదో ఒక కారణంతో ఒత్తిడి పెంచుకుని ఒక్క క్షణంలో విలువైన ప్రాణాలను తీసుకుంటున్నాడు మేధస్సు కలిగిన మనిషి. కారణం పరిష్కారం ఉన్న సమస్యలను కూడా ఎదుర్కోలేని మానసిక బలహీనత. దాని కారణంగానే జీవనయానంలో నిండు ప్రాణాన్ని నిలువునా తీసుకుంటున్నాడు. ఏళ్ల తరబడి ఎంతో అపురూపంగా తీర్చిదిద్దుకున్న ఒక నిండు ప్రాణాన్నిఎలా తీసుకోవాలనిపిస్తుంది. చావడానికి ఎంత ధైర్యం కాదు, ఎంత బలహీనత. మేధస్సు కలిగిన మనిషి ఎందుకు ఇలా పిరికివాడై పోతున్నాడు. కాలక్రమేణా కాలంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. పూర్వం ఉండే ప్రేమలు ఆప్యాయతలు బంధాలు క్రమేపీ పలుచనైపోయాయి. వ్యక్తిగత కుటుంబాల ప్రాబల్యం పెరిగిపోయాయి. అందమైన జీవితంలో ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయి. ఆర్థిక సమస్యలతో ఒకరు, కుటుంబ కలహాలతో మరొకరు, భార్య కాపురానికి రావడం లేదని, భర్త వేధిస్తున్నాడని, తల్లిదండ్రులు మందలించారని, ప్రేమ విఫలమైందని, ఆకతాయిలు వేధించారని, సెల్‌ఫోన్ కొనివ్వలేదని కారణమేదైనా కావచ్చు క్షణికావేశంతో ఎందరో మృత్యుఒడిని ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేటప్పుడు కుటుంబంలో ఎవరికి ఎలాంటి బాధలు వచ్చినా, ఆపదలు ఎదురైనా మిగిలిన కుటుంబ సభ్యులంతా మద్దతుగా నిలిచి సదరువ్యక్తిలో ఆత్మస్థైర్యాన్ని నింపేవారు. ఒకరికొకరు తోడుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం





వ్యక్తిగత కుటుంబాల విస్తృతి వలన ఆవ్యవస్థ కనుమరుగయ్యింది. బ్లూవేల్ వంటి కిల్లర్ గేమ్ ఇప్పుడు ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. సామాజిక మాధ్యమాల అందుబాటులోకి వచ్చిన తరువాత ఒంటరిగా ఉండే యువత వాటిమాయలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పరీక్ష లలో ఫెయిల్ అయ్యాం అని,మంచి మార్కులు రాలేదని మంచి ర్యాంక్ రాలేదని,తల్లితండ్రులు తమపై పెట్టుకున్న లక్ష్యాలు చేరుకోలేక పోయాం అని నిలువునా ప్రాణాలు తీసుకుంటున్న వారు అనేకులు. దీనికి ప్రధానంగా తల్లితండ్రులది లోపం. పిల్లల సామర్థ్యాన్ని గుర్తించకుండా పొరుగు పిల్లలతో పోల్చి పిల్లలకు లక్ష్యాలు ఇవ్వడం వలన ఇవి ఎక్కువ జరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. చిత్రం ఏమిటంటే నూటికి 98శాతం మార్కులు వచ్చిన వాళ్లు కూడా 99 శాతం మార్కులు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్న వాళ్లు లేకపోలేదు. ఈస్థితికి ఖచ్చితంగాతల్లితండ్రులదే బాధ్యత అని చెప్పవచ్చు. నేటి విద్యా విధానంలో అవాంఛనీయ పోటీ నెలకొని ఉంది. మార్కులు. ర్యాంకులే పరమావిధిగా కొనసాగుతున్న విద్యా వ్యవస్థలో నైతిక విద్యకు కానీ మనోవికాసానికి చెందిన అంశాలపై బోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు లేదు. తల్లితండ్రు లు కూడా కోరుకోవడం లేదు. ఇటువంటి వాతావరణంలో పిల్లల్లో సున్నిత మనస్కులు ఎక్కువగా తయారు కావడం కూడా ఒక కారణం. మాదక ద్రవ్యాలు తీసుకునేవారు, మద్యం తాగేవారు క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కోకొల్లలు. మద్యం, డ్రగ్స్ మనిషిలో విచక్షణ కోల్పోయేలా చేస్తాయి. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేలా పురిగొల్పుతాయి. అభిమాన నటులు, నాయకులు మరణించినా లేదా ఓటమి పాలైన తట్టుకోలేని మితి మీరిన అభిమాన గుణం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో రైతు ఆత్మహత్యలు బాగా పెరిగిపోయాయి. పంట కోసం కుటుంబ పోషణ కోసం తీసుకున్న రుణాలు పెరిగి ఋణగ్రస్తతకు గురైనపుడు,అవి తీర్చలేం అనే భీతితో ప్రాణాలు తీసుకుంటున్న చిన్న రైతులు అనేకమంది. వరుసగా పంట నష్టపోతున్న రైతులు కూడా ఈ దురాఘతానికి పాల్పడుతున్నారు. మన దేశ ప్రజానీకంలో 48.9 శాతం ప్రజలు పూర్తిగా వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. సంస్కరణల నేపథ్యంలో వ్యవసాయం వెనకబడి రైతాంగం ఆత్మహత్యలు ఏటేటా ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకుపోతున్న చేదు వాస్తవాన్ని మనం కళ్లారా చూస్తున్నాం. ప్రపంచం అంతటా రోజుకు 3వేలమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. అంటే ప్రతి 40సెకండ్లకు ఒకరిప్రాణాలుపోతున్నాయన్న మాట. ఇలా బలవన్మరణాలకు పాల్పడుతున్నవారిలో ఎక్కువమంది యువతీయువకులే. అదీ 15-29 ఏళ్ల మధ్యవారే ఎక్కువగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ప్రపంచంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆత్మ హత్యల విషయంలో మనదేశం 22వ ర్యాంకులో ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఏటా లక్షా 35 వేలమంది ఇక్కడ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారతదేశంలో గంటకు 14 ఆత్మహత్యలు జరుగుతున్నట్లునేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. •

# ప్రజావాక్కు



## ఓట్లు మాయం

మనదేశంలో ఘరానా మోసగాళ్లకుఅధికారపార్టీ అండదండలు, ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఆ ధైర్యంతోనే వాళ్లు బ్యాంకులకు కోట్ల రూపాయలకు టోపీపెట్టి విదేశాల్లో హాయిగా కాలంగడుపుతున్నారు. ఇక అధికార పార్టీలో ఉంటే చాలు వారు ఎన్ని తప్పులు చేసినా అవి బయటపడకుండా చూస్తారు. చట్టం శిక్షించకుండా కాపాడతారు. అలాగే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిఓట్ల మయంతో ప్రజాతీర్పుని తారుమారు చేస్తున్న వారినీ కాపాడతారు. వారి బండారం బయటపెట్టాలని రాహుల్‌గాంధీ, విపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా వారి ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరులా అవుతాయి.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పరోక్ష పన్నుల నుండి కాస్త ఉపశమనం

జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల విధానంలో సరళీకరణ,పన్నుల్లో కోతల ద్వారా ప్రజలకుఉపశమనం కలుగజేసింది. కొద్దిరోజుల్లో రానున్న ఈ మార్పులు దేశ ఆర్థికానికి, ప్రజల జేబులకు కొంత మేలు చేయగలవు. అది ఏస్థాయిలోనన్నది ఇప్పుడే చెప్పలేం కానీ మంచి మాత్రం జరుగుతుంది. నిత్యావసరాల్లో చాలా వాటిపై పన్ను 18 శాతం నుండి ఐదు శాతానికి తగ్గడం సామాన్యులకు ఊరట. కొన్ని ప్రాణరక్షక మందులు, ఆహార పదార్థాలు,ఆరోగ్య బీమాపాలసీలపై పన్నులు పూర్తిగా ఎత్తివేయడం అభినందనీయం. ఒకే దేశం ఒకే పన్ను స్ఫూర్తికి దగ్గరగా ఉండే విషయం. ఈ మార్పుల వల్ల రాగల లాభం,అంతిమ వినియోగదారుని వరకూ బదిలీ కావాలి. అప్పుడే వస్తుసేవల వినిమయం పెరిగి ఆర్థిక వ్యవస్థకు దన్నుగా మారుతుంది

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## మానవ వనరుల వినియోగం అవసరం

గత ఐదేళ్లలో అయిదుగురు ప్రధానులు మారి చైనా వేసిన వలకు చిక్కిన నేపాల్ చేప లాగా గిలగిల కొట్టుకొని ఒడ్డున పడి ఇప్పుడు ఇప్పుడే తెరుకుంటున్న తరుణంలో నిరుద్యోగ సమస్య పులిమీద పుట్రాలాగా సంభవించింది. ఏ దేశమైన అభివృద్ధి సాధించాలి అంటే మానవ వనరుల వినియోగం తప్పనిసరి. ప్రజాస్వామిక రాజకీయాలు చేస్తున్న నేపాల్ ప్రస్తుతం నిలకడ లేమితో బాధపడుతుంది.

- భారత అవినాష్, జనగామ

## ఎన్నికల వాయిదా?

తెలంగాణ ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించడానికి హైకోర్టు వద్ద మరింత సమయం కోరిన వార్త ప్రస్తుత పరిస్థితుల్లో చర్చనీయాంశమైంది. స్థానికసంస్థలు ప్రజాస్వామ్యానికి పునాదిలాంటివి. గ్రామాలు, మండలాలు, మునిసిపాలిటీ స్థాయిలో ప్రజలకు ప్రాతినిధ్యం లభించడం, స్థానిక సమస్యలు పరిష్కారం కావడం,అభివృద్ధి పథకాలుఅమలవడం ఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే సాధ్యమవుతాయి. ఎన్నికలు సమయానికి జరగకపోవడం వలన పలు సమస్యలు తలెత్తుతాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో బాధ్యతారాహిత్యంపెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుకావు. ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించవు. ప్రభుత్వం ఓటరు జాబితాల సవరణలు, రిజర్వేషన్ ప్రక్రియలు, సాంకేతిక అంశాలు కారణంగా సమయం కావాలని వాదిస్తోంది. పదే పదే ఎన్నికలు వాయిదా పడితే ప్రజాస్వామ్యంపై నమ్మకం తగ్గిపోవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## సైనికుల సంక్షేమం పట్టని హోంశాఖ

దేశ రక్షణలో భాగంగా సేవలందించి పదవీ విరమణ పొందిన త్రివిధ దళాల మాజీ సైనికుల సంక్షేమం రాష్ట్రాలలో హోంశాఖ పరిధిలోకి వస్తుంది. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి అని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో 21 నెలలు గడుస్తున్నా స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రే హోం మంత్రిగా బాధ్యతలు చూస్తున్నా ఏ ఒక్కరోజు కూడా బాధ్యతగా హోంమంత్రి హోదాలో రాష్ట్రంలో మాజీ సైనికుల సంక్షేమం పై సమీక్ష నిర్వహించలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటేముందే జాతీయ జెండా చేతపట్టుకొని సెక్రటేరియట్‌ముందు ర్యాలీతీసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మాజీ సైనికుల సంక్షేమంపట్ల చిత్తశుద్ధి లేదనేది వాస్తవం.

- బండెల సురేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా

## మనలో మంచి చెడులు ఫిల్టరవ్వాలి

భగవంతుడు మనసుకు, ఆలోచనకు ఒక రూపం ఇవ్వలేదు. విస్తృతి కూడా చెప్పలేదు. అవి ఎంతేసి ఉంటాయో ఎవరికీ తెలియక,పరిధిని మించి ఉపయోగిస్తూఉంటారు. అయినా మనం, మనసు ముక్కలై పోయింది, తల పగిలి పోతోంది అంటూ ఆర్భాటాలు చేస్తూ ఉంటాం. అవసరాన్ని మించి ఏపని చేసినా భారమే. అందుకే, మనం, మన కుటుంబం అంటూ ఒక పరిధి ఏర్పరచుకొని, అంతవరకే ఆలోచిస్తే ఉభయత్రా మంచిది.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

Main tab page 111_Main tab page 111.qxd 9/10/2025 12:14 AM Page 1



## జనసేన సభ్యుడి కుటుంబానికి ఆర్థికసాయం

**మార్కాపురం, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణం నందు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును జనసేన నాయకులు మంగళవారం అందజేశారు. అనంతరం జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయులు బాలినేని ప్రణీత్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రమాద బీమాను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రమాదాల వలన కార్యకర్తల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వారు తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జబ బాల నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సంతనూతలపాడు ఇంచార్జ్ కందుకూరి బాబు, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ సాయి బాబు, దర్శి నియోజకవర్గ నాయకులు పాపారావు, అద్దంకి నియోజకవర్గ నాయకులు గోరంట్ల సాయి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ప్రతి బాలుడు..బాలిక తప్పనిసరిగా విద్యనభ్యసించాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్**

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రతి ఒక్క బాలుడు లేదా బాలిక తప్పనిసరిగా ప్రైవేటు లేదా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తూ ఉండాలని విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ విద్యను విధిగా అభ్యసించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో గల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్ అనే అంశం మీద జిల్లా అధికారుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ తమ పరిధిలో బాల్యవివాహాలు నిర్మూలనకు మరియు విద్యార్థిని విద్యార్థులకు సరి అయిన వైద్య సదుపాయాలు అందించడానికి మెరుగైన విద్యా సదుపాయం అందించడానికి ప్రయత్నించాలని అన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి లక్షియాలలో భాగమైన బాలురకు న్యాయపరమైన సేవలు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాలురు కోసం సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ వారు మెరుగైన బాల సమాజానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డి.డి లక్ష్మ నాయక్ కార్మిక శాఖ అధికారులు ఎలిజిబెత్, పవన్ కుమార్ వైద్యశాఖ అధికారులు, డాక్టర్ భగీరధి, సిడబ్ల్యుసి చైర్మన్ రామాంజనేయులు ఇతర జిల్లా అధికారులు మరియు ఎన్జీవో సంస్థ ప్రతినిధులు కట్టా శ్రీనివాసరావు, వాసాని అంకబాబు, పీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు నందు వ్యవసాయ క్లస్టర్ క్యాంప్ ఏర్పాటు

**కొత్తపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



కొత్తపట్నం గ్రామంలోని కెనరా బ్యాంక్ నందు వ్యవసాయ క్లస్టర్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని సీనియర్ మేనేజర్ విక్రమ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే వ్యవసాయం వెన్నెముకగా ఉందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గుర్తించి బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణానికి వివిధ రకాలుగా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఆహార తయారీ కోసం పీఎంఎఫ్ ఎం ఈ, పీఎంఈజీపి మరియు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వంటి పథకాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నా మని తెలియజేశారు. సామాజిక భద్రతా పథకాలు అయినా అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, సురక్ష బీమా యోజన వంటి పథకాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మార్కెటింగ్ మేనేజర్ ప్రశాంత్, ఫీల్డ్ ఆఫీసర్ జెస్లీ, వెలుగు సిబ్బంది, స్వయం సహాయక బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతలు అందజేసిన నత్తల కనకారావు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు గద్దలగుంటలోని కమిటీ హాల్ ప్రాంగణంలో దామచర్ల జనార్ధన్ సారథ్యంలో టీడీపీ 30వ డివిజన్ అధ్యక్షుడు నత్తల కనకారావు ఆధ్వర్యంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అనుభవజ్ఞులైన అధ్యాప కులచే ఉచిత ట్యూషన్‌లో చదువుకుంటున్న చిన్న పిల్లలకు వన్ టౌన్ సీఐ వై.నాగరాజు చేతుల మీదుగా టీచర్స్‌డే సందర్భం గా వ్యాసరచన పోటీలు మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం సీఐ నాగరాజు మాట్లాడుతూ గద్దలగుంట కమ్యూనిటీ హాల్లో బీఈడీ చదువుకున్న టీచర్లను ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్న కనకారావును ఆదర్శంగా తీసుకుని విద్యను అందించడంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి విద్యార్థులకు అనుభవం గల ఉపాధ్యాయులచే ప్రతి రోజు సాయంత్రం రెండు గంటలు విద్యార్థులకు ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసి చదివించడం అభినందనీయమని చిన్నారులకు రోజు అల్పాహారం అందిస్తూ చదువుతోపాటు ఆటలు ఆడిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాయినేని ధర్మ, హర్ష, నత్తల శ్రీనివాసరావు, దారా అంకబాబు, కిరణ్, నాతానియేల్, ఏడుకొండలు, గద్దలగుంట యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో అరుదైన ఇసియంఒ చికిత్స

**- ప్రాణాపాయం నుండి యువకుడిని కాపాడిన వైద్యులు**

**ఒంగోలు, ప్రభాతవార్త**




ప్రాణాపాయంలో ఉన్న యువడిని ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్య బృందం కాపాడింది. అత్యంత అధునాతనమైన ఇసియంఒ చికిత్సను విజయవంతంగా అందించి, 27ఏళ్ల గిద్దలూరు యువకుడి ప్రాణాలను కాపాడారు. ఈ యువకుడు హఠాత్తుగా తీవ్ర ఆయాసం, అపస్మారక స్థితిలో ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌కు తీసుకురాగా, ఎమర్జెన్సీ వార్డులో కార్డియాక్ అరెస్ట్‌కు గురయ్యాడు. ప్రాథమిక పరీక్షల్లో యువకుడికి అరుదైన పల్మనరీ ఎంబాలిజం (ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఊపిరితిత్తులు, కిడ్నీల పనితీరు పూర్తిగా స్తంభించడంతో, అత్యంత అధునాతనమైన ఇసియంఒ చికిత్సను అందించారు. ఈ చికిత్స సాధారణంగా భారతదేశంలో కొన్ని పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. పది రోజుల ఇసియంఒ చికిత్స తర్వాత రోగి పరిస్థితి మెరుగై, ప్రాణాపాయ స్థితి నుండి పూర్తి ఆరోగ్యవంతుడిగా కోలుకుని, ఆగస్టు 23న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వంశీకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునిక చికిత్సలు గతంలో పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుందని ప్రకాశం జిల్లా స్థాయిలో ఈ సౌకర్యాన్ని మొదటిసారిగా అందించడం మా వైద్య బృందానికి గర్వకారణమన్నారు. వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు సమన్వయంతో కృషి చేసి ఈ విజయాన్ని సాధించారని తెలియచేసారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ ఇసియంఒ వంటి అత్యాధునిక చికిత్సను ప్రకాశం జిల్లా స్థాయిలో అందించడం మా వైద్య బృందం యొక్క అంకితభావం నైపుణ్యానికి నిదర్శనమన్నారు. ఈ చికిత్స విజయం జిల్లా వైద్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఒంగోలు ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో 260 పడకలతో అన్ని స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులను అందుబాటులో ఉంచామని త్వరలోనే ఎన్టీఆర్ వైద్యసేవా పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలియచేసారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ రమేష్ పోతినేని మాట్లాడుతూ మా వైద్య బృందం అసాధారణ నైపుణ్యం, అంకితభావం మరియు సమన్వయంతో నిదిలీవీ వంటి అత్యాధునిక చికిత్సను విజయవంతంగా అందించింది. అత్యాధునిక సాంకేతికత మరియు అధునాతన వైద్య పరికరాల లభ్యత, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండటంతో ఈ విజయం సాధ్యమైంది. వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వంశీకృష్ణ, గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ పి.జె. సందీప్, డాక్టర్ ఎస్. శ్రీధర్ రెడ్డి, డాక్టర్ జహంగీర్ సుల్తాన్, ఎమర్జెన్సీ ఫిజీషియన్స్‌తో వైద్య బృందాన్ని అభినందించారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఉద్యమంలో ఉత్కంఠ

**మార్కాపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



రైతు సమస్యలను పరిష్కరించి యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి రైతు విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీని అడ్డుకునే యత్నం చేస్తూ కట్టడి ప్రయత్నాలు చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించి బారికెట్లను ఏర్పాటు చేసి సబ్ కలెక్టర్ కార్యాలయంలోనికి వెళ్లకుండా చేశారు. దీనితో వైకాపా నాయకులు అధికార పార్టీ తీరుపై నిప్పులు జరిగారు, శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నదాత పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తే అధిష్టానం అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని టిడిపి దుష్ట రాజకీయాన్ని ప్రజలకు తెలిపి వారికి అండగా నిలుస్తామని వైకాపా నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ వినతి పత్రం అందజేశారు,

# ఎరువుల కొరతపై వైకాపా అన్నదాత పోరు

**- ర్యాలీ అనంతరం ఆర్‌డిఓకు వినతిపత్రం అందజే - అన్నదాత పోరులో పాల్గొన్న మాజీ మంత్రి సురేష్, ఒంగోలు ఇంచార్జి చుండూరి,కఠారి, బొట్లా**

**ఒంగోలు, ప్రభాతవార్త**





వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన "అన్నదాత పోరు" కార్యక్రమం ప్రకాశం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఓకు పార్టీ నాయకులు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఇంచార్జి చుండూరి రవి, కఠారి శంకర్, బొట్లా రామారావు తదితరులు పాల్గొని మాట్లాడుతూ సాగు సీజన్ ప్రారంభమైనా యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రూ.200 ఉండే యూరియా బస్తా బ్లాక్ మార్కెట్‌లో రూ.400 నుండి రూ.600లకు విక్రయమవుతోందని, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ మభ్యపెడుతోందని తీవ్రంగా ఆక్షేపించారు. అలాగే టీడీపీ కూటమి ప్రభుత్వం రైతులకు వాగ్ధానాలు తప్ప మరేం ఇవ్వలేదని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పేరుతో ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం చేస్తామని చెప్పి, వాస్తవానికి తొలి ఏడాది మినహాయించి రెండో ఏడాది కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చి, లక్షలాది మంది రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతుల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి బ్లాక్ మార్కెట్లను నియంత్రించాలి ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి ఉచిత పంటలను భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపచేయాలనీ డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా పంటపొలాలు దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2019-24 వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో రైతు భరోసా, ఉచిత పంట భీమా, ఆర్బీకేల ద్వారా ఎరువుల, విత్తనాల పంపిణీతో రైతులకు రక్షణ కల్పించామని గుర్తు చేశారు. రైతన్నకు బాసటగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, రైతులు భారీగా పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందించటమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**ఒంగోలు, ప్రభాతవార్త**





రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులను, ముఖ్యంగా యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రైవేటు డీలర్లు కూడా నిబంధనల మేరకు పని చేస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు. జిల్లాలోని ఎరువుల డీలర్లతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఊపందుకోవడం, ఎరువుల అవసరం, లభ్యత, షాపుల నిర్వహణ తీరు, ఉల్లంఘిస్తే ఎఫ్‌సీఓ-1985 చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై డీలర్లకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియాకు కొరత లేదని ఈ సందర్భంగా కలెక్టర్ పునరుద్ఘాటించారు. అవసరం మేరకు ప్రభుత్వం కేటాయించిన ఇందులో 70శాతాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా, మిగిలిన 30 శాతాన్ని ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు డీలర్లు కూడా రైతులలో ఎలాంటి ఆందోళనకు ఆస్కారం లేకుండా ఎరువులను విక్రయించాలని ఆమె చెప్పారు. షాపులకు ఎరువులు చేరినప్పటి నుంచి వాటిని రైతులకు విక్రయించే వరకు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువుల లభ్యతకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఐఎఫ్‌ఎంఎస్ సైట్‌లో నమోదు చేస్తూ ఉండాలని, ఇదే విషయాన్ని వాటి ధరలతో సహా రైతులకు తెలిసేలా షాపుల ముందు కూడా డిస్‌ప్లే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేలా ఎరువుల షాపులను తనిఖీ చేసేందుకు రెవెన్యూ, పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను కాలానుగుణంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలోనే ముందుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. యూరియా విక్రయాలతో నానో యూరియా విక్రయాలకు ముడి పెట్టవద్దని ఆయన చెప్పారు. రైతులకు ఆందోళన కలిగించే పరిణామమేది డీలర్ల వైపు నుంచి చోటు చేసుకోకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. డీలర్లకు ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తాము తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతులపై కనికరం చూపని కూటమి ప్రభుత్వం..

*- ఎరువుల కొరత వేధిస్తున్న పట్టించుకోని పాలకులు..*
*- వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పై చిత్తశుద్ధి ఎక్కడ..*
*- అన్నదాత పోరు కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు*

**మార్కాపురం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**





కష్టపడుతున్న రైతులపై కూటమి ప్రభుత్వం కనికరం చూపడం లేదని వైసీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు, వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు మంగళవారం వైకాపా రైతు విభాగం ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గడియార స్తంభం సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల వైకాపా ఇన్చార్జీలు మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు కె.పి నాగార్జున రెడ్డి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైకాపా నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల కర్కషంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎరువులు యూరియా అక్రమ తరలింపులు బ్లాక్ మార్కెటింగ్ లపై ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని ఈ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులు విత్తనాలు అందించడం జరిగిందని పంట నష్టపరిహారం కూడా రైతులకు యుద్ధ ప్రాతిపదికన చెల్లించడం జరిగిందని అన్నారు. రైతుల పక్షాన వైకాపా ప్రభుత్వం నిలిచిందని ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయం దండగనే రీతిలో వ్యవహరిస్తూ రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందని, రైతులు కన్నీరు పెట్టుకోవడం రాష్ట్ర ప్రగతికి చేటు అని అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారిని నమ్మబలికి అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా లేరని అన్నారు. గిట్టుబాటు ధరలు లేక పండించిన పంట జీవం కోల్పోయి ఎరువుల కొరతతో రైతాంగం అన్నారు. రైతులకు పంటల భీమా కూడా భారమైందని ప్రభుత్వం రైతు తరఫున బీమా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వెలుగొండప్రాజెక్టు నిర్మాణ విషయంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం పట్టిన ఇలాంటి పనులు చేపట్టలేదని రైతులకు మభ్యపెడుతూ ఆశల గుర్రం ఎక్కిస్తున్నారని అన్నారు, బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న యూరియాను నియంత్రించాలని, కొరత సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులకు అన్ని రకాల సేవలు అందించే రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొని రావాలని, పంటల భీమాను ప్రభుత్వమే భరించాలని, విత్తనాల కొరత లేకుండా చేయాలని, పొగాకు మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ, మండల అధ్యక్షులు సలీం, చెంచు రెడ్డి, రాష్ట్ర నాయకులు షంషీర్ అలిబెగ్, వెన్న హనుమారెడ్డి, సిహెచ్ బాల మురళీకృష్ణ, బట్టగిరి తిరుపతిరెడ్డి, ఎన్ వెంకటరెడ్డిలతోపాటు మార్కాపురం గిద్దలూరు ఎర్రగొండపాలెం నియోజకవర్గాల ఎంపీపీలు, జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం

**పామూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పామూరు మండలంలో అన్ని గ్రామాలనందు రైతు సేవ కేంద్రాలలో పొగాకు సాగు నిషేధంపై రైతులకు అవగాహన కల్పిం చారు. మండల అభివృద్ధి అధికారి సారథ్యంలో మూడు టీమ్‌లుగా ఏర్పడి ఆయా గ్రామాల్లో రైతు సేవ కేంద్రాలలో యూరియా, రసాయనిక ఎరువుల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు, నల్లబర్లీ పొగాకు సాగు నిషేధిం చాలని మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ అన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బ్రహ్మయ్య, మండల రెవెన్యూ అధికారి రామచంద్రుని వాసుదేవరావు అధికారులు పాల్గొన్నారు.




## అక్రమ విద్యుత్ వాడకంపై విజిలెన్స్ అధికారులు దాడులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు ఒంగోలు డి3 సెక్షన్ పరిధిలో 45 బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేశారు. వీటికి 4 లక్షల 21 వేలు అపరాధ రుసుము వేసినట్లు ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు తెలిపారు.18 మంది అధికారులు,72మంది సిబ్బంది, 45 బృందాలుగా ఏర్పడి డి3 సెక్షన్‌లో విద్యుత్ సర్వీసులు తనిఖీ చేశారు. మీటరు ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 1 రికీ 30,000, అనుమతి కన్నా అధిక కేటగిరీలో విద్యుత్ వాడుకుంటున్న 13 మందికి 38000, అనుమతించిన లోడ్ కంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 59 మందికి రూ 3 లక్షల 55 వేలుగా మొత్తం 4 లక్షల 21 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను 9440812358, 9440812359 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగాగాని వాట్సాప్ ద్వారాగాని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. హైమావతి, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఎపిటిఎస్ బి.టి.నాయక్,ఎస్ ఐ ఎడ్వర్డ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కెవిపి రంగారావు, టి. శ్రీకాంత్, ఆర్.మోహన్‌రావు,కే. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్ .శివప్రసాద్, కే కోటయ్య, జేఈ ప్రసాద్, ఎల్ఐ రామాంజనేయులు,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**పొన్నలూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పొన్నలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మండల తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో సుజాత మంగళవారం తనిఖీచేశారు. ఆస్పత్రిలోని విభిధరాములను, వార్డును పరిశీలించారు. ఫీవర్ సర్వే, వెక్టార్ కంట్రోల్ ఆఫ్,టీబీ ముక్తభియాన్ సర్వే,డ్రైడేడే కార్యక్రమం ,పీఎంఎస్ఎంఎ కార్యక్రమాల వివరాలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించామన్నారు.ఆస్పత్రిలో వసతులను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# దొనకొండ ప్రజలందరికి ముఖ్య విన్నపము

**దొనకొండ,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త**

దొనకొండలో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నది. ఇంటిపరిసరాలయందు ప్రతి ఒక్కరు టైర్లు, కొబ్బరిబొండాలు వాడవని. మురికి గుంటలు, మురికి నీరు, చెత్త చెదారం. పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రముగా ఉంచుకోండి. త్వరగా వైద్యసహాయం పొందగలరు .

# రైతులకు యూరియా లభ్యత,వాడకం అవగాహన



**దొనకొండ,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త**

దొనకొండ 1 రైతు సేవ కేంద్రంలో దొనకొండ మండల రైతులకు యూరియా లభ్యత మరియు వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగినది. అలాగే నానో యూరియా యొక్క ఉపయోగాలు గురించి వివరించడం జరిగినది. రైతులు ఎవరు యూరియా అందడం లేదని ఆందోళన చెందడం అవసరం లేదని తెలపడం జరిగినది. రైతు సేవ కేంద్రాలలో యూరియా ఇండెంట్స్ ను పెట్టడం జరిగినది అని తెలిపినారు. తహసీల్దార్ గారు మాట్లాడుతూ ఎవరైనా యూరియా కృత్రిమ కొరత ఉన్నట్లు సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని మరియు యూరియా అధిక ధరలకు అమ్మితే మండల వ్యవసాయ అధికారి వారికి ఫిర్యాదు ఇవ్వవలసినదిగా తెలుపడమైనది .

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**దొనకొండ,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త**

దొనకొండ మండలంలోని పెద్దన్నపాలెం ,గంగదేవిపల్లి రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ1. పంట వేసిన రైతులందరు ఖచ్చితంగా పంట నమోదు మీ గ్రామ వ్యవసాయ సహాయకులని కలిసి చేయించుకోవాలని ,పంట నమోదుకు సెప్టెంబర్ నెల ఆఖరు వరకు ఉంటది అని తెలిపినారు.2. అలాగే పొగాకు వేసే రైతులు నల్ల బరిలీ పొగాకు సాగు చేయకూడదని, తెల్ల బరిలీ పొగాకు మీకు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం వేసుకోవాలని లేదంటె పొగాకు పంటకు బదులు వేరే ఇతర పంటలను వేసుకోవాలని రైతులకు తెలిపినారు.3.అలాగే యూరియాను అధిక మోతాదులో వాడకూడదని,నానో యూరియా ను వాడుకోవచ్చని తెలిపినారు. యూరియా అధిక ధరలకు అమ్మితే వెంటనే మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేస్తే అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.

# నిరుద్యోగ భృతిపై త్వరలో ప్రకటన ?

**దొనకొండ,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త**

అనంతపురం వేదికగా ఖసూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభఖ పేరుతో సెప్టెంబర్ 10న టీడీపీ భారీ సభ నిర్వహించనుంది. ఈ సభా వేదికగా నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.3,000 భృతి ఇవ్వనున్నట్లు టీడీపీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సభలో దీనిపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి








**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

అధిక రసాయనిక ఎరువుల వడకం, వాటి దుష్ప్రభావాలపై మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో రైతులకు మంగళవారం అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు అయిన మండల పరిషత్ డవలప్‌మెంట్ అధికారి మంచికంటి రంగ సుబ్బరాయుడు, తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, వ్యవసాయాధికారి వనమా రవికుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి, రైతు సేవ కేంద్ర సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకుంటూ వీలైనంత వరకు రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులతో భర్తీ చేయాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడకం వలన పంటలలో చీడ పీడల ఉధృతి పెరిగి, దిగుబడులు తగ్గి రైతులు నష్టపోతున్నారన్నారు. సాధారణ యూరియాకి బదులుగా నానో యూరియా వాడుకున్నట్లయితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఎరువులు సరిపడా అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు కంగారు పడి ముందస్తుగా ఎరువులను కొనుగోలు చేయవద్దు అని సూచించారు. అలాగే ఈ సంవత్సరం నల్లబర్లీ పొగాకు ఎట్టి పరిస్థితులలో కూడా సాగు చేయకూడదు అని తెలియజేశారు. ప్రైవేటు కంపెనీల నుండి ఖచ్చితమైన అగ్రిమెంట్ ఉంటేనే రైతులు తెల్లబర్లీ పొగాకు సాగు చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఈ విషయాలను రైతులు తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ గ్రామ స్థాయి సమావేశాలలో పలు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఏటీఎం ప్రారంభోత్సవానికి పరిశీలన



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల ప్రాంగణం లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కెనరా బ్యాంకు ఏటీఎంసేవలు ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం కెనరా బ్యాంక్ ఏజీఎం రవి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటీఎంలో మిషన్,ఎలక్ట్రిషన్, సీసీ కెమురాల ఏర్పాటు వంటి పనులు పూర్తయ్యాయని ఇంటర్నెట్ సేవలు పూర్తి కాగానే రెండు, మూడు రోజులలో ఏటీఎం సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. ఇక్కడ నగదు తీసుకోవడంతో పాటు బదిలీ చేసుకొనే అవకాశం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు కెనరా బ్యాంకు ఏటీఎం సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, ఉపాధ్యాయులు వెంకట రామయ్య, తిరుపతయ్య, కళాశాల ఇంజనీర్ నిమ్మల శ్రీనివాసులు, స్కూల్ చైర్మన్ మస్తాన్‌రెడ్డి, షేక్ అహ్మద్, ఇరగని మాధవరావు, కదిరిప్రసాద్, కాశీం భాష, నరేష్, కన్నయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బత్తులకు గట్టుపల్లి అభినందనలు



**అద్దంకి , సెప్టెంబరు 9,ప్రభాతవార్త**

అద్దంకి న్యాయస్థానాల ఎజిపిగా నియమితులైన బత్తుల రామకోటయ్యను వారి స్వగృహంలో అద్దంకి పట్టణ టిడిపి నాయకులు గట్టుపల్లి రామారావు కలిసి శాలువాతోసత్కరించి, మోమెంటోను అందజేసి అభినందనలు తెలియజేశారు.

# విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కార అవార్డుకు ఎంపికైన

## చెన్నుపల్లి శ్రీనివాసాచారి



**అద్దంకి , సెప్టెంబరు 9 ప్రభాతవార్త**

శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళాపరిషత్, జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలోఈ నెం 17విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి, విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘానికి, విద్య వైద్యానికి ఎవరు ఇబ్బంది పడకూడదని, అనే నినాదంతో పనిచేస్తూ గత మూడు సంవత్సరంల నుండి ఇప్పటివరకు 40లక్షల వరకు దాతల సహకారంతో అవసరమైన బాధితులకు అందచేశారు. విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో శ్రీనివాసచారి చేస్తున్న సేవలును గుర్తించి, చెన్నుపల్లి శ్రీనివాసా చారికి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కార అవార్డుకు ఎంపిక చేయడం జరిగినదని,కార్యనిర్వహణ కమిటీ గౌరవఅధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్‌చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల14తేది ఆదివారం ఉదయం10 గంటలకు శ్రీరాజ్యలక్ష్మి మ్మ కన్వెన్షన్ హాల్‌లో ముఖ్యఅతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు చైర్మన్‌పోలోజు రాజ్‌కుమార్‌చార్యులు(9494400158) తెలిపారు.

# చిన్నికి అభినందనలు



**అద్దంకి , సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియిమితులైన చిన్ని శ్రీనివాసరావును అద్దంకి హోల్ సేల్ ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులుగార్లపాటి హనుమంతరావు, ఆర్ఇఎక్స్, అద్దంకి, మేదరమెట్ల,కె ఎస్ ఆర్ జ్యూవెల్లెర్స్ ట్రెజరర్ ఎపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ,అరవపల్లి బ్రహ్మానందం,అరవపల్లి గిరిబాబులు శాలువాతో సత్కరించి, బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# యూరియా అధికంగా వాడొద్దు - ఎడిఎ




**అద్దంకి , సెప్టెంబరు 9 ప్రభాతవార్త**

యూరియా అధిక వాడకం అనర్థదాయకమని సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము అన్నారు.బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ యూరియా విచ్చలవిడిగా వాడకం వలన పంటలు పురుగు, తెగుళ్ల బారిన పడతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా వినియోగించాలని, నానో యూరియా 500 ఎం.ఎల్ బాటిల్ ధర 225 రూపాయలు ఉంటుంది అని ఇది ఒక బస్తా యూరియాతో సమానమని తెలిపారు. నానో యూరియా వినియోగం వలన పంట ఏపుగా పెరుగుతుంది అని, నీటి కాలుష్యం జరగదని తెలిపారు.మండలంలో యూరియా 50 టన్నులు అందుబాటులో ఉన్నాయని, మరో రెండు రోజులలో 100 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి వస్తున్నట్లు తెలిపారు.ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని,దినేష్,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు,ఆత్మ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఒకి అభినందనలు



**అద్దంకి , సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

అద్దంకి మండల పరిషత్ అధికారి బి.సింగయ్య డ్వామా ఎపిడిగా బదిలీపై వెళుతున్న నేపధ్యంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను దుశ్శాలువాతో సత్కరించి, బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభినందించిన వారిలో కుంకుబాబు సర్పంచ్ గాలం శ్రీను, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా, బ్రహ్మనందం, జ్యోతి రామారావు తదితరులు వున్నారు.

# మండల టిడిపి కార్యవర్గ ఎన్నిక

**- అధ్యక్షులుగా రావూరి, ప్రధాన కార్యదర్శిగా రవి**





**జె.పంగులూరు , సెప్టెంబరు 9,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా మంగళవారం ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన తెదేపా నేతల సమావేశంలో జె.పంగులూరు మండల కార్య వర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా రావూరి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా అత్తింటి రవి,ఉపాధ్యక్షులుగా ఇరిగల అచ్చిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సురేష్ బాచిన, సుజాత రావిపాటి, తన్నీరు శ్రీనివాసరావులు ,కార్యదర్శులుగా అచ్చిరాజు తోకచిచ్చు, సుజాత కొత్తపల్లి, వాలేరు మేరమ్మ, కోశాధికారిగా హరికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎంపికైన నేతలు మాట్లాడుతూ పార్టీకి, ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం, పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు అలాగే తమ నియామకానికి సహకరించిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు , మండలంలోని గ్రామాల నేతలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# బత్తాయి తోటల పునరుద్ధరణపై రైతులకు శిక్షణ



**కురిచేడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మంగళవారం కురిచేడు మండలంలోని దేకనకొండ గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో బత్తాయి తోటలు పునరుద్ధరణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో వక్తగా కేవీకే స్పెషలిస్టు టి.వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్ రావడం జరిగింది. ఇన్‌ఛార్జ్ ఉద్యాన అధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ దేకనకొండ గ్రామంలో బత్తాయి తోటలు ఎక్కువ ఉండడం వలన ఈ గ్రామంలో ఈ శిక్షణ కార్యక్రమం పెట్టడం జరిగిందని, అలాగే ఉద్యానశాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. రైతులంతా రాయితీలను వినియోగించుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాంలో భాగంగా రైతులు అవసరానికి మించి ఎక్కువ యూరియా వాడడం వలన నేలలో నిస్సారమైపోయి నువ్వు తెగుళ్ల ఎక్కువగా వచ్చి దిగుబడి తగ్గడంతో పాటు రైతు ఖర్చు పెరుగుతుందని తెలిపారు. సంప్రదాయ యూరియా ఎరువు బస్తా బదులు నానో యూరియా వాడాలని తెలియజేశారు. నానా ఏరియా, జీవన ఎరువులు వాడడం వలన కలుగు ప్రయోజనాలను రైతులకు వివరించారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏదైనా పండ్లతోట సాగు చేయాలనుకునే రైతులు మొట్టమొదటిగా నీరు, మట్టి పరీక్షలు ఖచ్చితంగా చేయించుకోవాలని వాటిలో వచ్చే ఫలితాలను బట్టి పంటలను ఎంచుకోవాలని సూచించారు. బత్తాయి మొక్కల ఎంపికలో తీసుకోవాల్సిన మెలుకువలు తెలియజేశారు. డ్రిప్ పద్ధతిలో నీరు అందజేయాలని తెలిపారు. తోటల పునరుద్ధరణలో భాగంగా ముందుగా ఎండు కొమ్మలు అవసరం లేని కొమ్మలు కత్తిరించి, కత్తిరించిన కొమ్మ చివర్లో తెగులు సోకకుండా బోర్డో పేస్టు పూయాలి అని తెలిపారు. చెట్టును గొడుగు ఆకారంలో చేయడం ద్వారా గాలి సూర్యరశ్మి సోకి చీడపీడలు ఆశించడం తగ్గుతుందన్నారు. ముదురు తోటల్లో పెరుగుదల ఉండాలంటే పచ్చిరొట్ట ఎరువుల వేసి పూత దశకు వచ్చిన సమయంలో కలియదున్నాలన్నారు. పురుగులు, తెగుళ్ల సస్యరక్షణను వివరించారు. గ్రామంలోని బత్తాయి తోటలను పరిశీలించి తోటల్లో ప్రస్తుతం ఉన్న తెగుళ్ల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు అనురాధ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పర్చూరు నియోజకవర్గానికి మరో రెండు రాష్ట్ర పదవులు

**- ఏపీఆర్టీసీ, నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరక్టర్లుగా నియామకం**

**- ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు**





**మార్టూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పర్చూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు రాష్ట్ర కార్పొరేషన్లలో రెండు డైరక్టర్ నామినేటెడ్ పోస్టులు వరించాయి. ఏపీ రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్‌గా పర్చూరు మండలానికి చెందిన కారుమంచి వెంకట కృష్ణారావు, నూర్‌భాషా దూదేకుల కార్పొరేషన్ డైరక్టర్‌గా కారంచేడు మండలానికి చెందిన షేక్‌హుస్సేన్ నియమితు లయ్యారు.రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్‌గా నియమితులైన ఇద్దరు నేతలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. డైరక్టర్‌గా సిఫార్సు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

## న్యాయమూర్తిగా వి.లీలా శ్యాం సుందరి

**- 13న జరగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**



**సింగరాయకొండ,సెప్టెంబర్9,ప్రభాతవార్త**

సింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా వి. లీలా శ్యాంసుందరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సింగరాయకొండ బార్ అసోసియేషన్ సభ్యులు ఆమెకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఇకపై కోర్టు రెగ్యులర్‌గా నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ నెల 13న రెండవ శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సింగరాయకొండ కోర్టు ప్రాంగణంలో జరిగే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరగా పరిష్కారం కావడంతో పాటు సమయం,ఖర్చు రెండూ ఆదా అవుతాయని వివరించారు. సివిల్,క్రిమినల్, వ్యాజ్యేతర కేసులు,పెండింగ్ వివాదాలను కోర్టు తీర్పు లేకుండానే పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. కేసులు దీర్ఘకాలం కొనసాగకుండా త్వరగా ముగించుకునేందుకు ఇది మంచి వేదిక అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు, కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు,న్యాయవాదులు పంతగాని వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు, రాఘవేంద్ర, రియాజ్ పఠాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మపోషకాల లోపాలను గుర్తించండి




**బల్లికురవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పత్తి పంటలో సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొనిదెన, కే.రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత బెట్ట, పరిస్థితుల వల్ల పత్తి పంటలో సూక్ష్మపోషకాలు లోపాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా పత్తి పంటలో జింక్, బోరాన్, మెగ్నీషియం, ఇనుము వంటి సూక్ష్మపోషకాలు అవసరం. వీటి లోపం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తాయి. లోపాలను నివారించడానికి సేంద్రియ ఎరువులు వాడాలి. పంట మార్పిడి చేయాలి, అవసరమైతే నేల పరిక్ష చేయించి సూక్ష్మపోషక ఎరువులు వాడాలని రైతులకు వివరించారు.

**సూక్ష్మపోషకాలు, వాటి లోప లక్షణాలు :**

**జింక్ :**

జింక్ లోపించినప్పుడు ఆకుల ఈనెలు పచ్చగా ఉండి, మిగతా భాగం పసుపు రంగులోకి మారుతుంది.

**నివారణ చర్యలు :**

జింక్ లోపం లేకుండా ఉండేందుకు ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలి. పైరుపై జింక్ లోపం కనిపించగానే లీటర్ నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడు సార్లు పిచికారి చేయాలి.

**మెగ్నీషియం :**

మెగ్నీషియం లోపం వల్ల ఆకుల ముదురు భాగం అంచుల నుంచి పసుపు రంగులోకి మారుతుంది. అయితే ఈ నెలు మాత్రం ఆకుపచ్చగా ఉంటాయి.

**నివారణ చర్యలు :**

మెగ్నీషియం సల్ఫేట్ ఎకరాకు 1 కేజీ చొప్పున పిచికారి చేయాలి.

**బోరాన్ :**

బోరాన్ లోపం వల్ల కూడా ఆకులకు పసుపు రంగు రావచ్చు.

**నివారణ చర్యలు :**

బోరాన్ లోపించకుండా ఉండేందుకు ఎకరాకు నాలుగు కిలోల బోరాక్స్ను దుక్కిలో వేయాలి. బోరాన్ లోపం మొక్కలపై కనిపిస్తే పైరు విత్తిన 60, 90 రోజుల తర్వాత లీటరు నీటికి 1.5 గ్రాముల బోరాక్స్ వారం వ్యవధిలో రెండు నుంచి మూడు సార్లు పిచికారి చేయాలి.

**ఇనుము :**

ఇనుము లోపం కూడా ఆకుల ఈనెలు పసుపు రంగులోకి మారడానికి కారణం అవుతుంది.

**నివారణ :**

ఈ లోపాన్ని నివారించాలంటే 2.5 గ్రాములు ఫెర్రస్ సల్ఫేట్, 1 గ్రాము నిమ్మ ఉప్పు ఒక లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని 15 రోజుల వ్యవధిలో 2 సార్లు చెట్టు మొత్తం తడిచేలా పిచికారి చేయాలి.

**సూక్ష్మపోషకాల లోపాల నివారణ :**

సేంద్రియ ఎరువుల వాడకంః

రసాయన ఎరువులకు బదులుగా సేంద్రి ఎరువులు, వేపపిండి, వంటివి వాడడం వల్ల నేల సారం పెరిగి, సూక్ష్మ పోషకాలు అందుతాయి.

**పంట మార్పిడి :**

ఒకే పొలంలో ఎక్కువ సంవత్సరాలు పత్తిని పండించడం వల్ల జింక్, బోరాన్, మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాల లోపం కలుగుతుంది. కాబట్టి పంట మార్పిడి చేయడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌలాలి, నాగయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాము..

# నానో ఎరువులను అలవాటు చేసుకుందాం

**- వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్**







**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువుల వాడకం పంటల సారాన్ని తగ్గించడమే కాకుండా భూమి పదునునుదెబ్బతీస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు రైతులు ఇప్పుడు నానో ఎరువుల వైపు అడుగులు వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. దశాబ్దాల తరబడి రైతులు రసాయనిక ఎరువులపై ఆధారపడి పంటల తిగుబడులు పెంచుతున్నారు. అధిక వాడకంతో భూమి ఆరోగ్యం క్షీణించడం, నీటి వనరులు కలుషితమవడం, పంటల నాణ్యత తగ్గిపోవడం వంటి అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా భవిష్యత్ తరాలకు భూమి సారాన్ని కాపాడడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన నానో ఎరువులు రైతులకు ఒక కొత్త దిశ చూపుతున్నాయి. సాధారణ ఎరువులతో పోలిస్తే నానో ఎరువులు తక్కువ మోతాదులో ఎక్కువ ఫలితాన్ని ఇస్తాయి. పంటల వేర్లకు, ఆకులకు సులభంగా అందేలా చేస్తాయి. పైగా పంట దిగుబడులు పెరగడమే కాకుండా పర్యావరణాన్ని కూడా మేలు జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్న ఈ కాలంలో రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో ఎరువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలి. ఇది భూమిని, పంటలను పర్యావరణాన్ని కాపాడడమే కాకుండా రైతు జీవితానికి కొత్త ఆశలు అందిస్తుంది.

**జీవన ఎరువులను వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం :**

వ్యవసాయ భూములను సారావంతంగా ఉంచుకోవడం, పంటల నాణ్యతను పెంచుకోవడం, పర్యావరణాన్ని రక్షించుకోవడం రైతుల ప్రధాన లక్ష్యమై ఉండాలి. ఈ దిశగా రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువుల వినియోగం ఒక శ్రేయో మార్గమని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు, జీవామృతం, ఘన జీవ ఎరువులు, ధృవజీవ ఎరువులు వంటివి పంటలకు సమతుల ఆహారాన్ని అందించడమే కాకుండా భూమి సారాన్ని సహజ రీతిలో పెంచుతాయి. ఇవి పంటలకు దీర్ఘకాలిక ఫలితాలు ఇస్తాయి. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి జీవన ఎరువులను వాడి పర్యావరణాన్ని కాపాడడమే కాక నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పెద్దదోర్నాల మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ వివరించారు.

# తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన వైసీపీ నేతలు

**కనిగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనిగిరి మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏరువారిపల్లి మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కనిగిరి అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కేతు బ్రహ్మారెడ్డి, మురళి యాదవ్, నాని కలిసి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలు, స్థానిక రాజకీయాలపై వైఎస్ జగన్‌తో చర్చలు జరిపినట్లు తెలిసింది. ప్రాంతీయ సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారని, జగన్ నేతృత్వంలోనే ప్రజలకు శాశ్వత అభివృద్ధి సాధ్యమని వైసీపీ నాయకులు నమ్మకం వ్యక్తం చేశారు.

## ఛలో ఒంగోలు అన్నదాత పోరుకు తరలి వెళ్లిన మండల వైసీపీ నేతలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 9న ఒంగోలులో జరిగే అన్నదాత పోరు కార్యక్రమానికి సంతనూతలపాడు మండలం నుండి వైసీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు, రైతులు తరలివెళ్లారు. జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపు మేరకు, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున నాయకత్వంలో వీరు ఒంగోలు తరలివెళ్లారు. సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, నియోజకవర్గ వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు అబ్బూరి శంకరరావు,సంతనూతలపాడు మండల రైతు విభాగం అధ్యక్షులు మాదాల వెంకటరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలం నుండి పలువురు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందరెడ్డి, మండల వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.సీతమ్మ, గుడిపాడు ఎంపీటీసీ టి.సుజాత, శేషిరెడ్డి, ఎండ్లూరు ఎంపీటీసీ కే.వెంకటేశ్వరరావు, రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి గొడుగు కాలేశా, వైసీపీ నాయకులు దమ్మాల శ్రీనివాసరావు, పెరుగు కృష్ణ,మండవ వెంకట నారాయణ, మారెళ్ళ రామారావు, గుంజి ఏడుకొండలు, బి.నాగేశ్వరరావు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అవుట్ రీచ్, నల్లబర్లీ పొగాకు సాగు నిషేధంపై రైతులకు అవగాహన



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని ఎండ్లూరు, మైనంపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ యూరియా అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌బాబు రైతులతో మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవన ఎరువులను, పచ్చిరొట్ట పైర్లు వాడినట్లయితే భూమి,నీటి కాలుష్యం, మానవ ఆరోగ్యంపై దుష్ప్రభావాలు తగ్గించగలమని తెలిపారు. అదే విధంగా భూసార పరీక్ష ఫలితాల సిఫార్సు ఆధారంగా ఎరువులు వాడినట్లయితే పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, భూమి, నీటి కాలుష్యాలను నియంత్రించగలమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వ్యవసాయాధికారిణి పి.పావని రైతులతో మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్లో సాగు చేయబోయే పంటలకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలలో కూడా ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రాబోయే రబీ సీజన్లో నల్లబర్లీ పొగాకు నారు పెంచినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. మంగళవారం నాడు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు యూరియా అవుట్ రీచ్, నల్లబర్లీ పొగాకు సాగు నిషేధంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పుల్లయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కేవీ సుబ్బారెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు మైన, హరికృష్ణ, గ్రామాల రెవెన్యూ అధికారులు ఆదిరెడ్డి, మధు, పంచాయతీ కార్యదర్శులు ఆవులయ్య, రవికుమార్, మహిళా పోలీసు మౌనిక, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతో గుర్తింపు యంఇవోకు ఘన సన్మానం



**యర్రగొండపాలెం,మార్చి 9,ప్రభాతవార్త**
స్ధానిక యంఇవో కార్యాలయంలో ఎ.నాగయ్య ఆధ్యక్షతన సోమవారం ఉత్తమ ఎంఇవోగా అవార్డు అందుకున్న పి.ఆంజనేయులుకు చైతన్యజ్యోతి ఫ్రైండ్స్ సరి క్ల్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఉత్తమ సేవలు అందించిన వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. చైత్యన జ్యోతి ఫ్రైడ్స్ సర్కిల్ ఘనంగా దుశ్శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విట్టా కోటేశ్వర్లు,టీ.వీరాచారి, పబ్బిశెట్టి రవి,గ్రంధిశిలకృష్ణ,మల్లిపెద్ది రవీంద్రబాబు,బాబుల్ నాయక్,మల్లికార్జున, షేక్.మహబుబ్‌బాష, పఠాన్ ఇమ్రాన్,జ్యోతి ప్రసాదరావు,,సిఆర్‌పి కోటి పాల్గొన్నారు.

## యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం,మార్చి 9,ప్రభాతవార్త**
మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి కే.నీరజ యూరియా ఆవుట్ రీచ్ ప్రోగ్రాం పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కలెక్టర్ వారి ఆదేశమేరకు యర్రగొండపాలెం మండంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించాలని ఆమె అన్నారు.బుదవారం మండల అధికారులు మరియు రైతుల సమక్షంలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గురిజేపల్లి వైసీపీ కార్యకర్తను పరామర్శించిన కరణం వెంకటేష్

**సంతమాగులూరు సెప్టెంబరు 9 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ రాణి రాజు కుమారుడు భార్గవ్ రామ్ నీచీరాల వైసీపీ ఇన్ చార్జి స్థానిక నాయకులతో కలసి గురిజేపల్లిలోని రాణిరాజు ఇంటికి వెళ్లి కరణం వెంకటేష్ బాబు పరామర్శించారు. ఆయన వెంట మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు చెన్నారెడ్డి చిరంజీవి చిన్న రంగయ్య నాగరాజు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# అన్నదాత పోరు కార్యక్రమంలో తోపులాట

### - చొక్కా చిరిగిన వైసీపీ నేత సుబ్బారావును పరామర్శించిన మాజీ మంత్రి మేరుగ



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం రైతు విభాగం అధ్యక్షుడు తగిరస సుబ్బారావు ఒంగోలులో జరిగిన అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓని కలిసి వినతిపత్రం ఇవ్వబోయే క్రమంలో జరిగిన తోపులాటలో సుబ్బారావు చొక్కా చిరిగిన విషయం సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త, డాక్టర్ మేరుగ నాగార్జున బాపట్ల జిల్లా పర్యటనను ముగించుకుని మద్దిరాలలోని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కరణం మధు,ప్రకాశం జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు పోలినేని కోటేశ్వరరావు, మండల రైతు విభాగం ఉపాధ్యక్షులు నల్లూరి సుబ్బారావు, నాగులుప్పలపాడు జనరల్ సెక్రటరీ జెట్టి శ్రీనివాసరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు ఇమ్మిశెట్టి బాలకృష్ణ, పోలినేని వెంకటరావు తదితరులు ఉన్నారు.

# ఔట్రీచ్ ఫోగ్రాం



**ముండ్లమూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
మండలంలోని పోలవరం,శంకరాపురం, నూజిళ్లపల్లినాయుడుపాలెం, మారెళ్ల, పసుపుగల్లు, పులిపాడు గ్రామాలలో మండల స్థాయి అధికారులు తహసీల్దార్, ఎంపీడీఓ మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో యూరియా ఔట్రిచ్ ఫోగ్రాం పొగాకు వాడకం తగ్గించుటపై రైతులందరికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, నానో ఎరువులను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా పంటకు అవసరమైన యూరియా మోతాదులో సగభాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలని, భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని అదే విధంగా ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను వాడుకోవాలని చెప్పారు.శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు సూచనలను తప్పక పాటిస్తూ ఎరువులకు పెట్టే ఖర్చును తగ్గించుకుని నికర ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. జీవన ఎరువులు వాడుకొని పర్యావరణ రక్షించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని మండల స్థాయి అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లక్ష్మీ నారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్, మండల వ్యవసాయ అధికారి తిరుమలరావు, అన్ని సచివాలయాల సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ అన్నదాత పోరు కాదు.. దగా పోరు..

### - వైసీపీ తీరుపై ధ్వజమెత్తిన దర్శి టీడీపీ నాయకులు



**దర్శి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
దర్శి టీడీపీ నాయకులు మంగళవారం సాయంత్రం దర్శిలోని దర్శి టీడీపీ ఇన్‌చార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్డీఓ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు చేపట్టిన కార్యక్రమం వైసీపీ అన్నదాత పోరు కాదు, దగా పోరు, నాడు రైతులను మోసగించి నేడు నీతులా వైసీపీ తీరుపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 80వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని అన్నారు. రైతులకు కావాల్సినంత యూరియా సకాలంలో అందిస్తోంది. ప్రభుత్వం యూరియా అందడం లేదంటూ వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తుంది అన్నారు. ఏ పొలంలో చూసిన పంట పచ్చగా కళకళలాడుతుంది. రైతులు యూరియా తెచ్చుకుని చల్లుకుంటున్నారు. దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇప్పటికి నియోజకవర్గంలోని వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పీఏసీఎస్ చైర్మన్ కలవకొలను చంద్రశేఖర్‌బాబు, దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, తూర్పు వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్ దామా కృష్ణ, దర్శి - 2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కామిరెడ్డి వెలుగొండారెడ్డి, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి ప్రధమ వర్ధంతి




**దర్శి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
ఉన్నత స్థాయి కుటుంబంలో పుట్టిన జీవితాంతం పేద, కార్మిక వర్గాల కోసం సమసమాజ స్థాపన కోసం సీతారామ్ ఏచూరి జీవిత కాలం పోరాడారని సీపీఎం జిల్లా కమిటీ నాయకులు తాండవ రంగారావు అన్నారు. సీతారామ్ ఏచూరి ప్రధమ వర్ధంతి సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సభలో రంగారావు మాట్లాడుతూ 1970 నుంచి విద్యార్థి సంఘ నాయకుడిగా ఉంటూ ఎమర్జెన్సీ తర్వాత జేఎన్‌యుకి ఛాన్సలర్‌గా ఉన్న ఇందిరాగాంధీని రాజీనామా చేయించిన ఘనత సీతారాం ఏచూరిది అన్నారు. సీపీఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ వ్యాసరచన పోటీల్లో ఫస్ట్ ర్యాంకు సాధించి అమెరికా అధ్యక్షుడు తోనే బ్రేక్ ఫాస్ట్ తీసుకున్న ఘనత సీతారాం ఏచూరి, జేఎన్‌యు విద్యా సంఘం నాయకుడిగా సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఒక 11 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా తన యొక్క పదవులను పేద ప్రజల కోసం ఉపయోగించినటువంటి సీతారామ్ ఏచూరి గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే భాషా, సీహెచ్ ఆదినారాయణ, రంగమ్మ, పద్మ, లక్ష్మి, రాజు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ధనిరెడ్డి,వెంకటరెడ్డి,రామకృష్ణారెడ్డి,కేవీకే నాయకులు రామ్మోహన్,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన జన సైనికుడు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది - బాలినేని ప్రణీత్



**సంతమాగులూరు,సెప్టెంబరు 9 ,ప్రభాతవార్త**
జనసేన పార్టీలో క్రింది స్థాయి కార్యకర్తలను కూడా పార్టీ గుండెల్లో పెట్టుకుని ఆదుకుంటుందని జనసేన నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి పేర్కొన్నారు. సంతమాగులూరు మండలంలోని పాత మాగులూరు గ్రామం జనసేన క్రియాశీలక కార్యకర్త మాడ గోపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అందుకు గాను అతని కుటుంబానికి జనసేన పార్టీ నుండి 5 లక్షల రూపాయలు చెక్కు ని జిల్లా నాయకుల సమక్షంలో క్రియాశీలక వాలంటీరు అడపాల సాయి ద్వారా, బాదితుల కుటుంబానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ రాష్ట్ర మాల కార్పొరేషన్, చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ జిల్లా నాయకులు మలగా రమేష్, కందుకూరి బాబు బెల్లంకొండ సాయి బాబా మరియు మంగళగిరి సెంట్రల్ ఆఫీస్ ప్రతినిధులు, నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ గారు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఉత్తరం ద్వారా, పంపిన సందేశాన్ని జిల్లా జనసేన కార్యదర్శి చల్లా వెంకటకృష్ణారావు చదివి వినిపించారు.

## ధనుంజయరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి



**కనిగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
హైదరాబాద్‌లో మంగళవారం అక్రమ కేసులో అరెస్టు అయిన అనంతరం బెయిల్‌పై విడుదలైన సీనియర్ ఐఏఎస్ అధికారి, ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డిని ఆయన నివాసంలో రాష్ట్ర ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన ధనుంజయరెడ్డికి తన మద్దతు వ్యక్తం చేస్తూ తప్పుడు ఆరోపణలతో కేసులుపెట్టడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ప్రజాసేవకుల పై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఏకమవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## దర్శి కోర్టులో పరిధిలో పారా లీడల్ వాలంటీర్‌గా కపురం శ్రీనివాసరెడ్డి నియామకం



**దర్శి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలోని ఎంపిక కాబడిన 35 మంది పారా లీడల్ వాలంటీర్లకు సోమవారం సాయంత్రం వరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ శిక్షణా తరగతులు నిర్వహించి, పారావాలంటీర్ల విధి విధానాల గురించి తెలియజేశారు. ఈ శిక్షణా శిబిరంలో జడ్జి ఇబ్రహీం షరీఫ్‌తో కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఐఆర్సీఎస్‌కు ఈసీ మెంబర్‌గా ప్రకాశం జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రధాన కార్యదర్శిగా అనేక కార్యక్రమాలను నిస్వార్థంగా ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా నిరుపేదలకు సేవ చేస్తున్నామని కపురం శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## పెద్దబొమ్మలాపురం, బోడేనాయక్ తండాలో పొలం పిలుస్తుంది

**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం, బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన మిరప, బొప్పాయి పంటలను సందర్శించి రైతులకు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, నానోయూరియా ఉపయోగం, జీవన ఎరువులు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన పంట సాగు పెట్టుబడి తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే నల్ల పొగాకు పంట రైతులు ఎవ్వరు సాగు చేయరాదని, పొగాకు పంటకు ప్రభుత్వం కొనుగోలు చేయదని కావున రైతులు పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన అలసంద, మొక్కజొన్న, మినుము పంటలు సాగు చేయాలని తెలియజేయడం జరిగింది. మండలంలోని 10 రైతు సేవా కేంద్రాలలో రైతులకు యూరియా అవుట్ రీచ్‌పై, నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దు అని రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని అన్ని గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఏఈఓ చైతన్య కుమార్ రైతులు పాల్గొన్నారు.



# యూరియా కొరత లేదు.. వైసీపీ అబద్ధాలకు రైతులు బలికావద్దు

**కనిగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**
రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. మంగళవారం కనిగిరి అమరావతి మైదానంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ సామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు రమాదేవి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఎక్కడా యూరియా కొరత లేదు. రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది. వైసీపీ చేస్తుంది ఫేక్ ప్రచారం మాత్రమే. ఫేక్ ధర్నాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది అని ధ్వజమెత్తారు. కనిగిరి సబ్ డివిజన్ లో ప్రస్తుతం 173.247 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. మంగళవారం ఒక్క రోజే రైతులు 18.498 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేశారు. గత నెల రోజులలో ఆరు మండలాల రైతులకు 298.915 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశారు. రెండు నెలలుగా ఒక్క రైతు కూడా యూరియా దొరకలేదని వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయలేదని అధికారులు స్పష్టం చేశారు. అదనంగా 210.075 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని ఏపీ మార్క్‌ఫెడ్‌కు విజ్ఞప్తి చేశారు. సూపర్-6 సూపర్ హిట్ విజయోత్సవం వైసీపీకి భయం పెడుతోంది. అందుకే నాటకాలు ఆడుతూ ఫేక్ ప్రచారం చేస్తోంది. ధైర్యం ఉంటే రైతుల మధ్యలోకి వెళ్లి యూరియా కొరత ఎక్కడుందో చూపించాలి అని టీడీపీ నేతలు సవాల్ విసిరారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు రాచమల్ల శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి,మైనార్టీ నాయకులు రోషన్ సందాని, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కొండా కృష్ణారెడ్డి, బొల్లా నరసింహారావులతో పాటు సీనియర్ టీడీపీ నాయకులు బజాజ్ ఓబుల్‌రెడ్డి, బారేమామ్,షేక్ రెహమాన్, మస్తాన్‌బాబు, రామ సుబ్బారెడ్డి,కిచ్చాలశ్రీనివాసరెడ్డి, నరసయ్య నాయుడు, పాతూరు నాగ,కాటం అరుణమ్మ, వాజీదా తదితరులు పాల్గొన్నారు.





8_8.qxd 9/10/2025 12:40 AM Page 1



# కనిగిరి అన్నదాత పోరు ఘన విజయం

## - రైతు సమస్యలపై కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన బూచేపల్లి, దద్దాల

**కనిగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

కనిగిరిలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా లభ్యతలో తీవ్ర సమస్యలు, రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ నివాసం నుండి పామూరు బస్టాండ్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీ సాగింది. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ బాలాజీకి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

### కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు :

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సాగు సీజన్ ప్రారంభమైనా యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రూ.200 ఉండే యూరియా బస్తా బ్లాక్ మార్కెట్‌లో రూ.400 నుండి రూ.600లకు విక్రయమవుతోందని, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ మభ్యపెడుతోందని తీవ్రంగా ఆక్షేపించారు. అలాగే టీడీపీ కూటమి ప్రభుత్వం రైతులకు వాగ్దానాలు తప్ప మరేం ఇవ్వలేదని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పేరుతో ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం చేస్తామని చెప్పి, వాస్తవానికి తొలిఏడాది మినహాయించి రెండో ఏడాది కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చి, లక్షలాది మంది రైతులను మోసం చేశారని విమర్శించారు.

### జగనన్న పాలనలో రైతు భరోసా :

2019-24 వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో రైతు భరోసా, ఉచిత పంట భీమా, ఆర్బీకేల ద్వారా ఎరువుల, విత్తనాల పంపిణీతో రైతులకు రక్షణ కల్పించామని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ఎరువులు పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ చెల్లించాలని డిమాండ్ చేశారు.

### రైతు పక్షపాతిగా వైసీపీ :

రైతన్నకు బాసటగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది. రైతు సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం అని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోజడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు ఆదెన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి,జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరిరెడ్డి,గుంటక తిరుపతిరెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పల్నాటిగోపాల్‌రెడ్డి,వైద్యవిభాగం అధ్యక్షుడు ఆవులకృష్ణారెడ్డి,నేతలుగోవర్ధన్‌రెడ్డి,స్వర్ణఏడుకొండలు , ఆవులభాస్కర్‌రెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి,గంగసాని హుస్సేన్‌రెడ్డి,గంగసాని లక్ష్మీ,గాయంసావిత్రి,కటికల వెంకటరత్నం,పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## సేంద్రియ ఎరువుల వాడకంతో రైతుల ఆర్థికాభివృద్ధి

### - వంగపాడు, గురువాజిపేట గ్రామాల్లో అవగాహన కార్యక్రమం

**కనిగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**





కనిగిరి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి మండలం వంగపాడు, గురువాజిపేట గ్రామాల్లో రైతులతో అవగాహన కల్పించేందుకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం అనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కనిగిరి మార్కెట్ యార్డు చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మండల తహశీల్దార్ రవిశంకర్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతం పెరిగి పంటలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. దీని వలన రైతులు తక్కువ ఖర్చుతోనే ఎక్కువ దిగుబడి సాధించవచ్చని, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని వివరించారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు రమాదేవి మాట్లాడుతూ భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడాలని, ఇలా చేయడం ద్వారా రైతులు వ్యవసాయ ఖర్చులను తగ్గించుకొని, పంట ఉత్పాదకతను పెంచుకోవచ్చని పిలుపునిచ్చారు.

## కనిగిరి టౌన్ టీడీపీ అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్‌కు శుభాకాంక్షలు

**కనిగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో కనిగిరి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఫిరోజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చిన్న మస్తాన్ కుమారుడు మస్తాన్ భాష(బుజ్జిబాబు) శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనతో పాటు వారి అనుచరులురియాజ్,పుల్లారావు తదితరులు పాల్గొని ఫిరోజ్‌ని ఘనంగా అభినందించారు. పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తామని, కొత్త టౌన్ అధ్యక్షుడు ఫిరోజ్ నాయకత్వంలో కార్యకర్తలు మరింత బలంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

## ముస్లింల హక్కుల పరిరక్షణే లక్ష్యం

**పామూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



ముస్లింల హక్కులతో పాటు అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నట్లు జమైత్ ఉలమ హిందే జిల్లా అధ్యక్షులు షేక్ రఫీ అన్నారు. స్థానిక ఇరువురు రోడ్డులో గల మర్కస్ మసీదులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం పని చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పామూరు మండల జమాయితే ఉలమ హిందే నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ కలీముల్లా, ఉపాధ్యక్షులుగా ఖాజీ ఖాదర్‌భాషా, రియాజ్ భాషా, సభ్యులుగా షబ్బీర్ ఖలీల్, చాంద్ భాషా హాజీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన వాయునేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు

**పామూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**





కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టీడీపీ శ్రేణులు పిడుగు శ్రీనివాసులు, వాయినేనిరాఘవ,కౌలూరి ఖాజా రహమతుల్లా, షేక్ ఫత్తు మస్తాన్, డివిపాలెం చిన్న హజరత్, అస్లీమ్ గోవాలోని రాజ్ భవన్‌లో గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అశోక్ గజపతిరాజు అని, రాజవంశానికి చెందిన వ్యక్తి అయినా పేదల గుండె చప్పుడు తెలిసిన వ్యక్తి అని, సంపన్న కుటుంబంలో పుట్టిన ప్రజల సమస్యలపై స్పందించే మనసున్న మహారాజు అని, దాతృత్వానికి పెట్టింది పేరు అని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీలో చేరి ఏడు సార్లు శాసనసభ్యునిగా, విజయనగరం నుండి 16వ లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన కేంద్ర పౌరవిమాన శాఖామంత్రిగా సేవలందించారని, పార్టీలో విధేయతతో ఉంటూ ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా పని చేసిన ఘనత అశోక్ గజపతి రాజుదేనని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించి ప్రస్తుతం గోవా రాష్ట్రానికి 20వ గవర్నర్‌గా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

## జనసేన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం

**సింగరాయకొండ, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త)**



మండలంలోని సోమరాజుపల్లి పంచాయితీ సాయినగర్‌కు చెందిన జనసేన కార్యకర్త వాయల రాము, టంగుటూరు మండలం జయవరం గ్రామానికి చెందిన దాదేపల్లి కృష్ణకిషోర్ జీవిత ప్రమాదవశాత్తు మృతి చెందారు. వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించేందుకు జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ఆదేశాల మేరకు మంగళవారం ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ జరిగింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు పొందిన మృతుల కుటుంబాలకు చెరో 5 లక్షల చొప్పున మొత్తం రూ.10లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షుడు బనాఉత్తిన రాజేష్, టంగుటూరు మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు,జనబాల నాగేంద్ర(దయాకర్),చీకటి వంశీదీప్,కందుకూరిబాబు,బెల్లంకొండ సాయిబాబా,రాయపాటి అరుణ, దొంతబు కిషోర్,గూడా శేఖర్‌బాబు, యస్సం రాము,పత్తిపాటి మాధవరావు పాల్గొన్నారు.

## హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ సిస్టమ్స్ అంశంలో అతిథి ఉపన్యాసం

**ఒంగోలు, (ప్రభాతవార్త)**



ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఇఇఇ) విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల లోని రామానుజన్ సెమినార్ హాల్‌లో హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ సిస్టమ్స్‌లో స్విచ్చింగ్ మరియు లైట్నింగ్ సర్జ్‌ల నివారణ అనే అంశంపై మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ ట్రాన్స్ కో పొదిలి, విజయవాడ జోన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించారు. హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ వ్యవస్థల్లో స్విచ్చింగ్, మెరుపు సర్జ్‌ల కారణాలు, వాటి ప్రభావాలు, నివారణ పద్ధతులు, ప్రాక్టికల్ సొల్యూషన్స్ గురించి వివరించారు. ఇలాంటి అతిథి ఉపన్యాసాల వల్ల విద్యార్థులకు అకడమిక్స్‌తో పాటుగా ఇండస్ట్రియల్ నాలెడ్జ్ వస్తుందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయు వారిచే ప్రత్యేక అవార్డు అందుకుంటున్న సెయింట్ ఆన్స్ విద్యార్థి షేక్ ఖాజావలి

**వేటపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**




సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కి చెందిన ఎంబీఏ విద్యార్థికి జేఎన్‌టీయుకే కాకినాడ వారు ప్రత్యేక అవార్డు బహుకరించారని కళాశాలకార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రు టెక్నాలజికల్ యూనివర్సిటీకే, కాకినాడ 18వ యూనివర్సిటి ఫార్మేషన్ డే సందర్భంగా జేఎన్‌టీయుకే కాకినాడ పరిధిలో గల ఇంజనీరింగ్ కళాశాలలో పలు దేశ, విదేశాలలో జరిగిన పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మొదటి బహుమతులు సాధించిన సెయింట్ ఆన్స్‌లోని ఎంబీఏ విద్యార్థి షేక్ ఖాజావలికి ప్రత్యేక అవార్డును బహుకరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ బాబు తెలిపారు. ఈ నెల 6న జవహర్ లాల్ నెహ్రు టెక్నాలజికల్ యూనివర్సిటీ కే కాకినాడ వారి 18వ యూనివర్సిటీ ఫార్మేషన్‌డే సందర్భంగా కాకినాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్ షేక్ ఖాజావలికి ఈ అవార్డును ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ఖాజావలిని కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు డాక్టర్ సి.సుబ్బారావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## వేటపాలెం జడ్పీ హైస్కూల్లో జనరల్ నాలెడ్జ్ టాలెంట్ టెస్ట్

**వేటపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో మంగళవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు క్రియేటివ్ చిల్డ్రన్స్ క్లబ్ ఏర్పాటు చేసి 6,7,8, 9వ తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి టాలెంట్‌టెస్ట్ నిర్వహించడం జరిగింది. ప్రశ్నాపత్రాలను ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలనే కాకుండా సమకాలీన అంశాలపై జనరల్ నాలెడ్జ్‌పై పట్టు సాధించినట్లయితే భవిష్యత్తులో వివిధ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల్లో, ఇంటర్వ్యూలలో విజయం సాధించటం సులభం అవుతుందని అన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు వేణుగోపాలరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు అందరూ క్రియేటివ్ చిల్డ్రన్స్ క్లబ్ తరుపున నిర్వహించే ప్రతిభా పరీక్షలు, క్విజ్, సమకాలీన సమస్యలకు సంబంధించి వ్యాసరచన, వకృత్వ పోటీలలో పాల్గొనాలని, తద్వారా వ్యక్తిత్వ వికాసం, సమస్య పరిష్కారం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించబడి భావి భారత రథ సారధులుగా తయారు కాగలరని అన్నారు. ఈ పోటీలలో మొత్తం 200 మంది విద్యార్థులు పాల్గొనగా, ఆరవ తరగతిలో ఎస్,నాగమనోజ్ఞ భార్గవి, బి.శ్రీకా, బి.నవ్య జ్యోతి, ఏడవ తరగతిలో బి.దినేష్, పి.మనోజ్ఞ, ఆర్.గాయత్రి, ఎనిమిదో తరగతిలో పి.సుధా నాగశ్రీ, పి.రవితేజ, ఏ.జోత్స్నా హరిణి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. 9వ తరగతిలో డి.ఆరాధ్య, బి.శ్రీవల్లి, కే.షణ్ముక ప్రియ ప్రథమ స్థానం, షేక్ మొహసిన, డి.అనుదీపక్, కే.తేజేశ్వర్ ద్వితీయ స్థానం, పి.హేమంత్ తృతీయ స్థానాలు సాధించారు. వీరికి చిల్డ్రన్ క్రియేటివ్ క్లబ్ తరుపున వేణుగోపాలరావు బహుమతులు స్పాన్సర్ చేయగా, హెచ్ఎం డి.సరోజిని, ఉపాధ్యాయులు విజేతలకు అందజేశారు.టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఉపాధ్యాయులు ఏవి సుబ్బారావు, కే.సోమశేఖర్, పి.పోతురాజు, వి.జయంతి, బీవీ కృష్ణమూర్తి, గురుమని, పి.సునీత, ఎం.నాగ సునీత,ఎం.బ్రహ్మానందరెడ్డిలకు చిల్డ్రన్స్‌క్లబ్ తరుపున వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలిపారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## ఖరీఫ్ సీజన్‌కు ఈ క్రాప్ చేయించుకోవాలి

**చీరాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



చీరాలనగర్,కొత్తపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోందికార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు టి.రత్నకుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతు తమపంటను ఖరీఫ్‌సీజన్‌కు ఈ క్రాప్ చేయించు కోవాల్సిందిగా తెలిపారు. వరి పంటకు నారుమడిలో 10 నుండి 12 రోజుల తర్వాత సెంటుకు 1 కేజీ యూరియా, 1 కేజీ పొటాషియం వాడాలని తెలిపారు. గడ్డికలుపు ఏమైనా ఉంటే బిస్ పైరిబాక్ సోడియంను 0.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.నిర్మలదేవి, రుద్రాంబ, వీఏఏ మనీసా పాల్గొన్నారు.

## యూరియా అందుబాటులో ఉంది


**వేటపాలెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



వేటపాలెం మండలంలోని దేశాయిపేట 2,3 రైతు సేవాకేంద్రాలపరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.మండల వ్యవసాయాధికారి సరిత మాట్లాడుతూ వరిపంట వేసినటువంటి రైతులకు సరిపడినంత యూరియా నిల్వ ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అదే విధంగా వరి లేదా ఏ ఇతర పంటలు వేసినటువంటి రైతులు తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.వినయ్ కుమార్, దేశాయిపేట వెటర్నరీ అసిస్టెంట్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముండ్లమూరు ఎమ్మార్వో లక్ష్మీ నారాయణకి వినతిపత్రం

**ముండ్లమూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముండ్లమూరు, మారెళ్ళ గ్రామాల్లో త్వరలో సంతకాల సేకరణ ముండ్లమూరు మండల చుట్టు పక్కల గ్రామాల నుంచి సుమారు 100 కిలోమీటర్ల ఉండే మార్కాపురంకి సామాన్య ప్రజలు ఎలా వెళ్ళగలరు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంతకాల సేకరణకు అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చిమీ అభిప్రాయాల్ని తెలియజేయాల్సిందిగా కోరారు.

## పేముల మోజేష్ వలన నాకు ప్రాణహాని ఉంది

### - నా భర్త ఆస్తులను కొట్టేయ్యాలని నన్ను బెదిరిస్తున్నారు

### - మీడియాతో బాధిత మహిళ దుడ్డు ఏమేలియమ్మ ఆవేదన

**ఒంగోలు, ప్రభాతవార్త**



బిజెపి నాయకులు అని చెప్పుకుంటున్న పేముల మోజేష్ వలన నా కుటుంబానికి ప్రాణ హాని ఉందని ఒంగోలుకు చెందిన బాధిత మహిళ దుడ్డు ఏమేలియమ్మ ఆరోపించారు. బాధితురాలికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య అండగా నిలిచారు. మంగళవారం ఇరువురు అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను బాధితురాలు ఏమలియమ్మ తెలియజేశారు. వివరాల్లోకి వెళితే దుడ్డు ఏమలియమ్మ భర్త జయచంద్రరావు విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ ఈ ఏడాది జనవరి 25న మరణించారు. మరణం అనంతరం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకుని ఒంగోలు తహసిల్దారి వారి కార్యాలయాన్ని సంప్రదించాను. అయితే 8 నెలలు గడుస్తున్నా ఇంత వరకు సర్టిఫికేట్ ఇవ్వక పోగా కుంటి సాగులు చెబుతూ తహశీల్దార్ కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు రిపోర్టుని ఆధారంగా చేసుకుని పక్కన పెట్టినట్లు తెలిపారు.ఈ క్రమంలో నాభర్త ఆస్తులను కాజేయాలని ఉద్దేశ్యంతో బిజెపి నాయకుడు అని చెప్పుకుంటున్న ఫేముల మోజేష్,రాజారావు,సురేష్‌లు నాపై దౌర్జన్యానికి, దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు, నా బిడ్డకు ప్రాణ హాని ఉందని, నా కుటుంబానికి రక్షణ కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిల్లా చెన్నయ్య మాట్లాడుతూ దళిత మహిళ అయిన దుడ్డు ఏమేలియమ్మ భర్త చనిపోయి దుఖంలో ఉంటే భర్త తరుపు చెల్లులు ఆస్తులు కాజేయాలని సూచిస్తున్నారని ఆరోపించారు. ఏమేలియమ్మకు న్యాయం జరిగేంత వరకు తాము అండగా ఉంటామని, ఆమెను బెదిరిస్తున్న భూ కబ్జాదారులు పేముల మోజేష్, రాజారావు, సురేష్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఇవ్వాలి

### - కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీపతి సతీష్ వినూత్న డిమాండ్

**కొండపి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



ఉపరాష్ట్రపతి ఎన్నికలలో కూటమి ప్రభుత్వం నిలిపిన అభ్యర్థికి వైసిపి ఎంపీలకు జగన్ మోహన్ రెడ్డి ఓటు వేయమని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలను హరించివేసి కాంగ్రెస్ కు బద్ధ శత్రువైన బీజేపీకి మద్దతు తెలపడంతెలుగువాడైనా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపకపోవడం హేయమైన చర్యని కావున ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గంలో జగన్మోహన్ రెడ్డి కి స్థానం కల్పించాలని సతీష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టేసారని దీనికి బిజెపి వైసిపి టిడిపి జనసేన బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్ని దుష్టశక్తులతో పోరాడుతుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని రైతులు పండించిన పంటల కొనేనాథులు లేక రైతులు ఆత్మహత్య శరణ్యమంటూ అన్నదాత పోరుబాను మంగళవారం వైసీపీ నేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎరువులు రైతులకు సకాలంలో అందించగలిగామని, ఆర్బికేల ద్వారా రైతులు పండించిన పంట గిట్టుబాటు ధర కల్పించామని తెలుగుదేశం ప్రభుత్వం రైతులను అనేక రకాల ఇబ్బందులు గురి చేస్తుందని ఇప్పటికైనా రైతాంగం గమనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చుండూరి రవిబాబు, బత్తుల బ్రహ్మానందరెడ్డి, కనకారావు మాదిగ, మేరుగ నాగార్జున తనయుడుతో పాటు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతవరంలో పారిశుధ్యాన్ని పరిశీలించిన జడ్పీ సీఈఓ చిరంజీవి

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



పోతవరం గ్రామంలో ఇటీవల పంచాయతీ రాజ్ శాఖరాష్ట్ర స్థాయి నుండి నిర్వహించిన ఆన్‌లైన్ ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేసినందున జడ్పీ సీఈఓ బి.చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. క్లాప్ మిత్రలకు జీతాలు చెల్లించాలని సూచించారు. వీధుల్లో తిరిగి ప్రజలకు పరిశుభ్రత పట్ల, తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. సోక్ పిట్స్ నిర్మాణాలను స్వయంగా ప్రారంభించారు. ద్రవ వ్యర్థాల నిర్వహణకు సోక్ పిట్స్ ప్రయోజనకరం అన్నారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు, క్రిమి సంహార మందుల వాడకంపై ఈ రోజు అన్ని గ్రామాలలో రైతు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. యూరియా కొరత,సేంద్రియ ఎరువులు వాడకం,మానవ ఆరోగ్యానికి హానీ లేని పంటల సేద్యం గురించి చర్చించారు. కండ్లగుంట, మాచవరం గ్రామాలల్లో ఎంపీడీఓ తేళ్ల రవి కుమార్, స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా వినియోగం, లభ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. అమ్మనబ్రోలు రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి పి.వెంకటరావు మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు పంటలకు సిఫార్సు చేసిన మోతాదు కంటే అధికంగా యూరియాను వినియోగిస్తున్నారు దీని వలన భూమిలో రసాయన ఎరువుల అవశేషాలు పెరిగిపోవుట వలన భూమి త్వరగా చౌడు లక్షణాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడు, పోతవరం గ్రామాల్లో మండల తహశీల్దార్, ఎంపీడీఓ, రైతులు పాల్గొన్నారు.

10-9Pg5 9th ONG_10-9Pg5.qxd 9/9/2025 10:54 PM Page 1



# నిషేధం ఎత్తివేసినా ఆగని నిరసనలు




**కఠ్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్‌లో ఆందోళనలు సద్దుమణగలేదు. ప్రధాని పదవికి కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ కఠ్మాండు సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. నేపాల్‌లో వరుసగా రెండో రోజూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత ప్రభుత్వం సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినప్పటికీ యువత మంగళవారం నిరసనలు చేపట్టారు. నేపాల్‌రాజధాని కఠ్మాండులోని కాలంకి, బనేశ్వర్, లలిత్‌పూర్ జిల్లాలోని చపాగౌన్‌టెచోలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సోమవారం నిరసనల తర్వాత కఠ్మాండులో నిరవధిక కర్ఫ్యూవిధించారు. ప్రజలు గుమిగూడకుండా నిషేధం విధించారు. నిషేధాజ్ఞలు బేఖాతరు చేస్తూ యువత ముఖ్యంగా విద్యార్థులు మళ్లీ భద్రతా దళాలతో ఘర్షణకు దిగుతున్నారు. విద్యార్థులను చంపవద్దంటూ నినాదాలు చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి పరులైన నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారు. కాలంకి ప్రాంతంలో టైర్లు తగలబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానిని దొంగగాపేర్కొంటూ కెపి శర్మ దేశాన్ని వదిలి పోవాలని డిమాండ్ చేస్తున్నారు. లలిత్‌పూర్‌లో

## నేపాల్ మొత్తం ఉద్రిక్తం.. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు.. నిషేధాజ్ఞలు లెక్కచేయని ఆందోళనకారులు

నేపాల్ కమ్యూనికేషన్ల మంత్రి పృథ్వీ సుబ్బా గురుంగ్ నివాసంపై రాళ్ల దాడిచేశారు. నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై నిషేధానికి గురుంగే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటిపై దాడి జరిగింది.

**మాజీ ప్రధానుల ఇళ్లు ధ్వంసం**

లలిత్‌పూర్‌లో ఉన్న మాజీ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండనివాసాన్ని సైతం నిరసనకారులు ధ్వంసంచేశారు. కఠ్మాండులోని బుదానిల్‌కాంత ప్రాంతంలో ఉన్న మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా నివాసం ఎదుట విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగుతున్న వేళ నేపాల్ వ్యవసాయశాఖమంత్రి రామ్‌నాథ్ అధికారి తనపదవికి రాజీనామా చేశారు. సోమవారం నిరసనకారులపట్ల ప్రభుత్వం అనుసరించిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయనతెలిపారు. ఇప్పటికే ఘర్షణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. భద్రతా బలగాలతో యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్‌మాండూ, భక్తాపూర్, లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. కాఠ్‌మాండూలో సైన్యం పహారా కాస్తోంది. అయినప్పటికీ నిరసనకారులు ఏమాత్రం తగ్గడంలేదు.

సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడంపై నేపాల్‌లో సోమవారం యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేపాలీ యువత కఠ్‌మాండులో నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు పార్లమెంటు ఆవరణలోకి చొచ్చుకెళ్లడంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా 300 మందికి పైగా గాయపడ్డారు. మరోవైపు, ఆందోళనల్లో పలువురు మరణించడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సామాజిక మాధ్యమాలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆందోళనల్లో మరణించిన వారికి పరిహారం చెల్లిస్తామని నేపాల్ ప్రధాని కెపి శర్మ వెల్లడించారు. గాయపడిన వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.

### ఆర్థికమంత్రిని వెంటాడి కొట్టిన ఆందోళనకారులు

**కఠ్మాండు, సెప్టెంబరు 9:** నేపాల్‌లో అవినీతిపై కదం తొక్కిన నేపాల్ యువత. మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. రాజధాని కఠ్మాండు, ఇతర ప్రధాన నగరాల్లోని మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెడుతున్నారు. తాజాగా ఆ దేశ ఆర్థిక మంత్రి, డిప్యూటీ ప్రధాని బిష్ణు ప్రసాద్ పౌడేల్‌పై ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు. కాలితో తన్ని, వీధుల్లో పరిగెత్తించి మరీ కొట్టారు. ప్రాణ భయంతో పారిపోయేందుకు ప్రయత్నించిన అతడిని వెంబడించి మరీ చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరోవైపు భక్తపూర్‌లోని ప్రధాని కెపి శర్మ ఓలి ప్రైవేట్ నివాసంపై దాడి చేసిన నిరసనకారులు దానికి నిప్పు పెట్టారు. అనంతరం డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్ అవుతోంది. యువత ఆందోళనలతో రాకీయ సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగడంతో నేపాలీ ప్రధాని ఈ మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దేశంలో జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో సైన్యం సూచన మేరకు ఆయన ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. ఆయన దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.




## నేపాల్‌కు విమానసర్వీసులు నిలిపివేత

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** నేపాల్‌రాజధాని ఖాట్మండూలో చెలరేగిన తీవ్ర అల్లర్ల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా కారణాల దృష్ట్యా అక్కడి త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. దీంతో ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఖాట్మండూకు తమ సర్వీసులన్నింటినీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పలు ఇతర అంతర్జాతీయ విమానాలను ఉత్తరప్రదేశ్‌లోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఈ పరిణామాలపై ఇండిగో ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఖాట్మండూ విమానాశ్రయం మూసివేత కారణంగా, మా విమాన సర్వీసులను రద్దు చేశాం. ప్రయాణికులు ఎదుర్కొన్న అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు తమ వెబ్‌సైట్ ద్వారా ప్రత్యామ్నాయ విమానాన్ని ఎంచుకోవచ్చని లేదా డబ్బులు వాపసు (రీఫండ్) పొందవచ్చని సూచించింది. తాము స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, వీలైనంత త్వరగా సేవలను పునరుద్ధరిస్తామని స్పష్టం చేసింది. తాజా సమాచారం కోసం తమ అధికారిక ప్రకటనలను గమనించాలని ప్రయాణికులను కోరింది. విమానాశ్రయం మూసివేతతో ఖాట్మండూవెళ్లాల్సిన అనేక విమానాలు లక్నోలో ల్యాండ్ అయ్యాయి. దుబాయ్ నుంచి బయల్దేరిన ఫ్లై దుబాయ్ (539) విమానం మధ్యాహ్నం 3:25 గంటలకు లక్నోలోదిగింది. అదే విధంగా, బ్యాంకాక్ నుంచి వచ్చిన థాయ్ లయన్ ఎయిర్ (220) విమానం మధ్యాహ్నం 3:05 గంటలకు లక్నో చేరుకుంది. ఢిల్లీనుంచి బయల్దేరిన ఇండిగో విమానం (6ఐ1153) కూడా మధ్యాహ్నం 2:40 గంటలకు లక్నోలోనే ల్యాండ్ అయింది. ముంబై నుంచి ఖాట్మండూ వెళ్లాల్సిన మరో ఇండిగో విమానాన్ని (6ఐ1157) మొదట లక్నోకు, ఆ తర్వాత ఢిల్లీకిమళ్లించారు. నేపాల్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చే వరకు విమాన రాకపోకలపై అనిశ్చితి కొనసాగనుంది. విమానయాన సంస్థలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి.

## నేపాల్‌లోని భారతీయులకు విదేశాంగశాఖ అలర్ట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** పొరుగు దేశమైన నేపాల్‌లో హింసాత్మక ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. నిరసనకారులు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, వందలాదిమంది గాయపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. నేపాల్‌లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగాఉండాలని, స్థానికఅధికార యంత్రాంగం జారీ చేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఈరోజు హెచ్చరించింది. నిన్నటినుంచి నేపాల్‌లో జరుగు తున్న ఘటనలు మమ్మల్ని తీవ్రంగా కలచివేశాయి. ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా మని పేర్కొంది.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నేపాల్‌రాజధాని ఖాట్మండుతో పాటు పలు ప్రధాననగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. ఈనేపథ్యంలో భారతీయులు ఎలాంటి సమూహాల్లో పాల్గొనవద్దని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని విదేశాంగశాఖ సూచించింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఎత్తివేసిన మరుసటి రోజే నిరసనలు మళ్లీ హింసాత్మకంగా మారడంతో అధికారులు ఖాట్మండు రింగ్ రోడ్ పరిధిలో నిరవధిక కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.

కర్ఫ్యూ సమయంలో నిరసనలు, సమా వేశాలు, సభలపై పూర్తి నిషేధం విధించినట్లు ఖాట్మండు జిల్లా అధికారి ఛబిలాల్ రిజాల్ వెల్లడించారు. ప్రభుత్వం అవినీతిని అరికట్ట డంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ డంలో విఫలమైందంటూ "జెన్ జడ్" యువత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తోంది. దీనికి తోడు ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం నిషేధం విధించడం వారి ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసింది.



## భారత సంతతి ప్రజలపై ఆసీస్ సెనేటర్ ఫైర్

### తక్షణమే క్షమాపణలు చెప్పాలని ప్రధాని సీరియస్

**కాన్‌బెర్రా, సెప్టెంబరు 9:** ఆస్ట్రేలియాలో భారత సంతతి ప్రజలను కించపరిచేలావ్యాఖ్యలు చేసిన సెనేటర్‌పై ఆ దేశ ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ తీవ్రంగా స్పందించారు. సదరు సెనేటర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, భారత సమాజానికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియాలో పెరుగుతున్న జీవన వ్యయానికి, ఇతర సమస్యలకు భారత వలసదారులే కారణమంటూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనేటర్ జసింటా ప్రిన్స్ ఆరోపించారు. అధికార లేబర్ పార్టీ కేవలం ఓట్ల కోసమే భారతీయులను పెద్ద సంఖ్యలో దేశంలోకి రప్పిస్తోందని ఆమె విమర్శించారు. లేబర్ పార్టీకి వచ్చిన ఓట్లను, ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్యను పోల్చి చూస్తే విషయం అర్థమవుతుందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియాలోని భారత సంతతి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జసింటా ప్రిన్స్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. మరోవైపు, ఆమె సొంత పార్టీ అయిన లిబరల్ పార్టీ కూడా ఈ వ్యాఖ్యలను ఖండించడం గమనార్హం. ఈ వివాదంపై ప్రధాని ఆంథోనీఆల్బనీస్ స్పందిస్తూ, సెనేటర్ చేసిన వ్యాఖ్యలు భారత సమాజాన్ని తీవ్రంగా బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలి. ఆమె సొంత పార్టీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ నిశితంగా పరిశీలిస్తూ, ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

## నేపాల్ ఆందోళనకు కేంద్రబిందువు 'హమీనేపాల్'




**కఠ్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకంగా నేపాల్ ప్రభుత్వాన్ని కూలదోసింది. పోలీసుల చర్యల వల్ల ఇప్పటివరకు కనీసం 20 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. పరిస్థితి తీవ్రతరమవడంతో పలువురు మంత్రులు కూడా రాజీనామా చేశారు. ఆందోళనకారుల డిమాండ్లకు కెపి శర్మ ఓలి తలొగ్గి ప్రధాని పదవికి రాజీనామా చేశారు. దీంతో ప్రభుత్వం ఈ నిషేధంపై వెనక్కి తగ్గి, అత్యవసర మంత్రివర్గ సమావేశం నిర్వహించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొంది. అయితే ఈ స్థాయిలో ఉద్యమం తలెత్తడానికి కారణం ఓ వ్యక్తి. అతడే 36 ఏళ్ల సుదన్ గురుంగ్. హమి నేపాల్ అనే ఎన్‌జీవో సంస్థకు అధ్యక్షుడు. 2015లో భారీ భూకంపం తర్వాత ఈ సంస్థను ఆయన స్థాపించారు. ఆ విపత్తులో తన బిడ్డను కోల్పోవడం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. అప్పటివరకు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న సుదన్, తర్వాత పౌర సేవా కార్యక్రమాల్లోకి అడుగుపెట్టారు. భూకంపం తర్వాత సహాయ కార్యక్రమాలు చేపట్టిన ఆయన, తరువాత బిపి కొయిరాల హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో పారదర్శకత కోరుతూ 'ఘోప క్యాంప్' పేరుతో ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ సారి సామాజిక మాధ్యమాల నిషేధంపై యువతలో ఉధృతమైన ఆగ్రహాన్ని ఆయన ఒక దారిలోకి నడిపించారు. తాజాగా నేపాల్‌లో జరిగిన నిరసనల్లో ఎక్కువగా పాల్గొన్న వారు పాఠశాల, కాలేజీ విద్యార్థులే. వెంటనే సోషల్ మీడియా బ్యాన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితి వేడెక్కడం వల్ల కొందరు పార్లమెంట్ కాంప్లెక్స్‌లోకే దూసుకెళ్లారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు జలఫిరంగులు, భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. చివరికి కాల్పులు జరిపే స్థితి ఏర్పడింది. ఈ ఆందోళనలు పోఖరా, బుట్వాల్, భైరహ్వా, భరత్‌పూర్, ఇటాహరి, దమక్ వంటి ప్రాంతాలకు విస్తరించాయి. ఫలితంగా అనేక చోట్ల కర్ఫ్యూ అమలు చేయాల్సి వచ్చింది.

ఈ ఆందోళనతోపాటు మరో కొత్త తరహా ఉద్యమం కూడా ఊపందుకుంది. రాజకీయ నాయకుల పిల్లలు, ధనవంతుల వారసులు అవినీతి సొమ్ముతో సుఖాలు అనుభవిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనలు చేపట్టారు. నెపో కిడ్ మూవ్‌మెంట్‌గా పిలుస్తున్నారు. ఇక ప్రధాని పదవికి కెపి శర్మ ఓలీ రాజీనామాతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది. రాజీనామాకి ముందు నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో ప్రధాని కెపి శర్మ ఓలీ మాట్లాడి సమగ్ర చర్చలుజరిపారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని అడిగినట్లు తెలిపాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకు వస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. దేశంలోని అస్థిర పరిస్థితుల వేళ త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

## సరిహద్దుల్లో భారత్ మరింత అప్రమత్తం



**కఠ్మాండు, సెప్టెంబరు 9:** హిమాలయ దేశం నేపాల్‌లో ఉద్రిక్తతలు హింసాత్మకంగా మారాయి. ప్రధాని, డిప్యూటీప్రధాని, ఇతర విపక్ష నేతల ఇళ్లకు ఆందోళన కారులు నిప్పుపెట్టడంతో పరిస్థితి మరింత తీవ్రస్థాయికి చేరింది. ఆందోళనకారులు సుప్రీంకోర్టుకుసైతం నిప్పంటించారు. దీనితో దేశంలో పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఐదురాష్ట్రాల సరిహద్దులవద్ద భారీగా దళాలను మోహరించింది. బీహార్, ఉత్తరాఖండ్, కోల్‌కత్తా, ఉత్తరప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు నేపాల్‌సరిహద్దును పంచుకుంటున్నాయి. భారత్‌నేపాల్ సరిహద్దు వద్ద పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని నేపాల్ సరిహద్దు పానిటాంకి వద్ద పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. అక్కడికి అదనపు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. బార్డర్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

## దేశ పౌరులపై చైనా సాఫ్ట్‌వేర్‌తో పాక్ సైబర్ నిఘా

**ఇస్లామాబాద్,సెప్టెంబరు 9:** కోట్లాది మంది దేశ ప్రజలపై పాకిస్థాన్ నిఘాపెట్టింది. ఫోన్ ట్యాపింగ్ సిస్టమ్‌ద్వారా ఆ స్పైయింగ్ జరుగుతోంది. చైనా నిర్మించిన ఇంటర్నెట్ ఫైర్‌వాల్ ద్వారా పాకిస్తాన్‌లో సోషల్ మీడియాను సెన్సార్ చేస్తున్నారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొన్నది. మంగళవారం దీనికి సంబంధించిన రిపోర్టును రిలీజ్ చేశారు. చైనీస్, పాశ్చాత్య టెక్నాలజీ ద్వారానిర్మించిన మానిటరింగ్ నెట్వర్క్‌తో ప్రజలపై నిఘా పెడుతున్నట్లు ఆమ్నెస్టీ పేర్కొన్నది.

పాకిస్థాన్‌లో పొలిటికల్, మీడియా స్వేచ్ఛపై ఇప్పటికే ఆంక్షలు ఉన్నాయి.

లాఫుల్ ఇంటర్‌సెప్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎల్ఐఎంఎస్) ద్వారా సుమారు 40 లక్షల మొబైల్ ఫోన్లను ట్యాపింగ్ చేసే సామర్థం పాకిస్థాన్ నిఘా ఏజెన్సీలకు ఉన్నట్లు తెలుస్తోంది. రెండురకాల మానిటరింగ్ వ్యవస్థలు ఉన్నాయని, కాల్ ట్యాపింగ్.. టెక్స్ట్‌లను ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తెలుసుకోవచ్చు అని, దేశవ్యాప్తంగా వెబ్‌సైట్లు, సోషల్ మీడియాను బ్లాక్ చేసే విధంగా టెక్నాలజీ కూడా ఉందని ఆమ్నెస్టీ చెప్పింది.

## శిక్ష సరిగ్గా అనుభవించలేదు.. మళ్లీ జైలుకెళ్లండి

### థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు!



**బ్యాంకాక్, సెప్టెంబరు 9:** థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు ఆ దేశ సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. గతంలో ఓ కేసులో విధించిన శిక్షను సరిగ్గా అనుభవించలేదనే కారణంతో మరో సారి ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర పదవి నుంచి వైదొలిగారు. 2008లో రాజీకీయ ప్రేరేపిత ఆరోపణలపై ఆయనకు జైలు శిక్ష విధించడంతో థక్సిన్ దేశం నుంచి పారిపోయారు. విదేశాల్లో ఉంటున్న షినవత్ర 15 ఏళ్ల తర్వాత 2023లో థాయ్‌లాండ్‌కు తిరిగొచ్చారు. ఆయన స్వదేశానికి తిరిగొచ్చిన తర్వాత గతంలో నమోదైన కేసులో భాగంగా ఆయనకు సుప్రీంకోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

అయితే థక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శిక్షను యేడాదికి తగ్గిస్తూ రాజు నిర్ణయం తీసుకున్నారు. జైలు శిక్షను తగ్గించినప్పటికీ వైద్య కారణాలతో థక్సిన్ ఒక్కరోజు కూడా జైల్లో శిక్ష అనుభవించకపోవడంతో అక్కడి ప్రజల్లో పలు అనుమానాలు మొదలయ్యాయి. ఆయన నిజంగానే అనారోగ్యానికి గురయ్యారా లేదా శిక్ష నుంచి తప్పించుకోవడానికి తప్పుడు ఆధారాలు సృష్టించారా అనే ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అనుమానాల వేళ అప్పట్లో సరిగ్గా శిక్ష అనుభవించని కారణంగా థక్సిన్‌కు ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కంబోడియా సెనెట్ అధ్యక్షుడు హున్‌సేన్‌తో థాయ్‌లాండ్ ప్రధాని, థక్సన్ కుమార్తె షినవత్ర ఫోనులో మాట్లాడటం సంచలనం రేపడంతో ఇటీవల అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం ఆమెను పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే.

## సంక్షిప్తంగా..

### 'ఆశ లేకపోతే.. జీవితం లేదు': డికె శివకుమార్



**బెంగళూరు, సెప్టెంబరు 9:** కర్ణాటకలో సిఎం మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఆశ లేకపోతే జీవితమే లేదంటూ ముఖ్యమంత్రి పదవిపై డికె తాజాగా ఓ సదస్సులో పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఇండియాటుడే కాంక్లేవ్ సౌత్2025లో డికె శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండో అర్ధభాగంలో ముఖ్యమంత్రి పదవి చేపడతారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికరంగా బదులిచ్చారు. నేరుగా సిఎం పోస్ట్ గురించి ప్రస్తావించకుండా 'దీనికి నేను జవాబు చెప్పను. కాలమే అన్నింటికి సమాధానం చెప్పాలి. చెబుతుంది కూడా. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతోనే జీవించాలి. ఆశ లేకపోతే జీవితమే లేదు' అని వ్యాఖ్యానించారు. అయితే, కర్ణాటకలో సమష్టి నాయకత్వం కొనసాగుతోందని డికె ఈ సందర్భంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండే తమకు అత్యున్నతమని అన్నారు.

### వరదబాధితులకు విరాళంగా బంగారం, వెండి

**చండీగఢ్, సెప్టెంబరు 9:** వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు వంటివి విరాళంగా ఇవ్వడం చూస్తుంటాం. కానీ ఓ గ్రామంలో ప్రజలు ఏకంగా బంగారం, వెండిని విరాళంగా ఇచ్చారు. వాళ్లే హర్యానాలోని నుహ్ జిల్లాలోని మేవాట్ ప్రాంతానికి చెందిన గ్రామస్తులు. ఇటీవల పంజాబ్‌ను భారీ వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. కొండ ప్రాంతాల్లో పడిన వర్షాల కారణంగా దాదాపు 2 వేల గ్రామాలు ప్రభావితమయ్యాయి. వారికి సాయం అందించేందుకు మేవాట్ గ్రామస్తులు ముందుకొచ్చారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు వారి శక్తి మేరకు సాయం అందించారు. కొందరు మహిళలు బంగారం, వెండిని కూడా విరాళంగా అందించారు. తలక్‌పురి గ్రామానికిచెందిన 75 ఏళ్ల రహీమితో సహా సోహ్నా బ్లాక్‌లోని నుహ్ గ్రామానికి చెందిన మరికొంతమంది మహిళలు కలిసి రూ.5 లక్షల విలువైన సుమారు 2 కిలోల వెండి, 20 గ్రాముల బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. దీంతోపాటు దుప్పట్లు, పొడి రొట్టెలు వంటి వాటిని కూడా ఆ గ్రామస్తులు సాయంగా పంపారు.

### 'ఆపరేషన్ సిందూర్'లో 400 మంది శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ వి నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ, జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయి. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్‌కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయి అని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్ర స్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు.

### నేపాల్ హింసపై నటి మనీషా కొయిరాలా ఆవేదన

**ముంబయి, సెప్టెంబరు 9:** పొరుగు దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తారస్థాయికి చేరింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం విధించిన నిషేధానికి వ్యతిరేకంగా చెలరేగిన నిరసనలు హింసాత్మకంగా మారి దేశాన్ని అట్టుడికిస్తున్నాయి. ఈ తీవ్ర పరిణామాల నేపథ్యంలో ప్రధాని కెపి శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన దుబాయ్‌లో ఆశ్రయం కోరినట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై భద్రతా కారణాలతో నిషేధం విధించడంతో ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. దీనికి ప్రభుత్వ అవినీతి కూడా తోడవడంతో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఈ నిరసనలు అనతికాలంలోనే హింసాత్మకంగా మారాయి. మంగళవారం నిరసనకారులు ఏకంగా పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించి నిప్పుపెట్టడంతో పరిస్థితి చేయిదాటిపోయింది. ఈ ఘర్షణల్లో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు, తన సొంత దేశంలో జరుగుతున్న హింసపై ప్రముఖ బాలీవుడ్ నటి మనీషా కోయిరాలా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ పరిస్థితులపై స్పందించిన మనీషా కోయిరాలా, ఇన్‌స్టాగ్రామ్‌లో రక్తపు మరకలతో ఉన్న ఒక బూటు ఫొటోను షేర్ చేశారు. ఇది కేవలం ఫొటో కాదు, నేపాల్‌లో జరుగుతున్న హింసకు సాక్ష్యం. ఇది చాలా భయంకరంగా ఉందని ఆమె ఆవేదన చెందారు.



అనంతపురం సభ ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన దృశ్యం

# అందరి కళ్లు చంద్రబాబు పప్పు.. బెల్లాలపైనే!

### అనంతకు ఏమైనా హామీలు ఇచ్చేనా?

### పి-4 తరహాలో పని చేస్తున్న ఆర్డిటి సమస్యపై స్పందించేనా?

### హంద్రీనీవా కింద పిల్ల కాలువలు, సాగునీటి పరిస్థితి ఏమిటి?

### నేడే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రాక

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇతర టీడీపీ నేతలందరూ బుధవారం అనంతపురంలో జరిగే సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభకు రానున్నారు. ఈ సభలో లక్షలాది మంది తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఇతర వర్గాలు హాజరయ్యే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి జన సమీకరణకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేశామని అనంతపురం సభ ద్వారా కూటమి ప్రభుత్వం చెప్పేందుకు సిద్ధమైంది. వామపక్ష పార్టీలు సూపర్ సిక్స్ పథకాల్లో అరకొర చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా చేయలేదని, మీరిచ్చిన హామీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శనాత్మకంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు, ఇతర వర్గాల వారికి చంద్రబాబు సర్కార్ మోసం చేసిందని, సూపర్‌సిక్స్ పథకాలు సరిగా అమలు చేయడం లేదని వైసిపి నేతలు కూడా విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో కడప మహానాడుకు రెట్టింపు స్థాయిలో 10వ తేదిన సూపర్ సిక్స్ విజయోత్సవ సభను 3.5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు గత వారం పదిరోజులుగా సన్నాహాలు చేస్తూ వచ్చారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప గుడి వద్ద అట్టహాసంగా మైదానంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తదితర ముఖ్యులు హాజరు కానున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అధికార పర్య టనలు ఖరారయ్యాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయు డు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో నేరుగా విజయవాడ నుంచి అనంత పురం వస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రమానికి చేరుకుని అక్కడి నుంచి హెలీ కాప్టర్ లో అనంత పు రంకు చేరుకో ను న్నారు. ఈ నేప థ్యం లో అనంత పురం లో జరిగే సూపర్ సిక్స్- సూపర్‌హిట్ విజ యోత్సవ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏమి హామీలు ఇస్తారు.. అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఈ సభ నిర్వహించడం ద్వారా జిల్లాకు మేలు జరుగుతుందని జిల్లా ఎమ్మెల్యేలు, నేతల వివిధ రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు. ముఖ్యంగా హంద్రీనీవా సుజల స్రవంతి పథకం విషయంలో కాలవ వెడల్పు, లైనింగ్ పనులను మూడు రోజుల్లోనే కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. లైనింగ్ పనుల వల్ల నీరు వృథా కాదన్న అభిప్రాయం ఉన్నప్పటికీ కాలువకు అటు ఇటు భూ గర్భ జలాలు ఇంకవని అభిప్రాయం రైతుల్లో ఉంది. నీరు వృథా కాకుండా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చేశామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతుంటే కుప్పంకు నీళ్ల తీసుకెళ్లేందుకే లైనింగ్ పనులు చేశారని, భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా హంద్రీనీవా ప్రధానకాలవను ఇంకా ఎక్కువ సామర్థ్యంతో నీరు వచ్చే విధంగా వెడల్పు వచ్చే విధంగా లైనింగ్ పనులు చేస్తే బాగుండేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం హంద్రీనీవా కాలవలకు పిల్ల కాలవలు తవ్వి చెరువులకు నీరు సంవృద్ధిగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు హంద్రీనీవా కింద పంట పొలాలకు, ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చేందుకు దశల వారీగా చర్యలు తీసుకోవాలని, అనంతపురం సభ ద్వారా సీఎం హామీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా హంద్రీనీవా పథకానికి అనుబంధంగా బిటిపి ప్రాజెక్టును, పేరూరు ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు తగిన నిధులు ఇచ్చేందుకు ఈ సభ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎం తగిన హామీ ఇవ్వాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. యాడికి కాలవ కింద కాలవలు తవ్వారని చివరి ఆయకట్టుకు నీరు పోకపోవడంతో కాలువలే పూడిపోయే పరిస్థితి నెలకొందని యాడికి కాలవ విషయంలో కూడా సీఎం శ్రద్ధ చూపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగు నీటి సౌకర్యాలపైన సీఎం స్పందించాలని అన్నదాతలు కోరుతున్నారు. అనంతపురం జిల్లాలో దశాబ్దాల కాలం నుంచి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం వద్ద సమస్య పెండింగ్‌లో ఉంది. ఈ సమస్యపై జిల్లా ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని కలిసి విన్నవించినా, ఇంత వరకు అతీగతి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ర్పభుత్వం ద్వారా పి-4 పథకం కింద పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, ఇతర సంస్థల ద్వారా దత్తత తీసుకునే కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.

## ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని, దాని చిహ్నాన్ని ఏ ఇతర సంస్థలు ఎవరూ వినియోగించరాదు

### - కౌన్సిల్ కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేది ఖిప్రెస్ కౌన్సిల్ చట్టం, 1978ఖి కింద ఏర్పాటు చేయబడిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క చట్టబద్ధమైన సంస్థని,ఇది భారతదేశంలో పత్రికా స్వేచ్ఛను కాపాడటం మరియు వార్తాపత్రికలు మరియు వార్తా సంస్థల ప్రమాణాలను నిర్వహించడం మరియు మెరుగుపరచడం అనే రెండు లక్ష్యాలతో ఏర్పాటు చేయబడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు వ్రాసిన డిఓ లేఖలో తెలియజేశారు.అంతేగాక ప్రెస్ కౌన్సిల్ సెక్రెటేరియట్ సూచ్నా భవన్, దిబీవీ కాంప్లెక్స్,లోధి రోడ్,న్యూఢిల్లీలో ఉందని దీనికి దాని తరపున పని చేయడానికి ఏ రాష్ట్ర శాఖ లేదా అధికృత/ఏ ఇతర సంస్థ లేదని ఆయన స్పష్టం చేశారు.ఇదే పేరును ఇతర ప్రెస్ సంస్థలు ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఆవిధంగా వినియోగించడం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క సంస్థాగత విలువను క్షీణింపజేయడమే కాకుండా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క ప్రత్యేక డొమైన్ మరియు శీర్షికను కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని డా.కకాడియా స్పష్టం చేశారు. కావున కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా మరే ఇతర సంస్థ అయినా ఖిప్రెస్ కౌన్సిల్ ఖి అనే పదాన్ని ఉపయోగించడం,చిహ్నం మరియు పేర్లు(అనుచిత వినియోగం నివారణ)చట్టం, 1950 లోని ఎంట్రీ 7() తో చదవబడిన సెక్షన్ 3 ను ఉల్లంఘించడమేనని న్యాయ వ్యవహారాల శాఖ అభిప్రాయపడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియా పేర్కొన్నారు. అందువల్ల దేశవ్యాప్తంగా "ప్రెస్ కౌన్సిల్" / లేదా దాని హిందీ సమానమైన పేరును ఉపయోగించి ఏదైనా స్థానిక లేదా ప్రభుత్వ సంఘం / సంస్థ యొక్క రిజిస్ట్రేషన్‌ను నిషేధించడానికి లేదా సరిదిద్దడానికి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియలేఖలో విజ్ఞప్తి చేశారు.

### నేటి నుంచి రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లకు హాల్టింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 9,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు సంబంధించిన హాల్టింగులు/స్టాపింగులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 10 నుంచి పునరుద్దరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే 137రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్లలో హాల్టింగులు/ స్టాపింగులను ఈ నెల 10న బుధవారం నుంచి పునరుద్దరించింది. వీటిలో రాయలసీమ జిల్లాల మీదుగా తిరిగే 46రైళ్లకు, ఆయా ప్రతిపాదిత 46రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచకొని పునరుద్దరించామన్నారు.

## వైద్యరంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో ప్రభుత్వం

## గవర్నర్ అబ్దుల్ నజీర్



ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్నాత కోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య రంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అన్నారు,.ఆరోగ్య విద్యలో అనేక సంస్కరణలు,నూతన వైద్యకళాశాలల ఏర్పాటు దిశలో విజయవంతంగా ముందుకు అడుగులు వేస్తోందని తెలిపారు.స్దానిక తుమ్మలపల్లి క్షేత్రయ్యగారి కళాక్షేత్రంలో మంగళవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవాల్లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వర్సిటీ కులపతి హోదాలో కీలక ఉపన్యాసం చేసారు.క్యాన్సర్ రహిత సమాజం కోసం తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో వైద్యవిశ్వవిద్యాలయ పరిధిలోని మెడికల్ కాలేజీల బోధనాస్పత్రుల్లో నిరంతరం పరిశోధనలు సాగుతున్నాయన్నారు.ఎటువంటి సంక్లిష్ట శస్త్రచికిత్సనైనా అందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు.తరుణ వ్యాధుల నియంత్రణ,క్షేత్రస్దాయి నుంచి ఆస్పత్రుల ఆధునీకరణ ఇతరంశాల్లో తమ ప్రభుత్వం ఒక స్దిర చిత్తంతో ఉందన్నారు. గ్రామీణ స్దాయిలో విలేజీ క్లినిక్‌ల ఏర్పాటు విస్తృతంగా సాగుతుందన్నారు.ఇక వైద్య విద్యలో ఆరోగ్య విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తుందని తెలిపారు.ప్రతి వైద్యకళాశాల బోధనాస్పత్రిలో ఆధునీక వైద్యచికిత్స విధానాల్లో శిక్షణ,అత్యాధునీక వైద్యపరికరాలు వినియోగం జరుగుతుందన్నారు.ఎటువంటి సంక్లిష్ట రోగ స్దితులకైన చికిత్స అందుతుందన్నారు.హృద్రోగం,కిడ్నీ,ఆర్థోపెడిక్,పిడియాట్రిక్స్ సేవలు లభిస్తాయన్నారు.

అంతర్జాతీయ గుర్తింపు ఉన్న వైద్యులు.బోధకులు,. శస్త్రచికిత్స నిపుణులు అందుబాటులో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన కార్డియో దోరాసిక్ సర్జన్ డాక్టర్ ఒపి యాదవకు డాక్టర్ ఆఫ్ సైన్స్ అవార్డుతో సత్కరించారు.27వ స్నాతకోత్సవానికి సంబందించి 53మందికి,28వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది వైద్యవిద్యార్థులకు పతకాలు, నగదు బహుమతులు అందజేసారు.కొందరు ఈ కార్యక్రమంలో గవర్నర్ నుంచి నాలుగు నుంచి ఆరు పతకాలు అందుకున్నారు.

## రైతులు ఆందోళన చేస్తే వ్యంగ్యంగా మాట్లాడతారా?

### వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 09 (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో వ్యవసాయ రంగా నికి చంద్రబాబు తెగులు పట్టుకుందని, రైతులకు యూ రియా సరిగా సరఫరా చేయ లేకపోతున్నారని, హంద్రీ నీవా నీటిని అనంతపురం జిల్లాలో చెరువులకు ఇవ్వ కుండా చిత్తూరు జిల్లా కుప్పానికి తీసుకెళ్లారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. దశాబ్దాల క్రితమే వ్యవసాయ దండగ అని ప్రకటించిన చంద్రబాబు పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నట్లు చెప్పారు. యూరియా కొరత, రైతు సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో అన్నదాత పోర్భ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి నరేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ శైలజా నాథ, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి , వైసీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారన్నారు.

### - ఇఒగా సింఘాల్ మళ్లీ రావడంతో..

## టిటిడిలో మలివిడత ప్రక్షాళనకు శ్రీకారం



**ప్రభాత వార్త ప్రతినిధి- తిరుమల:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వ హణాధి కారిగా ఆత్మస్థైర్యంతో, మొండి పట్టుతో ప్రభుత్వం ఆదేశించిన విషయాలను సమర్ధవంతంగా అమలుచేయడంలో ఒక ప్రత్యేకత చాటుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ మళ్ళీ ఇఒగా రావడమే ఓ బ్రాండ్‌గా టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. గతంలో ఆయన ఇఒగా 2017లో నియమితులైన తొలిసారిగా కేంద్రంలోని ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు సిఫార్సుతో టిటిడిలోకి రావడం,ఆయన పనిచేసిన నాలుగుసంవత్సరాల కాలంలో ఉద్యోగుల పక్షపాతిగా...సమస్యల పరిష్కారంలో సున్నితత్త్వంతో వ్యవహరించారనే చెబుతున్నారు. అప్పటి టిటిడి తిరుమల జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు, తిరుపతి జెఇఒ పోలా భాస్కర్‌ల సహకారంతో సమష్టి కృషితో కొన్ని నిర్ణయాలను అమలు చేయగలిగారు. టిటిడి పాలనలో సుప్రీమ్ అయిన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్,సభ్యులతో సఖ్యతగా వ్యవహరించి పలు కీలక విషయాలను ముందుకు నడిపించిన సమర్ధ అధికారిగా సింఘాల్ పేరుతెచ్చుకున్నాడు. 2019వ సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వడీ ంట్లు తగ్గడంతో ఆయా బ్యాంకుల్లో కాలపరిమితి ముగిసిన డిపాజిట్ల ద్వారా వెంకన్నకు రాబడి తీసుకువచ్చే దిశగా ఆయన ఆలోచనతో కొన్ని ప్రైవేట్ బ్యాంకుల్లో నగదు,బంగారు డిపాజిట్ చేయడానికి పథకం రచించారు.అధికవడ్డీరేటు ఇస్తారంటూ ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్‌లు చేయించేలా చూశారు. అయితే చివరకు విమర్శలు, ఆరోపణలు వచ్చినా ఒకటిరెండు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయించారు. దీనిపై అటు టిటిడి ఉద్యోగులు ఇటు ప్రజలకు ఎక్కడా సమాచార లోపం రానీయకుండా సానుకూల ధోరణితో సింఘాల్ ముందుకు నడిచాడు. 2019 మే నెలలో అప్పట్లో రాష్ట్రంలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికిపైగా ఆయన ఇఒగా కొనసాగారంటే సింఘాల్ పని తీరు ఏ పాటిదో అర్థమవుతుంది. 2019లోనే టిటిడి తిరుమల ఆలయంతోబాటు అనుబంధ ఆలయాల్లో సుదీర్ఘకాలంగా వయసుభారంతో అర్చకత్వం కొనసాగించిన ప్రధాన అర్చకులతో బాటు అర్చకులను పదిమంది వరకు పదవీ విరమణ చేయించి వారికి బెనిఫిట్స్ ఖాతాల్లో జమచేయించాడు. ఈ విషయంలో మాజీ ప్రధాన అర్చకులు ఏకంగా న్యాయ స్థానాన్ని ఆశ్రయించినా, పలు రకాల ఆరోపణలు చేసినా సింఘాల్ బేఖాతర్ చేశారు. ఆ తరువాత అర్హత, అనుభవం ఉన్న అదే వంశస్థులైన అర్చకులను ప్రధానఅర్చకులుగా నియమించడంలో ఇఒగా ఈయన సఫలీకృతులు కాగలిగారు.

### దసరా మహోత్సవాలకు సిఎం నారా చంద్రబాబు నాయుడికి ఆహ్వానం

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడిని దేవస్థానం ఉన్నతాధికారులు, అర్చకులు ఆహ్వానించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్‌తో పాటు అర్చకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి. ఈ సారి దసరా నవ రాత్రులు 11రోజులు వచ్చాయి. ఈ నేప థ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారు.. 11 అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదీకాక ఈ ఏడాది దసర నవరాత్రుల వేళ.. విజయవాడ వేదికగా విజయవాడ ఉత్సవ్ నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు విరాళమిచ్చాడు. మంగళవారం ఉదయం రాజమండ్రికి చిరంజీవి తలారి హాశితశ్రీఐశ్వర్య విరాళాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు డిడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డుసభ్యుడు జ్యోతులనెహ్రూ పాల్గొన్నారు.

## మీ సేవలు అపురూపం

### - కూరగాయల దాతలను అభినందించిన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలో అన్నప్రసాదాలు మరింత నాణ్యతగా రుచికరంగా అందిస్తూ ,భక్తుల సంతృప్తిని టిటిడి పొందగలిగిందని, ఇందుకు కూరగాయల దాతల సహకారం కూడా ప్రధానమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. 24మంది దాతలు 25 రకాల కూరగాయలు అందిస్తుండటం అపురూపమన్నారు. మీ సేవలు టిటిడి ఎన్నటికీ మరచిపోదన్నారు. అన్నప్రసాద సేవలందించి భక్తుల మన్ననలు అందుకోవడానికి తోడ్పడుతున్న కూరగాయల దాతల సేవలు అమూల్యమైనవని అన్నారు. బ్రహ్మోత్సవాల ముందు ఆనవాయితీగా కూరగాయల దాతలను ఆహ్వానించి సన్మానించడం పరిపాటి. మంగళవారం తిరుమలలో అన్నమయ్యభవనంలో కూరగాయల దాతలతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల దాతలు సేవలను ప్రత్యేకంగా ఆయన కొనియాడారు. అన్నప్రసాదం విభాగం అధికారులు డైనమిక్ మ్యాపింగ్ ద్వారా వివిధ రకాల కూరగాయలను దాతల నుండి సేకరించాలన్నారు. దాతలతో వాట్సాప్‌గ్రూప్ ప్రారంభించి మరింత ఉపయోగకరంగా సేవలందుకోవాలని సూచించారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో రోజుకు 10టన్నులు కూరగాయలు అవసరం ఉంటుందని, దాతలు సరఫరాచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,అన్నప్రసాదం ఎఇఒ శివశంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శ్రీవారి ప్రసాదాలు, శేషవ్రస్తంతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ అభివృద్ధికే సమష్టి కృషి

### - సిఎం రేవంత్ విజన్‌తో పనితీరు - తెలంగాణ మంత్రి పొన్నం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాత వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆశయమని, అందుకు అనుగుణంగా అందరూ కలిసి సమష్టిగా కృషి చేస్తున్నామని తెలంగాణమంత్రి పొన్నం ప్రభాకర్‌తెలిపారు. ఒక విజన్‌తో రేవంత్ ముందుకు వెళుతున్నారని అన్నారు. తెలంగాణప్రజలు సంతోషంగా ఉన్నారని, సకాలంలో వర్షాలతో పుష్కలంగా జలాశయాల్లోకి నీరు రావడంతో రైతాంగం ఆనందంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రజలకు అన్ని విధాలా మంచిచేసేందుకే కాంగ్రెస్ కృషి అన్నారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన పొన్నం ప్రభాకర్ విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పదేళ్లలో కెసిఆర్ తెలంగాణను అభివృద్ధిచేశారు

### - తిరుమలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** గత పదేళ్ళలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా బిఆర్‌ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణను అభివృద్ధిచేశారని ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని మల్టీనేషనల్ కంపెనీలన్నింటినీ కెటిఆర్ హైదరాబాద్‌కు తీసుకువచ్చాడని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా పరిస్థితి బాగోలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్‌రంగంలో దేశంలోనే మొదటిస్థానంలో హైదరాబాద్ ఉండేదని, ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ఆంధ్రలో ఆస్తులు అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవాళ్ళని, ఇప్పుడు తెలంగాణ వాళ్ళు ఏపిలో ఆస్తులు కొంటున్నారని అన్నారు. వ్యాపారాలు మొదలుపెడుతున్నారన్నారు. మొత్తం సీన్ రివర్స్ అయ్యిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబునాయుడు బాగా అభివృద్ధి చేస్తున్నాడన్నారు. తెలంగాణాలో మళ్ళీ కెసిఆర్ వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటానన్నారు. గత ఏడాది వచ్చినపుడు యూనివర్సిటీలు కావాలని స్వామివారిని వేడుకున్నానని గుర్తుచేశారు.నా కోరిక మన్నించి దేవుడు నాకు దేశంలోనే మూడు పెద్ద డీమ్డ్ యూనివర్సిటీలను ఇచ్చి నడిపిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఆయన మంగళవారం తిరుమల పర్యటనలో టిటిడి నిబంధనలకు విరుద్ధంగా ఆలయం ముందు రాజకీయవ్యాఖ్యలు చేయడం దుమారం రేపుతోంది. మంగళవారం ఉదయం కుటుంబంతో కలిసి శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలో ఇద్దరు వేర్వేరు పార్టీల తెలంగాణ ప్రజాప్రతినిధులు కలిసి రావడం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకే సమయంలో ఆలయంలో క్యూలైన్లలో కలుసుకున్నారు.

## శ్రీవారి సేవలో మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళ క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆమె ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనంచేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. వైఎస్ఆర్ కడపజిల్లాకుచెందిన ఈమె ఎడమచేతి స్పిన్నర్, బ్యాటర్‌గా ఇటీవల శ్రీలంకలో జరిగిన మహిళల వన్డేసిరీస్‌లో పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులందుకున్నానని, తనకు విజయాలు కలగాలని వేడుకున్నానన్నారు.

## కుటుంబసభ్యుల చెంతకు ఒంటరిమహిళ



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అనాదిగా,ఒంటరిగా తిరుగుతున్న ఓ మహిళను తిరుమల 1టౌన్ పోలీసులు కనుగొని ఆమెను సురక్షితంగా కుటుంబసభ్యులకు అప్పగించారు. మంగళవారం ఉదయం తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్ మోహన్‌నాయుడు, సిబ్బంది స్వాతి(38)ని అప్పగించారు. విశాఖపట్నం జిల్లా గాజువాక అక్కిరెడ్డిపాళెంకు చెందిన స్వాతి కొంతకాలంగా తిరుమలలోనే ఉంటుంది. కుటుంబసమస్యలతో ఆమె భర్తనుండి దూరమై పదిరోజులుగా తిరుమలలో సంచరిస్తోంది. పోలీసులు నాకాబందీలో ఆమెను గమనించి చేరదీశారు. ఆప్యాయంగా పలకరించి వివరాలు రాబట్టి మంగళవారం ఆమెను కుటుంబసభ్యులకు అప్పగించారు.

# మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం: ఎంపి బాలశౌరి



**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం కాబోతుంది. మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరీ ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించారు. ఢిల్లీలో లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ చైర్మన్ హోదాలో వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్. రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే మంత్రిత్వ శాఖ విధి విధానాల గురించి చర్చించిన లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ చైర్మన్ బాలశౌరి, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని పలురైల్వే అంశాలను రైల్వే బోర్డ్ చైర్మన్ దృష్టికి తేవడం జరిగింది. కృష్ణా జిల్లా ప్రజలచిరకాల వాంఛ అయిన మచిలీపట్నం రేపల్లె రైల్వే నూతన లైను గురించి రైల్వే బోర్డు చైర్మన్ తో చర్చించడం జరిగింది. ఈ నూతన రైలు మార్గం కోసం గతంలో అనేక ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయన్నారు. ఈ మార్గం వలన కోల్ కతా నుండి చెన్నై వెళ్ళే రైళ్ళువిజయవాడ జంక్షన్ మీదుగా వెళ్ళకుండా, మచిలీపట్నం మీదుగా వెళ్ళడానికి అవకాశం కలుగుతుందని, ఈ మార్గం గుండా రైళ్ళు ప్రయాణిస్తే 70 కిలో మీటర్ల మేరకు దుర్గం తగ్గడంతో బాటు, విజయవాడ జంక్షన్ పైన రైళ్ళ ట్రాఫిక్ భారం కూడా కొంతమేరకు తగ్గుతుందని, ప్రయాణ సమయం కలిసి రావడంతో బాటు సరుకు రవాణా ఖర్చులు కుడా గణనీయంగా తగ్గుతాయని తెలపడం జరిగింది, త్వరలో పూర్తి కానున్న మచిలీపట్నం పోర్టు నుండి కుడా సరుకుల రవాణాను తక్కవ ఖర్చుతో చేయవచ్చని చైర్మన్ కు ఎంపి వివరించారు. తీరప్రాంతంలో అత్యంత ముఖ్యమైన కోస్టల్ లైనుగా ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని, ప్రధానంగా మచిలీపట్నం పోర్టుకు సరుకు రవాణాలో కీలక మార్గం కాబోతుందని వివరించడం జరిగింది. ప్రతిపాదిత కోస్టల్ రైల్వే కారిడార్ లో ( నరసాపూర్ - మచిలీపట్నం - రేపల్లె - నిజాంపట్నం - బాపట్లలను కలుపుతూ ) ఇది ముఖ్యమైన పాత్ర వహిస్తుందని, అందువలన సదరు మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం యొక్క డి.పి.ఆర్ తయారిని వెంటనే పూర్తిచేసి పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయవలసినదిగా ఎంపి కోరారు. కృష్ణా జిల్లా ప్రజల నుండి వస్తున్న అనేక విజ్ఞప్తుల మేరకు, మరియు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి గాను, రామవరప్పాడు, గూడవల్లి, తెన్నేరు, పెడన, మచిలీపట్నం లో పెడన, మెడికల్ కళాశాల, బందరు పోర్ట్ మరియు గుడివాడ గేట్ల వద్ద నూతనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు ప్రతిపాదనలను రైల్వే బోర్డు చైర్మన్ కు ఎంపి బాలశౌరి అందచేశారు. ఇవన్నికూడా కృష్ణా జిల్లాలో ట్రాఫిక్ సమస్యలకు తగ్గించడానికి సరైన పరిష్కారంగా నిలుస్తాయని వివరించారు. కృష్ణా జిల్లా ప్రజలు ఎప్పటినుండో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు. దీనిగురించి చైర్మన్ తో మాట్లాడుతూ గతంలో నర్సాపురం నుండి కొన్ని బోగీలు, మచిలీపట్నం నుండి కొన్ని బోగీలు గుడివాడలో కలిపి తిరుపతికి వెళ్ళేవారని, అందువలన తిరుపతి వెళ్ళే ప్రయాణికులకు ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు అసౌకర్యంగా ఉంటుంది అని, లగేజిని తీసుకు వెళ్ళడం, ప్లాట్ ఫారం లు మారడం ఇబ్బందికరంగా ఉందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజూ తిరిగేలాగున ఒక రైలు ఏర్పాటు చేయాలని చైర్మన్ ను కోరడంజరిగింది.

# దసరా ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



దసరా ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్, ఇఒ వికె శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ సిఎం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించగా, వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు. కమీషనర్, ఇఒ లు సిఎంకు ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించాలని కోరారు. దుర్గమ్మ ఆలయంలో భక్తులకు వైద్య సేవలందించడానికి ఇద్దరు వైద్యులను కేటాయిస్తూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. భక్తులకు సేవలందించడానికి ఇద్దరు అర్హత కలిగిన ఎంబిబిఎస్ వైద్యులను కేటాయించాలని ఇఒ వికె శీనా నాయక్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖకు లేఖ రాశార. ఆ మేరకు వైద్య ఆరోగ్య శాఖ డా సురేష్‌బాబు, డా ఉదయకృష్ణ లను డిప్యుటేషన్‌పై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఘాట్‌రోడ్డుపై, కనకదుర్గానగర్‌వైపు కూడా అంబులెన్సులు ఇప్పటికే సిద్ధం చేశామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికిదుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోను ఎఇవో రమేష్‌బాబు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# గణనాధునికి 'మహానందీశ్వరుని' పట్టువస్త్రాలు సమర్పణ



శ్రీమహానంది దేవస్థానం తరపున కాణిపాకం స్వామివారికి పట్టు వస్త్రసాలను తీసుకువస్తున్న ఈఓ శ్రీనివాస్‌రెడ్డి,కాణిపాకం ఈఓ పెంచల కిషోర్, అధికారులు,అర్చకులు.

**కాణిపాకం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మహానంది శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు మంగళవారం శ్రీమహానంది దేవస్థానం ఈఓ ఎన్. శ్రీనివాస్ రెడ్డి , ఆలయ అధికారులు కాణిపాకం ఆలయం ఈఓ ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిది: గృహం నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు.

అలాగే మహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను,

ప్రసాదాలను అందజేశారు.

ఈకార్యక్రమంలో శ్రీమహానంది దేవస్థానం ఏఈఓ మధు సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు,

టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# తిరుపతిలో జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్ నిర్వహించడం చరిత్రాత్మకం

## - కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** తిరుపతిలో సెప్టెంబరు 14,15వ తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహించడం దేశ చరిత్రలోనే ఏపీ రాష్ట్రానికి చారిత్రాత్మక ఘట్టమని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ కాన్ఫెరెన్స్ దిగ్విజయంగా నిర్వహించుటకు లైజన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించుటపై దిశా నిర్దేశం చేశారు. ఈ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫెరెన్స్ మన రాష్ట్రం మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా జరుగుందని, దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చు ప్రముఖులకు ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారులకి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వచ్చు ప్రముఖులతో ఎలా వ్యవహరించాలనే విషయాలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ కార్యాలయపు సిబ్బంది, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్, ప్రోటోకాల్ డెప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, ముఖ్యంగా యూరియా దొరక్క వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం మంగళవారం వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు ఆందోళన కార్యక్రమాలు జరిగాయి., పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తరలి వచ్చారు. దాదాపు ప్రతి నియోజకవర్గంలో నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం సందర్భంగా పోలీసులు కొన్ని షరతులు విధించడంతో కొన్ని చోట్లు వైకాంగ్రెస్ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేసారు. తాము చేపట్టింది శాంతియుత కార్యక్రమమని ఆ పార్టీ శ్రేణులు వ్యాఖ్యానించాయి. పోలీసులు తమపై అత్యుత్సాహం ప్రదర్శించారని ఆ పార్టీ న ా య ్ ు ం ్ ు ల ు ఆరోపించారు. నందిగామ, విజయవాడలోని కొన్ని డివిజన్లో అన్నదాత పోరు ఆందోళన పోలీసులతో వైకాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. రైతులతో కలిసి రాష్ట్రంలోని అన్ని ఆర్డీఓ కార్యాలయాలకు వెళ్లి, ఆర్డీఓలకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ రంగంలో సంక్షోభం మొదలైందని.. విత్తనాలు మొదలు, పంటలు అమ్ముకునే వరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైయస్సార్‌సీపీ స్పష్టం చేసింది. ఇప్పుడు సాగు సీజన్ ఆరంభమైనా ఎక్కడా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రోజంతా క్యూలో నిల్చున్నా, ఒక్క బస్తా కూడా దొరకడం లేదని.. బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో బస్తాపై రూ.300కు పైగా ఎక్కువ వసూలు చేస్తున్నారని వైయస్సార్‌సీపీ వెల్లడించింది. ఇంత కఠోర వాస్తవాలు కళ్ల ముందే కనిపిస్తున్నా, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ బొంకుతోందని ఆక్షేపించింది. అందుకే రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపింది.

# ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని, విద్య, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ఖండాంతరాలు దాటిన ప్రవాసాంధ్రులు మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు రోజుల పాటు జర్మనీలోని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశంలోని ఫ్రాంక్ ఫర్ట్ లో ఉన్న భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించి, భారత కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ అయ్యారు. జర్మనీలో నివశిస్తున్న తెలుగువారి యోగ క్షేమ సమాచారాలను, అక్కడ తెలుగు ఎన్నారైలకు ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. యన్ ఆర్ ఐల అభివృద్ధికి ఏ పీ యన్ ఆర్ టి విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో జర్మన్ పెట్టుబడుల అవకాశాలపై మంత్రి శ్రీనివాస్ కాన్సులేట్ జనరల్ బృందంతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంతోపాటు, ఇతర ప్రాధాన్య రంగాల్లో కూడా జర్మన్ పెట్టుబడులకు అవకాశాలను మంత్రి చర్చించారు. జర్మనీలో పలు కంపెనీలలో సిఇవోలు గా కీలక స్థానాలలో ఉన్న పలువురు ప్రవాసాంధ్రులు ఈ సమావేశంలో పాల్గొని విలువైన సూచనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు అందిస్తుందని భరోసా మంత్రి బరోసానిచ్చారు.



జర్మన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై అక్కడి కాన్సులేట్ జనరల్ బృందంతో సమీక్షిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఈ సమావేశంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు ప్రభంజన్, ఉపాధ్యక్షులు సూర్య వెలగ, జవ్వాజి గ్రూప్ సి ఇ వో కృష్ణ జవ్వాజి, ప్రవాసాంధ్రులు సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల, నరేష్ కోనేరు, పవన్ కుర్రా, శివ బాతల, వంశీ కృష్ణ దాసరి, పాల్గొన్నారు.

# రైతు ద్రోహి జగన్ రైతు బాంధవుడు సిఎం చంద్రబాబు

## గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** రైతుల పట్ల జగన్ ముఠా చూపిన వైఖరి అసలు రైతు శ్రేయస్సు కోసం కాదని, కేవలం మొసలి కన్నీరు కారుస్తూ మోసం చేసిన పాలన అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిన వాస్తవం, జగన్ పాలన రైతులపై ఎలాంటి ద్రోహం జరిగిందో స్పష్టంగా చెబుతోందని ఆయన అన్నారు. పల్లా మాట్లాడుతూ"జగన్ దృష్టి ఎప్పుడూ రైతుపై కాదు, మాఫియాలపై. ఇసుక మాఫియా, మద్యం మాఫియాలకు అండగా నిలిచి రైతు సమస్యలను విస్మరించాడు. వేలాది ప్రాణాలు తీసిన విషపూరిత మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల పేరుతో కొత్త నాటకాలాడుతున్నారు. కానీ రైతులు జగన్ దగా ఎప్పటికీ మర్చిపోరు" అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన"ఈ ఖరీఫ్ సీజన్‌లోనే ఏకంగా 7 లక్షల టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇది జగన్ పాలనలో కంటే లక్ష టన్నులు ఎక్కువ. రైతు భరోసా పేరుతో జగన్ ఇచ్చింది కేవలం 7,500 మాత్రమే. కానీ చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ ద్వారా 14,000 అందించారు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతు ద్రోహి? సమాధానం రైతులే చెబుతున్నారు" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలోనూ కూటమి రికార్డు సృష్టించిందని ఆయన తెలిపారు. "జగన్ పాలనలో కేవలం 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, రూ 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 68 లక్షల టన్నులు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ 18 వేల కోట్లు జమ చేసింది. ఇదే రైతు పట్ల నిజమైన నిబద్ధత" అని పల్లా గారు స్పష్టం చేశారు. ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, పావలా వడ్డీ రుణాలు అన్నీ జగన్ పాలనలో రైతులకు ద్రోహంగా మారాయని పల్లా గారు ఆరోపించారు."చంద్రన్న 90 శాతం సబ్సిడీ ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దు చేసి, పావలా వడ్డీ రుణాలను నిలిపివేసి రైతులపై భారం మోపింది జగన్ ప్రభుత్వం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2014-19 మధ్య చంద్రన్న రూ.71 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే పెట్టాడు. కొత్త ప్రాజెక్టు ఏదీ ప్రారంభించలేదు" అని విమర్శించారు."అన్నమయ్య ప్రాజెక్టు విషాదానికి, ఇసుక మాఫియాకు 43 మంది ప్రాణాలు బలైపోయారు. రైతు కోసం కాకుండా మాఫియాకు అండగా నిలిచిన ప్రభుత్వం జగన్‌దే. రైతు పట్ల నిబద్ధతతో వ్యవహరించిన నాయకుడు ఒక్కరే..చంద్రబాబు నాయుడు " అని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ముద్రగడను కలిసిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

**గండేపల్లి సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త) :** మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం స్వగృహం కిర్లంపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ కలిసి ఆరోగ్య పరిస్థితి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో వీరి ఇద్దరి కలయిక జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. కిర్లంపూడి లో ముద్రగడ పద్మనాభం నివాసానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే వర్మ కు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సాదరంగా స్వాగతం పలికారు. పిఠాపురం నియోజకవర్గ టిడిపి నేతలను మాజీ ఎమ్మెల్యే వర్మ ముద్రగడ పద్మనాభం కు పరిచయం చేశారు. ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును మాజీ ఎమ్మెల్యే వర్మ కలవడంతో రాజీకీయా వర్గాల్లో ఆసక్తి చర్చ జరిగింది. ఇటీవల కాలంలో జరుగుతున్న రాజీకీయ పరిణామాల్లో ముద్రగడ, వర్మ కలియక భవిష్యత్‌లో ఏమి జరుగుతుందోనని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# తురకపాలెంలో చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 9:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామాన్ని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం మంగళవారం సందర్శించి, ఇన్ఫెక్షన్ కారణాలను విశ్లేషించి చేపట్టిన నియంత్రణ చర్యలను సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ నిపుణుల బృందం గ్రామంలోని ఆరోగ్య పరిస్తితిని పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాల కారణాలను పరిశీలిస్తున్నారన్నారు. ఇంటింటికి నిర్వహించిన సర్వేలో సేకరించిన రక్త నమూనాలో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్సలు అందించడంతో పాటు , మందులు , సూచనలు ఇవ్వడం జరిగిందని , అవసరమైన వారికి అధునాతన స్కాన్ల కోసం జీజీహెచ్ రిఫర్ చేస్తున్నారన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల బృందం, ప్రైవేట్ ఆసుపత్రుల సంక్రమణ వ్యాధి నిపుణులతో కలిసి కేసు షీట్లు పరిశీలిస్తూ మరణాల కారణాలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్లు గ్రామంలో నిధి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, చుట్టుపక్కల శుభ్రత, భద్రమైన ఆహార అలవాట్లపై గ్రామస్తులకు నిరంతరం విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. అదే విధంగా అసాధారణ మరణాల కారణాలను పలు రాష్ట్రాల వైద్య ఆరోగ్య అధికారులు విశ్లేషిస్తు న్నారని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తున్నారన్నారు.

# వైఎస్సార్సీ ఒక విషవృక్షం : మంత్రి సుభాష్

**సచివాలయం,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త :** విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఒసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటల తీరుతో అర్థమవుతుందన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టంచేశారు. ఫోటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని, తమకు వారిలా ఫోటోల పిచ్చిలేదని మంత్రి తెలియజేశారు. ఫోటోల పిచ్చితోనే 11స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు. బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 12న విజయవాడలో బిసి మంత్రులు, శాసనసభ్యులతో సమావేశం కూడా నిర్వహిస్తున్నామన్నారు. సా ్థనిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. బిసిలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టి బలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబునాయుడు కే దక్కుతుందని మంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. యూరియా పై కూడా రైతుల్లో అనవసర భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ళ పాలనలో ఏటా సగటున 5లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోనికి తెచ్చామని ఆయన వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712టన్నులు, ఈనెలలో 94,482టన్నులు సరఫరా చేశారన్నారు.

# సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటుపడాలి

## ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ

**విజయవాడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మహా విద్య ఉపాసకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహోత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు.

# అణుశక్తి వినాశ కారేకాదు,అత్యంత ప్రయోజనకారి

## - విజయవాడలో అణుశక్తి వినియోగాలను వివరించే ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శన



విజయవాడలో అణుశక్తి వినియోగాలను వివరించే ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థినీ,విద్యార్థులు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల విద్యార్థులు శాస్త్రవేత్తలతో కలిసి అణుశక్తి వినియోగాలను వివరించే ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. తమిళనాడులోని కల్ప క్కం ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అట మిక్ రీసెర్చ్ నిపుణుల ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వ్యవసాయం, వైద్యం, అంతరిక్షం, రక్షణ రంగాల్లో అణుశక్తి వినియోగంపై స్పష్టమైన అవగాహన కల్పించడమే దీని లక్ష్యమని విద్యార్థులు ప్రదర్శనంశాలను వివరిస్తూ తెలిపారు. కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఈ ప్రదర్శనకు సమన్వయాన్ని అందించింది. వైద్యంలో అణు సాంకేతిక వినియోగం: క్యాన్సర్ చికిత్సలో ఇప్పటికీ అనేక రోగులు కీమోథెరపీ వాడకం వల్ల జుట్టు ఊడిపోవటం, బలహీనత వంటి దుష్ప్రభావాలను ఎదుర్కొంటున్నారు. దీనికి పరిష్కారంగా బాబాట్రాన్ పరికరంను ప్రదర్శనలో చూపించారు. ఈ పరికరంలో ఉండే కోలిమీటర్ సాంకేతికత వల్ల క్యాన్సర్ కణితిపై నేరుగా చికిత్స చేయవచ్చు. దీంతో ఆరోగ్యకర కణాలు ప్రభావితం కావు. రోగికి అనవసరమైన బలహీనత రాదు. వ్యవసాయం, ఆహార భద్రతలో అణుశక్తి: వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార పదార్థాలను ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం పెద్ద సవాలుగా ఉంటుంది. దీని పరిష్కారం గామా ఛాంబర్ పరికరం. గామా కిరణాల సాయంతో ధాన్యాలు, పండ్లు, కూరగాయలు చెడిపోకుండా ఎక్కువకాలం నిల్వ చేయవచ్చు. దీని వల్ల రైతులకు అధిక లాభం, వినియోగదారులకు భద్రత కలుగుతుంది. అలాగే గామా కంపాక్ట్ పరికరం రక్తాన్ని శుద్ధి చేయడంలో విస్తృతంగా ఉపయోగపడుతుందని విద్యార్థులు వివరించారు. రక్షణ, అంతరిక్ష రంగాల్లో అణు సాంకేతికత: ప్రదర్శనలో న్యూక్లియర్ రియాక్టర్ పనితీరు, అణుఇంధనం ఉత్పత్తి, ప్రోటోటైప్ బ్రీడర్ రియాక్టర్లు వంటి సాంకేతిక అంశాలను ప్రదర్శించారు. రక్షణ రంగంలో అణుశక్తి ఆధారిత పరికరాల ప్రాముఖ్యతను కూడా వివరించారు. అంతరిక్ష పరిశోధనల్లో దీని ఉపయోగం వల్ల కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుందని శాస్త్రవేత్తలు చెప్పారు.

# రైల్వే ఎడిఆర్ఎంల నియామకం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 9,ప్రభాతవార్త** రైల్వేలో పనిచేస్తున్న పలువురు అధికారులకు అదనపు డిఆర్ఎంలుగా నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈశాన్య రైల్వే జోన్‌లో పనిచేస్తున్న ఐఆర్‌టిఎస్ అధికారిణి నీతును లక్నో అదనపు డిఆర్ఎంగా అలాగే ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో హైదరాబాద్ ఏడిఆర్ఎంగా పనిచేస్తున్న కె ముత్యాల నాయుడును సికింద్రాబాద్ ఏడిఆర్ ఎంగా బదిలీ చేసి ఆయన స్థానంలో దక్షిణ మధ్య రైల్వేలో ఎస్ఏ గ్రేడ్ హోదాలో పనిచేస్తున్న ఐఆర్ఎస్ఇ అధికారి డిఎస్ రామారావును హైదరాబాద్ డివిజన్‌లో అదనపు డిఆర్ఎంగా నియమించారు.

# సమాచార శాఖలో ఆరుగురు ఎడిలకు డిడిలుగా పదోన్నతులు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార శాఖ(ఐఅండ్‌పీఆర్)లో సహాయ సంచాలకులుగా(ఏడీ)లుగా పని చేస్తున్న ఆరుగురికి పదోన్నతి లభించింది. ఐఅండ్‌పీఆర్‌లో పి.వెంకటరాజు గౌడ్, ఎం.భాస్కరనారాయణ, ఎన్.వేలాయుధం, పి.వేణుగోపాలరెడ్డి, డి.రమేష్, ఎల్.రమేష్‌లు ఇప్పటివరకు ఏడీలుగా ఉన్నారు.

10-09pg10 12 ONG_10-09pg10.qxd 9/9/2025 10:49 PM Page 1



## టీమిండియాకు షాక్
# ఒక్కొక్కరూ ఔట్
### 4 నెలల్లో ఐదుగురు రిటైర్మెంట్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర కొనసాగుతోంది. నాలుగు నెలల్లో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ ఈ ఏడాది జనవరి 10న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు. అలాగే భారత వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇక భారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లి కూడా టీ20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లి కూడా టీ20 ప్రపంచ



కప్ 2024 తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. తాజాగా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈ నెల 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో, చివరి టెస్ట్ డిసెంబర్‌లో, చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.





### ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్
# క్వార్టర్ ఫైనల్స్‌కు నిఖత్ జరీన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన మహిళల 51 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన యుమా నిషినాకాను 5-0 తేడాతో ఓడించింది. 29 ఏళ్ల ఆమె తొలి రౌండ్‌లో ఉత్సాహభరితమైన సవాలును ఎదుర్కొంది కానీ నిషినాకా తన లయకు అంతరాయం కలిగించలేకపోయింది. జపాన్ బాక్సర్ మితిమీరిన క్లించింగ్‌కు రెండు పెనాల్టీ పాయింట్లు కూడా అందుకుంది. ఇది ఈ సంవత్సరం నిఖత్ యొక్క మొదటి అంతర్జాతీయ పోటీలో విజయం. కాగా మరో ముగ్గురు భారత మహిళా బాక్సర్లు పోడియం చేరుకోవడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉన్నారు. పురుషుల ఈవెంట్ 60 కిలోల విభాగంలో సచిన్, 75 కిలోలలో సుమిత్, 90+ కిలోల విభాగంలో నరేందర్ అందరూ తమ తమ పోటీలలో ఓడిపోవడంతో వారి ప్రచారం ముగిసింది. సచిన్ 1-4 తేడాతో కజకిస్తాన్‌కు చెందిన బిబార్స్ జెక్సెన్ చేతిలో ఓడిపోయాడు, సుమిత్ బల్గేరియాకు చెందిన రామి కివాన్ చేతిలో 0-5 తేడాతో, నరేందర్ 1-4 తేడాతో ఇటలీకి చెందిన డియెగో లెంజీ చేతిలో ఓడిపోయాడు. మహిళల 65 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో, నీరజ్ ఫోగట్ ఇంగ్లాండ్‌కు చెందిన సచా హిక్కీపై ధైర్యంగా పోరాడింది. కానీ 2-3 తేడాతో ఓడిపోయింది. నిఖత్ జరీన్ ఈ పోటీలో ముందుండడంతో, 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకోవడం రికార్డని చెప్పవచ్చు.

### వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్..
# క్వార్టర్ ఫైనల్స్‌కు జైస్మిన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ అస్తానా బంగారు పతక విజేత, భారత్ బాక్సర్ జైస్మిన్ లంబోరియా రెండుసార్లు ఒలింపియన్ బ్రెజిల్‌కు చెందిన జుసిలెన్ సెర్క్వేరా రోమియుపై ఆధిపత్య విజయంతో క్వార్టర్ ఫైనల్ స్థానాన్ని బుక్ చేసుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 57 కిలోల విభాగంలో జైస్మిన్ రోమియోను మట్టి కరిపించింది. భారత బాక్సర్ గట్టి పోరాటం తర్వాత విజయం సాధించింది. లివర్‌పూల్‌లో, జైస్మిన్ మూడు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి 5-0 తీర్పును సాధించింది. దీంతో ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఇక ప్రపంచ బాక్సింగ్ కప్ రజత పతక విజేత అభినాష్ జామ్వాల్ కూడా పురుషుల 65 కిలోల రెండవ రౌండ్‌లో మెక్సికోకు చెందిన హ్యూగో బారన్‌పై 5-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని సజీవంగా ఉంచుకున్నాడు.

అయితే, మహిళల 54 కిలోల బరువు విభాగంలో సాక్షి 16వ రౌండ్‌లో టర్కీకి చెందిన హాటిస్ అక్బాస్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోవడంతో ఆమె ముగింపు పలికింది. పురుషుల 80 కిలోల విభాగంలో జోర్డాన్‌కు చెందిన హుస్సేన్ ఇయాషైష్‌ను ఓడించి భారత్‌కు చెందిన లక్ష్య చాహర్ క్లినికల్ ప్రదర్శనతో 16వ రౌండ్‌కు చేరుకున్నాడు. లక్ష్య దూకుడుగా బౌట్‌ను ప్రారంభించినా జోర్డాన్ ఆటగాడు రెండవ రౌండ్‌లో అంతరాన్ని తగ్గించగలిగాడు. అయితే, మూడవ రౌండ్‌లో భారత ఆటగాడు 5-0 ఆధిక్యతతో విజయం సాధించాడు.

### గ్రాండ్ స్విస్: పసికూన చేతిలో
# గుకేష్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025, చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా చేతిలో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలన ఓటమి చెందాడు. గ్రాండ్ స్విస్‌లో 5వ రౌండ్‌లో మిశ్రా చేతిలో పరాభవం చెందాడు. 16 ఏళ్ల మిశ్రాతో జరిగిన మ్యాచ్‌లో గుకేష్ డ్రాతో సరిపెట్టుకోకుండా, విజయం కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు. అమెరికన్ అయిన మిశ్రా 12 సంవత్సరాల, 4 నెలల, 25 రోజుల వయసులో ఈ ఘనతను సాధించి చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే, గుకేష్ త్వరలోనే స్కోరును సమం చేశాడు. అయితే డ్రాతో సరిపెట్టుకోవడానికి నిరాకరించిన గుకేష్ దాడిని మిశ్రాపైకి తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. ఈ ప్రక్రియలో అతను కొన్ని తప్పులు చేయడంతో ఓటమిపాలయ్యాడు. మరోచోట, ప్రజ్ఞానంద రమేష్‌బాబు కూడా ఐదవ రౌండ్‌లో ఓడిపోయాడు. మథియాస్ బ్లూబామ్ తెల్లటి పావులతో అతనికి షాక్ ఇచ్చాడు. ఓపెన్ విభాగంలో మరో చోట, నిహాల్ సరిన్ లియోన్ మెండోంకాతో జరిగిన అఖిల భారత పోరులో తన దేశ సహచరుడిని తెల్లటి పావులతో ఓడించి విజయం సాధించాడు. అర్జున్ ఎరిగైసి తెల్లటి పావులతో నికితా విటియుగోవ్‌పై కూడా విజయం సాధించగా, అభిమన్యు పురాణిక్ అధిక రేటింగ్ పొందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌ను ఓడించాడు. మరోవైపు ఇటీవల గ్రాండ్‌మాస్టర్‌గా పట్టాభిషేకం చేసిన దివ్య దేశ్‌ముఖ్, అదే సమయంలో షంసిద్దీన్ వోఖిడోవ్ చేతిలో ఓడిపోయింది.



# నేషన్స్ కప్: ఒమన్‌పై భారత్ గెలుపు

**న్యూఢిల్లీ:** సిఎఫ్‌ఎలో నేషన్స్ కప్‌లో భారత్ చరిత్రలో తొలిసారి ఒమన్‌ను ఓడించింది. పెనాల్టీలతో భారత్ ఫుట్‌బాల్ జట్టు 3-2 తేడాతో ఒమన్‌ను ఓడించింది. నేషన్స్ కప్‌లో పెనాల్టీ షూటౌట్‌లో కెప్టెన్ గురుప్రీత్ సింగ్ సంధు అద్భుతమైన సేవ్ చేయడంతో భారత్ ఒమన్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. తజికిస్తాన్‌లో జరిగిన ఈ నేషన్స్ కప్‌లో అదనపు సమయంలో 1-1తో ముగిసిన తర్వాత పెనాల్టీలతో 3-2 తేడాతో ఉన్నత స్థానంలో ఉన్న ఒమన్‌ను ఓడించి, భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఉదాంత సింగ్ కుమామ్ 80వ నిమిషంలో చేసిన గోల్, జమీల్ అల్ యహ్మది 55వ నిమిషంలో చేసిన ఓపెనర్ ఆటను రద్దు చేసిన తర్వాత, 30 నిమిషాల అదనపు సమయం కూడా ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో భయంకరమైన పెనాల్టీ షూటౌట్ ద్వారా అంతా రద్దయింది. 96వ నిమిషంలో ఒమన్ డిఫెండర్ అలీ అల్ బుసైదికి రెడ్ కార్డు పడింది. పెనాల్టీలలో భారత్ తరపున లలియన్జువాలా చాంగ్టే, రాహుల్ భేకే, జితిన్ ఎంఎస్ గోల్స్ చేయగా, అన్వర్ అలీ స్పాట్‌కిక్‌ను సేవ్ చేసి ఉదాంత గోల్ చేయడంలో విఫలమయ్యాడు. ఇంతలో, ఒమన్ తరపున థాని అల్ రుషైది, ముహ్సేన్ అల్ గస్సాని మాత్రమే స్పాట్ కిక్‌లు సాధించారు. హరిబ్ అల్ సాది, అహ్మద్ అల్ కాబి తమ గోల్‌ను మిస్ అయ్యారు. అయితే గురుప్రీత్ సింగ్ సంధు నాటకీయ రీతిలో జమీల్ అల్ యహ్మది నుండి ఆట చివరి కిక్‌ను సేవ్ చేశాడు. రెండు జట్లు దాదాపు సమాన సంఖ్యలో అవకాశాలను పంచుకున్నాయి. భారత్ ఆడటం ప్రారంభించి వింగ్స్‌పై విక్రమ్ ప్రతాప్ సింగ్, లలియన్జువాలా చాంగ్టే ద్వారా ఎదురుదాడులు ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో పునఃప్రారంభమైన 10 నిమిషాల్లోనే గోల్ చేశాడు. రాహుల్ భేకే 80వ నిమిషంలో వేసిన లాంగ్ త్రోను డానిష్ ఫరూఖ్ హెడ్ ద్వారా ఫార్ పోస్ట్ వైపు ఫ్లిక్ చేశాడు, ఉదాంత వేగంగా వచ్చి సహజంగానే హెడర్ కొట్టి నెట్‌లోకి దూసుకెళ్లి గోల్ చేశాడు. ఇక అదనపు 30 నిమిషాల్లో భారత్ షూటౌట్‌లో 2-0 ఆధిక్యంతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.







### బులియన్ చరిత్రలో కనివినీ ఎరుగని బంగారం రికార్డు ధరలు.. అదే దారిలో వెండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో బంగారం ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయి. అమెరికా సుంకాలు, రష్యా అమెరికా యుద్ధం, నేపాల్ హింస వంటి వాటిప్రభావం బులియన్‌మార్కెట్‌కు సానుకూలంగా మారింది. దీనికితోడు ఈక్విటీ మార్కెట్లు సైతం ఈ వారంలో నత్తనడకలనే నడిచాయి. దీనితో ఇన్వెస్టర్లుసురక్షిత మార్గంగా బంగారంపై పెట్టుబడులను ఎంచుకున్నారు.

మంగళవారంక్కొరోజే తులం బంగారం లక్షా 10 వేలకు చేరింది. యాక్సిస్ మూచువల్‌ఫండ్ నివేదికలను అనుసించి చూస్తే 2025లో గతచరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, ఔన్స్‌కి అంతర్జాతీయ మార్కెట్‌లో 3475 డాలర్లుగా ఉందని, వెండిధరలు కూడా ఔన్స్ ఒక్కింటికి 40 డాలర్లుగా నడుస్తోంది. ఈ రెండు విలువైన ఖనిజాలు కూడా ఏటికేడాది చొప్పున 35నుంచి 45శాతం పెరిగాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లుకూడా సురక్షిత విభాగాలనే ఎంచుకోవడంతో ఇపుడు బంగారం,వెండిపై పెట్టుబడులు పెరిగిపోయాయి. ఫెడ్‌రిజర్వుకూడా వడ్డీరేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు కూడా బులియన్ మార్కెట్‌ను ప్రభావితంచేసాయి. డాలర్ సూచీలో గడచిన ఫిబ్రవరి నుంచి 110 పాయింట్లు డాలర్ తగ్గి 99.7కి చేరింది. అమెరికా వ్యవసాయేతర గణాంకాలు కూడా నిరాశగా ఉన్నాయి. కేవలం 73 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించారు. 1.25 లక్షలమంది లక్ష్యం అయితే అధిగమించలేకపోయింది. దీనికితోడు డాలర్ మరింత క్షీణించగలదన్న అంచనాలు కూడా పెరగడంతో ఇపుడుబంగారంపై పెట్టుబడులు ఒక్కటే మార్గం అని బులియన్ నిపుణులు చెపుతున్నారు. డాలర్ క్షీణిస్తే బంగారం చౌకధరలకు మళ్లుతుందని ఇతర కరెన్సీల ఇన్వెస్టర్లుకూడా ఇపుడు ఇలాంటి అంశాలపైనే ఫోకస్ ఎక్కువ పెంచుతారని నిపుణుల అంచనా. అమెరికా ద్రవ్యోల్బణం 2.7శాతంగా జులైలో నమోదయింది.

ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను 60 బేసిస్‌పాయింట్లవరకూ ఈఏడాదిచివరినాటికత గ్గించవచ్చుని, సెప్టెంబరులోనే 80శాతం రేట్‌కట్ అవకాశాలున్నట్లు కరెన్సీ నిపుణుల అంచనా. రెండోత్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతంపెరిగి 1249 టన్నులకు చేరింది. ఈటీఎఫ్‌లలో కూడా మొదటి అర్ధభాగంలోనే 400 టన్నులవరకూ పెట్టుబడులుపెట్టారు. కేంద్ర బ్యాంకులు నికరంగా 166 టన్నులు అదనంగా కొనుగోలుచేసారు. ఆభరణాలు వార్షిక పద్ధతిలోచూస్తే 357 టన్నులు వినియోగించారు. పారిశ్రామికంగా కూడా 680 మిలియన్ ఔన్సుల వినియోగం జరిగింది.



## జేన్‌స్ట్రీట్ అప్పీళ్లను స్వీకరించిన శాట్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సెక్యూరిటీస్ అప్పిలేట్‌ట్రిబ్యునల్ అమెరికాకు చెందిన జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థలు దాఖలుచేసిన అప్పీలును విచారణకు స్వీకరించింది. హైఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ సంస్థగా ఉన్న జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థల నిఫ్టీ బ్యాంకుసూచీ ఆధారంగా లొసుగులను పట్టుకుని అవకతవకలకు పాల్పడటంతో సెబీ జేన్‌స్ట్రీట్‌సంస్థను ట్రేడింగ్‌నుంచి సస్పెండ్‌చేసింది. దీనిపై ముగ్గురుసభ్యులున్న శాట్ బెంచ్ సెబీని ఇందుకు సంబంధించి మూడువారాల్లోపు వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. వచ్చే విచారణను నవంబరు 18వ తేదీకి వాయిదావేసింది. దేశీయ డెరివేటివ్ మార్కెట్‌లో బోర్డు పరంగా సమస్యలున్నందున నవంబరు 18వ తేదీవరకూ విచారణకు అనుమతించింది. జేన్‌స్ట్రీట్ ప్రతినిదులు సెబీనుంచి వ్యక్తిగత విచారణకూడా ఈనెల 15వ తేదీకి వాయిదావేసింది. సెబీ తరపున సీనియర్ కౌన్సెల్ గౌరవ్ జోషి తన వాదనలు వినిపిస్తూ జేన్‌స్ట్రీట్ ఇప్పటికీ తన వివరణను సమాధానాన్ని దాఖలుచేయలేదని, జులై 3వ తేదీ వరకూ ఇవ్వకపోవడంవల్లనే ఎక్స్‌పార్టీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ సంస్థ ట్రేడింగ్ యాక్సెస్‌ను సస్పెండ్‌చేసినట్లు వివరించారు. సెబీ సంస్థ ఇందుకు సంబంధించి సంజాయిషీ నోటీసు కూడా ఇవ్వలేదని గుర్తుచేసారు. జేన్‌స్ట్రీట్ తమ ట్రేడింగ్ వ్యూహాల వివరాలను సెబీకి ఇవ్వాలని, ముసాయిదా నివేదికలు, మీటింగ్స్ మినిట్స్, సర్క్యులర్ల విశ్లేషణ వంటివాటిని చేయడానికి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని వెల్లడించారు. అప్పిలెంట్ల తరపున హాజరయిన సీనియర్ కౌన్సెల్ డేరియస్ ఖంబాటా తన వాదనలో ఎన్ఎస్, సెబీ సమీకృత నిఘావిభాగం దర్యాప్తులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదన్నారు.

# పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఛార్జీల బాదుడు

**ముంబయి, సెప్టెంబరు 9:** ప్రభుత్వరంగంలో రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ కస్టమర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. కొన్ని సేవలకు సంబంధించిన సర్వీస్ ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఛార్జీలను దసరా ముందు రోజు అంటే అక్టోబర్ 1 నుంచే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. కొత్త మార్పుల్లో లాకర్ ఛార్జీలు, స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీలు, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్, ఫెయిల్యూర్ ఛార్జీలు, నామినేషన్ ఛార్జీలు ఉన్నాయి.





ప్రధానంగా లాకర్ తీసుకున్న వారిపై అదనపు భారం పడనుంది. బ్యాంకు ఉన్న ప్రాంతం, లాకర్ పరిమాణం వంటి కేటగిరీల ఆధారంగా లాకర్ ఛార్జీలను పెంచింది. 5 గ్రామీణ కేటగిరీల్లో 3 కేటగిరీలకు లాకర్ రేట్లను మార్చకుండా ఊరట ఇచ్చింది. అన్ని 5 సెమీ అర్బన్ కేటగిరీల్లో మాత్రం ఛార్జీలు పెంచేసింది. వీటితో పాటు అర్బన్, మెట్రో సిటీల్లోనూ ఛార్జీలు పెంచడంతో పాటు వేరు వేరుగా ఉంటాయని తెలిపింది. అలాగే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఫెల్యూర్ నెలవారీ ఛార్జీలను కొత్తగా తీసుకొస్తున్నామని తెలిపింది. ప్రస్తుతం పీఎన్‌బీఐ ఒక్క ఇన్‌స్ట్రుమెంటుకు స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీ రూ.100గా ఉంది. అయితే, ఒకేసారి ఎక్కువ చెక్కులు జారీ చేస్తూ స్టాప్ పేమెంట్ రిక్వెస్ట్ చేసినట్లయితే ఆ ఛార్జీలు రూ.300లుగా ఉన్నాయి. అయితే, ఇప్పుడు దానిని రూ.500 లకు పెంచారు. ఒక్క రిక్వెస్ట్ అయితే ఛార్జీలు రూ.100గానే ఉంటాయి 3 ఆపైన చెక్కులు జారీ చేసి రిక్వెస్ట్ చేస్తే మాత్రం ఇకపై రూ.500 పైన ఛార్జీలు కట్టాలి. లాకర్ పరిమాణం, బ్రాంచ్ ప్రాంతం బట్టి ఛార్జీలను పెంచింది పీఎన్‌బీ. వచ్చే సంవత్సరం రెంటు బకాయిలకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. చిన్న లాకర్లకు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000గానే ఉంటారు. సెమీ అర్బణ్ ప్రాంతంలో అయితే రూ.1250 నుంచి రూ.1500లకు పెంచారు. ఇక అర్బన్, మెట్రో ప్రాంతాల్లో రూ.2000 స్థిరంగానే ఉంది. ఇక మధ్య స్థాయి పరిమాణం గల లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2200 నుంచి రూ.2500లకు పెంచారు. సెమీ అర్బణ్ అయితే రూ.2500 నుంచి రూ.3 వేలకు పెంచారు. మెట్రో ప్రాంతాల్లో రూ.3500 నుంచి రూ.4 వేలకు పెంచారు. ఇక పెద్ద లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 నుంచి రూ.4 వేలకు పెంచారు. సెమీ అర్బన్ రూ.3 వేల నుంచి రూ.5000 చేశారు. అర్బన్ ఏరియాల్లో రూ. 6500గా నిర్ణయించారు. మెట్రో ప్రాంతాల్లో రూ.5500 నుంచి రూ.7 వేలకు పెంచారు. వీ లార్జ్ లాకర్ల ఛార్జీల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఏ మార్పు లేకుండా రూ.6000 గా ఉంది. సెమీ అర్బణ్ ప్రాంతంలో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పెంచారు. అర్బణ్ ఏరియాలో రూ.8500, మెట్రో ప్రాంతాల్లో రూ.9000 పెంచారు. ఇలార్జ్ లాకర్లు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, సెమీ అర్బణ్ రూ.10,500, అర్బణ్ ఏరియా రూ.11 వేలు, మెట్రోలో రూ.12 వేలుగా ఛార్జీలు పెంచారు. లాకర్ తీసుకునే సమయంలో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రామీ, సెమీ అర్బణ్ ప్రాంతాల్లో ఈ ఛార్జీలు రూ.200, అర్బన్ మెట్రో ప్రాంతాల్లో రూ.500గా ఉన్నాయి. కొత్త ఛార్జీల ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అన్ని సైజుల లాకర్లకు రూ.200, స్మాల్, మీడియం లాకర్లు అర్బణ్, మెట్రో ప్రాంతాల్లో అయితే రూ.500గా నిర్ణయించారు. ఇక అర్బణ్, మెట్రో నగరాల్లో లార్జ్, వెరీ లార్జ్, ఎక్స్ట్రా లార్జ్ లాకర్లకు రూ.1000కి పెంచారు. ఇక నామినేషన్ ఛార్జీలను రూ.100గా నిర్ణయించారు.

## స్టాక్ సూచీలకు టెక్ కంపెనీల జోష్

**ముంబయి, సెప్టెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఐటి షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈనెల 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబాక్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ సంకేతాలివ్వడంతో ఇన్ఫోసిస్‌షేర్లు రాణించాయి. టిసిఎస్, హెచ్‌సిఎల్ షేర్లుకూడా సూచీలకు మద్దతిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్లవద్ద లాభాల్లోప్రారంభం అయింది. రోజంతా అదేజోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్లవద్ద గరిష్టాన్ని చేరుకున్న సూచీ చివరకు 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ కూడా 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్దముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.10గా చెలామణి అయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, ఆదాని పోర్టులు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్ అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్‌షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో కోస్పి, హ్యాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే జపాన్ నిక్కీమాత్రం నష్టపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌ధర 66.55 డాలర్లవద్దట్రేడ్ అవుతుంటేబంగారం ఔన్స్ ఒక్కింటికి 3653.04 డాలర్లవద్ద కొనసాగుతోంది.



వాణిజ్యం



## భారీగా పెరగనున్న విమాన ఛార్జీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం భారం కస్టమర్లపై పడుతోంది. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకుంటే అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చున్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps